

నేటి దినపత్రిక సూర్య



www.suryaa.com
సంపుటి11 | సంచిక 97
గురువారం | 1 ఫిబ్రవరి 2018 | హైదరాబాద్ | పేజీలు 12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, మాఘ మాసం, బహుళ పక్ష తిథి : పాడ్యమి సా.5.46, ఆశ్లేష సా.5.06, వర్జ్యం ఉ.6.40 నుంచి 8.09 వరకు, తిరిగి తె.4.39 నుంచి 6.11 వరకు
రాహుకాలం: మ.1.30 నుంచి 3.00 వరకు; దుర్ముహూర్తం: ఉ.10.00 నుంచి 10.48 వరకు, తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు సూర్యోదయం : ఉ.6.52 గం; సూర్యాస్తమయం: సా. 6.07 గం.

భూకంపంతో వణికిన ఆఫ్ఘనిస్తాన్

- రిక్టర్ స్కేలుపై 6.1 తీవ్రత
- ఉత్తర భారతావనిలోనూ ప్రకంపనలు
- పాకిస్తాన్‌లో బాలిక మృతి
- భారీగా ఆస్తి నష్టం

11లో

ఆకాశాన అద్భుతం


సూపర్ మూన్


రెడ్ మూన్


బ్లూ మూన్

- ఒకే రోజు కనువిందు చేసిన సూపర్‌మూన్, రెడ్ మూన్, బ్లూ మూన్
- కర్కాటక రాశిలో ఏర్పడిన సంపూర్ణ చంద్రగ్రహణం
- దేశంలోని ఆలయాలన్నీ మూత
- దాదాపు 10 గంటల పాటు తిరుమల ఆలయం మూత
- శ్రీకాళహస్తిలో మాత్రమే ప్రత్యేక రాహు కేతు పూజలు


చంద్రగ్రహణం కారణంగా మూతబడిన శ్రీవారి ఆలయం

రైతు ఆదాయం రెట్టింపు

- రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు పెంచుతాం
- నాలుగు రాష్ట్రాల్లో అధ్యయనం
- మంత్రి హరీష్ రావుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- మద్దతు ధర, ఇతర అంశాలపై సమీక్ష
- 2022 కల్లా ఆదాయం రెట్టింపు
- మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ప్రతి సీజన్‌లో ఎకరానికి 4 వేల రూపాయల చొప్పున తెలంగాణ ప్రభుత్వం అమలుచేయనున్న పంట పెట్టుబడి పథకం, పెరగనున్న సాగునీటి వసతి, పలు సంక్షేమ కార్యక్రమాలు, మార్కె టింగ్ రంగంలో తీసుకు వచ్చిన సంస్కరణలతో తెలంగాణ రైతుల ఆదాయం 2022 నాటికి రెట్టింపు అవుతుందని మార్కెటింగ్ మంత్రి హరీష్ రావు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రైతులకు మరిన్ని ప్రయోజనాలు లభించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, హర్యానా, కర్నాటకలలో అమల వుతున్న వ్యవసాయ మార్కెటింగ్ కార్యకలాపాలపై అధ్యయనం చేసి వచ్చిన మార్కెటింగ్ ఉన్నతాధికారుల బృందం మంగళవారం రాత్రి మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆయా రాష్ట్రాల్లో రైతులు వేసే పంటలు,దిగుబడులు, నిల్వసదుపాయాలూ, మార్కెట్ యార్డుల పరిస్థితి,మద్దతు ధర, రైతులకు చెల్లింపులు, మార్కెట్ స్థిరీకరణ నిధి వంటి పెక్కు అంశాలపై తమ అధ్యయనాన్ని ఈ బృందం మంత్రికి వివరించింది. మహారాష్ట్రలో గత ముప్ఫై సంవత్సరాలుగా కాటన్ మార్కె టింగ్ కార్పోరేషన్ పనిచేస్తున్నట్టు మార్కెటింగ్ అధికారులు మంత్రికి తెలిపారు. అలాగే ఆ రాష్ట్ర మార్కెటింగ్ సంస్థ కందులు కొనుగోలు చేసి, పప్పులు గా మార్చి మధ్యాహ్న భోజన పథకానికి, హాస్టళ్లకు సరఫరా చేస్తున్నట్టు తెలిపారు.మధ్యప్రదేశ్ లో భావంతర్ భుగ్తాన్ పేరిట అమలు చేస్తున్న కార్యక్రమాన్ని మంత్రికి వివరించారు. ఈ పథకం కింద కనీస



మద్దతు ధర కన్నా మార్కెట్లో రైతులకు తక్కువ ధర పలికిన సందర్భాల్లో మిగతా డబ్బును నష్టపరిహారం కింద ఆ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చెల్లిస్తు న్నదని మార్కెటింగ్ అధికారులు తెలియజేశారు.ఎం.ఎస్.పి.తో పాటు తమ రాష్ట్ర రైతుల కోసం సరాసరిధరను మధ్యప్రదేశ్ అమలుచేస్తున్నదనిచెప్పారు. ధరలస్థిరీకరణ కింద 4000 కోట్లను మధ్యప్రదేశ్ సమకూర్చిందని మార్కెటింగ్ అధికారులు చెప్పారు. హర్యానాలో ఉల్లి, టమాటా, క్యాలిఫ్లవర్ వంటి కూరగాయలను పండించే ముందే ఆయా పంటలు, వాటి దిగుబడి అంచ నాతో ప్రాథమిక ధరను ప్రభుత్వం ఖరారు చేస్తున్నదని చెప్పారు.కర్ణాటకలో దాదాపు

మిగతా 6లో

గద్దెపై సారక్క

జనసంద్రమైన మేడారం

- సారక్క రాకతో మొదలైన సంబురం
- 50 లక్షల మందికి పైగా భక్తుల రాక
- ఏర్పాట్లు పరిశీలించిన ఇంద్రకరణ్‌రెడ్డి, కడియం
- సబ్బండ వర్గాల సంబురం
- భారీగా ట్రాఫిక్
- బాలింత మృతి
- నేడు గద్దెపైకి సమ్మక్క
- చిలకల గుట్ట నుంచి కుంకుమ భరిణ రూపంలో రానున్న వనదేవత

వనదేవతలను మనసారా స్మరిస్తే భక్తి భావం ఉప్పొంగుతుంది. రోమాలు నిక్కబొడుచుకుంటాయి. తొమ్మిది వందల ఏళ్ల క్రితం కోయ జాతి స్వేచ్ఛ కోసం, ఆత్మగౌరవం కోసం కాకతీయ సైన్యంతో యుద్ధం చేసి అమరులైన ఆదివాసీ వీరవనితలు ఆ తల్లీబిడ్డలు. వారి గౌరవార్థం, ఆ త్యాగాలను గుర్తుచేసుకోవడానికే మొదలైంది మేడారం జాతర. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికి, తమ జాతిని బతికించడానికి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడి వీరమరణం పొందిన ఆ అమ్మలు, చిరకాలం చిలకల గుట్టలో మహిమాన్విత కుంకుమ భరిణి రూపంలో వెలసిన సమ్మక్క గద్దెమీదికి , సారలమ్మ చేరి భక్తులకు కొంగు బంగారం దర్శనమిస్తున్నారు. మేడారం జాతర బుధవారం నాడు లాంఛనంగా ప్రారంభమైంది. అమ్మవార్లను



దర్శించుకుని, తరించుకునేందుకు లక్షలాదిమంది భక్తులు తరలిరావడంతో మేడారం జన సంద్రంగా మారింది. తెలంగాణ కుంభమేళాగా పిలుస్తున్న

మిగతా 6లో



బడ్జెట్‌పై సామాన్యుని ఆశలు

- పన్ను రాయితీలపైనే అన్ని ఆశలు
- ఆదాయపు పన్ను ప్రాథమిక మినహాయింపును రూ. 5 లక్షలకు పెంచాలి
- రూ.10 నుంచి రూ. 20 లక్షల మధ్య ఆదాయం ఉన్నవారికి పన్ను తగ్గించాలి
- పొదుపు, పెట్టుబడుల వైపు నడిపించే ప్రోత్సాహకాలు కల్పించాలి
- పెన్షన్ స్కీమ్, ప్రావిడెంట్ ఫండ్‌లలో నగదు ఉపసంహరణపై పన్ను మినహాయించాలి
- నేడు పార్లమెంట్ ముందుకు బడ్జెట్‌ను తేనున్న అరుణ్ జైట్లీ

5లో



శుక్లాపై వేటుకు సీజే సిఫార్సు

- జస్టిస్ శుక్లాపై వేటు వేయండి
- రాష్ట్రపతికి లేఖ రాసిన సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్
- మెడికల్ స్కామ్‌లో జస్టిస్ శుక్లా పాత్ర
- గతంలోనే వెలుగులోకి వచ్చిన భారీ స్కామ్
- నిషేధం ఉన్నా విద్యార్థుల చేరికకు అనుమతించిన శుక్లా
- కుంభకోణం వెలుగులోకి వచ్చిన తరువాత విచారణ జరిపిన ముగ్గురు జడ్జిల ప్యానెల్
- ఆయన తప్పు చేశారని తేల్చిన కమిటీ
- శుక్లాను తొలగించాలని రాష్ట్రపతికి సీజేఐ దీపక్ మిశ్రా లేఖ

11లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

సమష్టిగా రాజ్యాధికారం



- లక్ష్య సాధన దిశగా కలసి నడుద్దాం
- బీసీలు, అణగారిన వర్గాలు కలిస్తే రాజ్యాధికారం సులభం
- సూర్య చైర్మన్ నూకారపు సూర్యప్రకాశరావును కలిసిన మంద కృష్ణ మాదిగ
- దాదాపు రెండు గంటల పాటు చర్చలు
- తదుపరి ఎన్నికల్లో వ్యూహమెలాగన్న విషయమై ఇరువురి మధ్య చర్చలు
- అభిప్రాయాలు పంచుకున్న మంద కృష్ణ, నూకారపు

వివరాలు 3లో

సీఎస్‌గా శైలేంద్ర కుమార్ జోషి

- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ
- బాధ్యతలు స్వీకరణ
- కాళేశ్వరం పూర్తే నా లక్ష్యం
- టీమ్ వర్క్‌తో రాష్ట్రాభివృద్ధికి కృషి: జోషి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా శైలేంద్ర కుమార్ జోషి నియమితులయ్యారు. ప్రస్తుత సీఎస్ ఎస్పీ సింగ్ పదవీకాలం బుధవారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో నూతన సీఎస్‌గా జోషిని నియమించేందుకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం వెంటనే అందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను ప్రభుత్వం జారీచేసింది. ప్రస్తుత సీఎస్ ఎస్పీసింగ్ కు పొడిగింపు లభించకపోవడంతో ఆయన స్థానంలో జోషిని నియమిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుగుణంగా 1984 బ్యాచ్‌కు చెందిన ఎస్కే జోషిని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ సాధారణ పరిపాలనా శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియామకం అయిన ఎస్.కె.జోషికి పదవీ విరమణ చేయనున్న శేఖర్‌ప్రతాప్‌సింగ్ బాధ్యతలు అప్పగించారు.

పాలమూరు పంటలకు నీరు అందడం సంతృప్తి నిచ్చింది

ఉత్తర్‌ప్రదేశ్‌లోని బరేలిలో 1959 డిసెంబర్ 20వ తేదీన జన్మించిన జోషి... రూర్కీ ఐఐటీలో ఇంజనీరింగ్ విద్య, ఢిల్లీ ఐఐటీలో ఎంటెక్

మిగతా 6లో



అంతే ఇంతే!



ముందస్తు ఎన్నికలకు అనుకూలంగా ఈ బడ్జెట్ వుంటుందా సార్

దోచేస్తున్న చంద్రబాబు

- రాష్ట్రాన్ని అమ్మి సొమ్ము చేసుకోవడమే చంద్రబాబు ఉద్దేశం
- ప్రజా సంకల్ప యాత్రలో బాబుపై వై.ఎస్.జగన్ ధ్వజం
- జెండా వందనంలో భార్య సీఎం కుర్చీలో బావమరిది
- కేసులకు భయపడి సీఎం ప్రత్యేక హెూదా తాకట్టుపెట్టారు
- హెూదా కంటే ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీయే మేలని నాడు అన్నారు
- ఈ రోజు మాత్రం ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ కింద ఒక్క రూపాయి రావడం లేదని చెబుతున్నారు
- నాలుగేళ్లలో రాష్ట్రాన్ని అరాచక రాష్ట్రంగా బాబు మార్చేశారు

(సర్వేపల్లి నుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : నాలుగేళ్ల చంద్రబాబు పాలనలో రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి విమర్శించారు. ఆకాశంలోని చంద్రగ్రహణం కొద్ది గంటల్లోనే వీగిపోతుండగా, రాష్ట్రానికి చంద్రగ్రహణం మాత్రం గ్రామాలు మొదలుకొని రాష్ట్రాన్ని పూర్తిగా అమ్మేసేవరకు

మిగతా 6లో



పోలవరం కావాలి

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో కేవీపీ



- నితిన్ గడ్కరీతో కేవీపీ, కొణతాల చర్చలు
- పోలవరం త్వరితగతిన పూర్తి చేయాలని వినతి
- సానుకూల స్పందన

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్ః కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని బుధవారం కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు కేవీపీ రామచంద్రరావు, ఉత్తరాంధ్ర చర్చా వేదిక అధ్యక్షుడు కొణతాల రామకృష్ణ, అరకు ఎంపీ కొత్తపల్లి గీత తదితరులు కలిశారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం భూసేకరణ, పరిహారం, పునరావసం కల్పించాలని నేతలు కోరారు. త్వరలోనే

మిగతా 6లో

సూర్య
హైదరాబాద్
గురువారం
1 ఫిబ్రవరి 2018

బలమైన మైనారిటీ నేతల కోసం కాంగ్రెస్ అన్వేషణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: అధికార టీఆర్‌ఎస్‌కు అనధికారిక మిత్రపక్షంగా కొనసాగుతున్న మజ్లిస్ పార్టీని లక్ష్యంగా చేసుకుని తెలంగాణ కాంగ్రెస్ నేతలు పావులు కదుపుతున్నారు. రానున్నా ఎన్నికల్లో అధికారాన్ని దక్కించుకోవాలంటే గ్రేటర్ పరిధిలో మెజార్టీ స్థానాలను దక్కించుకోవాలని ఆపార్టీ నేతలు భావిస్తున్నారు. గ్రేటర్ పరిధిలోకి వచ్చే మేడ్చల్, రంగారెడ్డి, మెదక్ జిల్లాల పరిధిలో పార్టీ బలోపేతంగా ఉండడంతో, ఆస్థానాలు గెలుపు పెద్ద కష్టమేమీ కాదని భావిస్తున్న టీ- కాంగ్రెస్ నేతలు, పాతబస్తీలోని అసెంబ్లీ స్థానాలపై ప్రత్యేక దృష్టి సారించారు. వచ్చే ఎన్నికల్లో అధికార టీఆర్‌ఎస్‌తో దోస్తీ కట్టేందుకు రెడీ అయిన ఎంఐఎంను ధీటుగా ఎదుర్కొనే బలమైన మైనార్టీ నేతల కోసం కాంగ్రెస్ అన్వేషణ కొనసాగిస్తోంది. ఎన్నికలెప్పుడొచ్చినా ఎదుర్కొంనేందుకు సిద్ధంగా ఉన్నామంటున్న కాంగ్రెస్‌నేతలు, గ్రేటర్ పరిధిలోని 24 అసెంబ్లీ సెగ్మెంట్లపై ప్రధానంగా దృష్టిసారించినట్లు సమాచారం. ఈ ఏడాది చివర్లో ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని అంచనావేస్తున్న టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి , ముందస్తు ఎన్నికలంటూ వస్తే గ్రేటర్ పరిధిలోని 24 అసెంబ్లీ స్థానాల్లో మెజార్టీ స్థానాలను దక్కించుకోగలిగితే అధికారాన్ని చేజిక్కించుకోవడం పెద్ద కష్టమేమీ కాదని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా, తమ ప్రయోజనాల కోసం తమతో జతకట్టిన మజ్లిస్ నేతలు, రాష్ట్ర విభజన అనంతరం అధికార టీఆర్‌ఎస్‌తో దోస్తీ కట్టడాన్ని కాంగ్రెస్‌నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. రానున్నా ఎన్నికల్లో ఒకే దెబ్బకు రెండు పిట్టలన్నట్లుగా పాతబస్తీలో పాగవేయడం ద్వారా తాము అధికారానికి చేరువ కావచ్చునని, అదే సమయంలో మజ్లిస్‌కు తగినరీతిలో గుణపాఠం చెప్పినట్లవుతుందని కాంగ్రెస్‌నేతలు భావిస్తున్నారు. ఎంఐఎంతో రాజకీయ స్నేహం కొనసాగినన్నాళ్లు మైనార్టీ ప్రభావిత నియోజకవర్గాల్లో పెద్దగా ప్రజాధరణ లేని అభ్యర్థులను నిలిపి, ఓట్లను చీల్చేందుకు మాత్రమే ఆసక్తి చూపుతూ వచ్చిన కాంగ్రెస్ నాయకత్వం, ఈసారి తమ వ్యూహాన్ని మార్చి, బలమైన అభ్యర్థులను బరిలోకి దించి గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది. ఎంఐఎం అధినేత అసదుద్దీన్, ఆయన సోదరుడు అక్బరుద్దీన్ ఓవైసీలకు గట్టి పోటీనిచ్చే అభ్యర్థులను బరిలోకి దించాలని టీ-కాంగ్రెస్ నిర్ణయించింది.

కేంద్రం నిధుల పై తప్పుదోవ పట్టిస్తున్న రాష్ట్ర మంత్రులు

- ఈ 4 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం రూ.3,56,375 కోట్లు
- అందులో కేంద్రం నుండి పొందిన నిధులు రూ.1,58,000 కోట్లు
- రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయిలో 45 పైసలు కేంద్రం నుండి అందినవే
- ఇప్పటి వరకు తెలంగాణ అభివృద్ధి కై కేంద్రం రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేసింది
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ అధికార ప్రతినిధి ఎనుగుల రాకేష్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి అందిస్తున్న సాయంపై రాష్ట్ర మంత్రులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతనిధి ఎ.రాకేష్‌రెడ్డి చెప్పారు.గత రెండు మూడు రోజుల నుండి ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ , టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకుడు జితేందర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం నుండి అందే నిధుల విషయంలో, అందే ప్రోత్సాహం విషయంలో అవాస్తవాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, అలా మాట్లాడడం సమంజసంగా లేదన్నారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి మొత్తం రూ 21,631 కోట్లు కేటాయించగా డిసెంబర్ 2017 నాటికే మొత్తం రూ 19,601 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసింది. వీటికి అదనంగా కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించి ఇప్పటికే రాష్ట్రానికి 9,000 కోట్లు విడుదల చేసిందన్నారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకంలో భాగంగా రూ 73.2 కోట్లు కేటాయించగా రూ 69.2 కోట్లు విడుదల చేసింది. అంగన్వాడీలకు సంబంధించి రూ 272.53 కోట్లు కేటాయించగా ఇప్పటికే మొత్తం నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. మధ్యాహ్న భోజన పథకం కింద రూ 154 కోట్లు కేటాయించగా ఇప్పటికే కేటాయించిన మొత్తాన్ని రాష్ట్రానికి అందజేసింది. టెక్నాలజీ డెవలప్మెంట్ బోర్డు కోసం రూ రూ 223 కోట్లు కేటాయించగా రూ 194 కోట్లు ఇప్పటికే విడుదల చేసినట్లు చెప్పారు. జాతీయ హైడ్రాలోజి ప్రాజెక్టుకు సంబంధించి రూ 16.57 కోట్లు కేటాయించగా ఇప్పటికే మొత్తం నిధులను విడుదల చేసింది. గిరిజన పరిశోధన కేంద్రానికి సంబంధించి రూ 261.5 కోట్లు కేటాయించగా రూ 256.8 కోట్లు విడుదల చేసింది.

ఏడు రూర్బన్ క్లస్టర్స్ అభివృద్ధి కోసం రూ 662 కోట్లు మంజూరు చేసింది. ప్రత్యేకంగా, మిషన్ భగీరథ కోసం 3,900 కోట్లు, మిషన్ కాకతీయ కోసం రూ 677 కోట్లు విడుదల చేసింది. జాతీయ ఆరోగ్య పథకం కింద రాష్ట్రానికి ఈ ఏడాది ఇప్పటికే రూ 1,532.88 కోట్లు మంజూరు చేసింది.

వెనకబడిన జిల్లాల అభివృద్ధి కోసం ప్రతీ సంవత్సరంలానే ఈ ఏడాది కూడా రూ 450 కోట్లు అందించింది. మొత్తం 2,28,000 ఇల్లు మంజూరు చేసి రూ 2,500 కోట్లు విడుదల చేసింది.

మొత్తం ఈ నాలుగు సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం రూ.3,56,375 కోట్లు. అయితే దాంట్లో కేంద్రం నుండి పొందిన నిధులు రూ.1,58,000 కోట్లు అని చెప్పారు. అంటే రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి రూపాయిలో 45 పైసలు కేంద్రం నుండి అందినవే. ఇవి కాకుండా, వివిధ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా మరో 1,50,000 కోట్లు ఖర్చు చేసింది. అంటే మొత్తం ఈ నాలుగు సంవత్సరాల్లో తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 3 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు రాకేష్‌రెడ్డి వివరించారు.

రాష్ట్రంలో అరాచక పాలన

ఏఐసీసీ కార్యదర్శి వీహెచ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో హత్యలతో అశాంతి పెరిగిపోతుందని ఏఐసీసీ కార్యదర్శి వీ.హన్మంతరావు ఆరోపించారు. దేశంలోనే నెంబర్‌వన్ అని ముఖ్యమంత్రి తరుచూ చెప్తుంటారని, కానీ హత్యల్లో కూడా నెంబర్‌వన్ అని చెప్పడం లేదంటూ ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని ఆయన మండిపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో వీహెచ్ విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో రెండు రోజుల్లో ఏడు హత్యలు జరిగాయన్నారు. నల్గొండ జిల్లాలో జరిగిన వరుస హత్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం హా స్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి భజన చేయడానికే గవర్నర్‌కు సమయం సరిపోవడం లేదని, ఇక హత్యల గురించి ఆయనకు పట్టించుకునే తీరిక ఎక్కడుందని ప్రశ్నించారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచకాలపై కేంద్రం హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కి లేఖ రాస్తానని వీహెచ్ అన్నారు.

'హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఎన్టీఆర్, చంద్రబాబే'



హైదరాబాద్, సూర్య బ్యూరో : హైదరాబాద్‌ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసింది ఎన్టీఆర్, చంద్రబాబేనని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత గాలి ముద్దుకృష్ణమనాయుడు అన్నారు. విభజన సమయంలో కాంగ్రెస్ నేతలు.. తెలంగాణ రాష్ట్రం లాభపడేట్లు చేశారని ఆరోపించారు. హైదరాబాద్‌లో వచ్చే ఆదాయం మొత్తం తెలంగాణకే చెందేలా చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం అమరావతిని కూడా హైదరాబాద్‌ను మించి అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. 976 కిలోమీటర్లు ఉన్న తీరప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయి హబ్‌గా తీర్చిదిద్దుతున్నారని వివరించారు. గత సంవత్సరం 11 శాతంగా ఉన్న జీడీపీని ఈసారి 14 శాతానికి పెంచేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. పోలవరాన్ని పూర్తి చేయాలని చంద్రబాబు కంకణం కట్టుకున్నారని, ఇంత చేస్తున్నా కాంగ్రెస్ నేతలు విమర్శించడం తగదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓ దుష్టశక్తి అని మండిపడ్డారు.

'బ్రాహ్మణ కార్పోరేషన్‌కు రూ. 290 కోట్లు కేటాయించాలి'



వెలగపూడి, సూర్య బ్యూరో : వచ్చే బడ్జెట్ లో బ్రాహ్మణ కార్పొరేషన్ కు రూ.290 కోట్లు కేటాయించాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడిని కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య కోరారు. సచివాలయంలోని ఆర్థికశాఖ కార్యాలయంలో మంత్రిని బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య కలిశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా సంక్షేమ పథకాల అమలుకు 2018-19 బడ్జెట్ లో రూ.290 కోట్లు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. ఇందుకు రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంపై రాష్ట్రంలోని బ్రాహ్మణులు అచంచల నమ్మకంతో ఉన్నారన్నారు. ఆర్థికమంత్రిని కలిసి వారిలో తనతో పాటు బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉమా నాగరాజు, జనరల్ మేనేజర్ వెంకట శాస్త్రి ఉన్నట్లు ఆయన తెలిపారు.

ఎన్డీఏ ప్రభుత్వం అత్యల్ప కులాల అభివృద్ధికి కృషి చేస్తోంది : కేంద్ర మంత్రి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలన్నదే ప్రధాని మోదీ లక్ష్యమని, అందుకోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కేంద్రమంత్రి వీరేంద్రకుమార్ తెలిపారు. ఈ మేరకు బుధవారం తెలంగాణ ఆరె కటిక సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాణ్‌కార్ ఈశ్వర్ చౌదరి నేతృత్వంలోని పలువురు నేతలు ఎడ్ల హరిబాబు యాదవ్, చకిలోకర్ శ్రీనివాస్ తదితరులు కేంద్రమంత్రిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆరె కటికల డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని వీరేంద్రకుమార్‌కు అందజేశారు. దేశంలోని 14 రాష్ట్రాలల్లో ఆరె కటికలు ఎస్సీ జాబితాలో కొనసాగుతున్నారని, దీంతో వారి అభివృద్ధి, సంక్షేమం ఎంతో బాగున్నట్లు ఈ శ్వర్ చౌదరి తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో బిసి జాబితాలో కొనసాగుతున్నందున అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నామని, విద్యా, ఉద్యోగ రంగాలతో పాటు రాజకీయంగా చివరి స్థానంలో ఉన్నామని ఆయన కేంద్రమంత్రి ముందు వాపోయారు. అన్ని వర్గాలతో పాటు అరె కటికల సమస్యల పరిష్కారానికి ప్రధాని మోదీతో చర్చించి, తగు నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

మార్చి మొదటి వారంలో ఏపీ బడ్జెట్ సమావేశాలు

అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు

వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : మార్చి మొదటి వారంలో ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన వల్ల అసెంబ్లీలో సిబ్బంది కొరత ఉందన్నారు. 500 మంది సిబ్బందికిగానూ కేవలం 100 మంది మాత్రమే ఉన్నారన్నారు. కాగా ఉద్యోగాల భర్తీపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించానన్నారు. అలాగే అసెంబ్లీ భవనంపై మరో రెండు ఫ్లోర్లు నిర్మిస్తామన్నారు. కాగా తానా, రూట్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగానకు ఫిబ్రవరి 4న 5కే రన్ జరగనుందని స్పీకర్ తెలిపారు.

స్థలాల క్రయవిక్రయాల కాలపరిమితిపై సానుకూలం

ఏపీ ఉప ముఖ్యమంత్రి కె.ఇ కృష్ణమూర్తి



వెలగపూడి, సూర్య సచివాలయ ప్రతినిధి : గాజువాక పరిధిలోని స్థలాలను క్రయవిక్రయాలు చేసేందుకు కాలపరిమితిని 2 సంవత్సరాలకు తగ్గించాలన్న స్థానిక ప్రజల విజ్ఞప్తికి మంత్రివర్గ ఉపసంఘం సానుకూలంగా స్పందించింది. క్రయవిక్రయాల కాలపరిమితిని తగ్గిస్తూ ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని అధికారులను ఆదేశించింది. సచివాలయం వేదికగా జరిగిన ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి కే.ఈ క్రిష్ణమూర్తితోపాటు ఆర్థికశాఖా మంత్రి యనమల రామకృష్ణుడు, రవాణాశాఖ మంత్రి అచ్చెన్నాయిడు, మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ , రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి మన్మోహన్ సింగ్, రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు మరియు విశాఖపట్నం స్థానిక టిడిపి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. విశాఖ పట్నం జిల్లా గాజువాక పరిధిలో ప్రభుత్వం జారీ చేసిన జీవో. 301 ప్రకారం స్థలాల క్రమబద్ధీకరణకు ధరఖాస్తు చేసుకున్న అర్జీలలో, ఇప్పటి వరకు మొత్తం 7,407 దరఖాస్తులను ఆమోదించడం జరిగింది. అయితే సదరు ఉత్తర్వులలో క్రమబద్ధీకరించిన స్థలాలను క్రయవిక్రయాల జరపడానికి 5 సంవత్సరాల కాలపరిమితిని విధించారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా అభ్యంతరంలేని ఆక్రమణలో గల ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం జీవో. 388 జారీ చేసింది. ఈ జీవో మేరకు క్రమబద్ధీకరించిన స్థలాలను క్రయ విక్రయం చేయడానికి 2 సంవత్సరాల కాలపరిమితి ని విధించారు. సదరు జీవో లో పొందుపర్చిన విధంగా గాజువాక స్థలాల విషయంలో క్రయవిక్రయాలు చేసేందుకు ప్రస్తుతం ఉన్న 5 సంవత్సరాల కాలపరిమితిని 2 సంవత్సరాలకు తగ్గించాలన్న స్థానిక ప్రజాప్రతినిధులు మరియు సామాన్య ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకొని, మంత్రివర్గ ఉపసంఘం ఈ అంశాన్ని చర్చించి, జీవో 301 కి సవరణ చేయడానికి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. అంతేకాక క్రమబద్ధీకరణ చేయబడిన స్థలాలను తనఖా పెట్టుకొనుటకు అనుమతించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న 388జీ.వోకు కూడా క్రమబద్ధీకరణ చేయబడిన స్థలాలను తనఖా పెట్టుకొనుటకు అనుమతించాలని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా అభ్యంతరంలేని ఆక్రమణలో గల ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం జీవో. 388 మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్ని అర్జీలు వచ్చాయి, ఎన్ని పరిష్కరించారు. ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయనే విషయం పై సమగ్ర సమాచారం అందించాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది.

ముందస్తు ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధం

- ఎన్నికల ముందు మహాకూటమి ప్రయత్నం సహజమే
- కూటమి కట్టేందుకు సమాలోచనలు చేస్తున్నాం
- టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్, సీఎల్పీ జానా

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : ముందస్తు ఎన్నికలు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎల్పీనేత జానారెడ్డిలు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో విలేకరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ నియోజకవర్గాల పునర్విభజన అన్నది జరగదనేది తమ అభిప్రాయమని చెప్పారు. డీలిమిటేషన్ పై వాళ్లేం చేసినా తమకు అభ్యంతరం లేదని ఉత్తమ్, జానాలు స్పష్టం చేశారు. సాధారణ ఎన్నికలకు అట్టే సమయం లేకపోవడం, ఇతర పరిస్థితుల దృష్ట్యా సాధ్యం కాదనుకుంటున్నామని చెప్పారు. రానున్నా ఎన్నికల సమయంలో మహా కూటమి ప్రయత్నాలు చేస్తామన్నారు. ఎన్నికల ముందు ఇతర పార్టీలతో జట్టు కట్టడం సహజమేనని అన్నారు. కాంగ్రెస్ ఆ ప్రయత్నం చేస్తుందని, దానిపై ఏదైనా క్లారిటీ వస్తే చెబుతామన్నారు. అధికార టీఆర్ఎస్ 102 సీట్లు గెలుస్తామని చెప్పడం, ప్రజావ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికేనని అన్నారు. మహాభారతంలో ఎక్కువ అస్త్రాలు, జనం కౌరవుల వద్దే ఉన్నారని, అయినా పాండవులే గెలిచారని గుర్తుచేశారు. ప్రజాభిప్రాయం మావైపే ఉందని మేం విశ్వసిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో 45 లక్షల ఎకరాల్లోనే రెండు పంటలు వేస్తున్నారని తెలిపారు. ఇందులో 62 శాతం రైతులు 2.5 ఎకరాలలోపే భూమి కలిగి ఉన్నారన్నారు. మెజారిటీ రైతులకు రూ. 2 వేల నుంచి మూడు వేలలోపే పెట్టుబడి సాయం అందుతుందన్నారు. అదే గిట్టుబాటు ధర, బోనస్ కల్పిస్తే రైతుకు మేలు జరుగుతుందని చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులు క్వింటాలుకు రూ. వంద తగ్గినా ఇచ్చే పెట్టుబడి సాయం చెల్లుకు చెల్లవుతుందని తెలిపారు. టీడీపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కొడంగల్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి రాజీనామాకు సిద్ధంగానే ఉన్నారని వ జానారెడ్డి తెలిపారు. తన కంటే ముందు రాజీనామా చేసిన వాళ్ల రాజీనామాలు స్పీకర్ ఇంకా ఆమోదించలేదని, తనది కూడా పెండింగ్‌లో పెడతారేమోననే ఉద్దేశంతో వేచిచూసే ధోరణిలో ఉన్నారని అన్నారు. ముందు ఇచ్చిన వారి రాజీనామాలు ఆమోదిస్తే రేవంత్ కూడా తక్షణం రాజీనామా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

ఫిబ్రవరి 24 నుంచి విశాఖలో పార్ట్‌నర్ షిప్ సమ్మిట్

- మూడు రోజుల పాటు భాగస్వామ్య సదస్సు
- ఫిబ్రవరి మొదటి వారంలో తిరుపతిలో ఎంఎస్‌ఎంఇ సదస్సు
- రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అమరనాథ్ రెడ్డి



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో మూడురోజుల పాటు విశాఖపట్నంలో పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్. అమరనాథ్ రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి మొదటి వారంలో తిరుపతిలో మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజెస్(ఎంఎస్‌ఎంఇ) సదస్సు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. 2016, 2017 వరుసగా రెండేళ్లు విశాఖపట్నంలో పార్ట్‌నర్ షిప్ నిర్వహించామన్నారు. రాబోయే ఏడాదిలో కూడా పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. వచ్చే ఫిబ్రవరి 24, 25, 26 తేదీల్లో మూడ్రోజుల పాటు సమ్మిట్ నిర్వహించనున్నామన్నారు. ఈ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌లో ప్లీనరీ సెషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ సెషన్, దక్షిణ కొరియా, జపాన్ దేశాలతో కంట్రీ సెషన్, ప్రభుత్వాల మధ్య చర్చలు, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ సెషన్, గ్లోబల్ సీఈవోలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశం నిర్వహించనున్నామన్నారు. భాగస్వామ్య సదస్సు-2018 ప్రారంభానికి ముందుగా ఢిల్లీలో దీనికి సంబంధించి కర్టెన్‌రైజర్ కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. అలాగే, సింగపూర్, జపాన్, కొరియా, యూకే, జర్మనీ, యూఎస్, నార్వే, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా తదితర దేశాల్లో రోడ్ షోలు నిర్వహించనున్నామన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే భాగస్వామ్య సదస్సును మరింత విజయవంతం చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. జిల్లా, నియోజక వర్గాల్లో పరిశ్రమల స్థాపనకు వచ్చే ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో తిరుపతిలో మైక్రో, స్మాల్, మీడియం ఎంటర్ ప్రైజెస్(ఎంఎస్‌ఎంఇ) సదస్సు నిర్వహించనున్నట్లు మంత్రి అమరనాథ్ రెడ్డి తెలిపారు. ఈ సదస్సుల్లో కూడా ఎంఓయూలు చేసుకుంటామన్నారు. దీనివల్ల జిల్లా, నియోజక వర్గాల్లో పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పనకు అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు.

జంపింగ్...జపాంగ్‌లేనా!

- సీట్లు దక్కకుంటే పార్టీ మారేందుకు సిద్ధం
- ఇప్పటికే టీడీపీలో చేరిన సుబ్రమణ్యంరెడ్డి
- వైసిపిలోకి పనబాక లక్ష్మీ కుటుంబం ?

(అమరావతి-సూర్య ప్రధాన ప్రతినిధి): నవ్యాంధ్రలో సార్వత్రిక ఎన్నికల వేడి మొదలైంది. ఎన్నికలకు ఏడాదికాలం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచే పార్టీలు అందుకు తగ్గ ఏర్పాట్లపై దృష్టి సారించాయి. టికెట్ లభించని పక్షంలో గోడ దూకేందుకు సైతం నేతలు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అటు జమిలి ఎన్నికలు.. ఇటు ముందస్తు ఎన్నికలనే చర్చ సాగుతోంది. ఎక్కడ చూసినా ఎన్నికల గురించే చర్చ. ఫలితంగా కప్పదాట్లు. పార్టీల్లో మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముందస్తు ఎన్నికల చర్చతో జంపింగ్‌లు పెరుగుతున్నాయి. కుప్పంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీద రెండుసార్లు పోటీ చేసి ఓడిపోయిన చిత్తూరు జడ్పీ మాజీ ఛైర్మన్, వైసీపీ నేత సుబ్రహ్మణ్యంరెడ్డి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబు సమక్షంలో ఆ పార్టీలో చేరారు. పచ్చకండువా కప్పి సుబ్రహ్మణ్యంరెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. సుబ్రహ్మణ్యరెడ్డితో పాటు ఆయన అనుచరులు కూడా పార్టీలో చేరారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఉన్న మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మీతో పాటు ఆమె భర్త పనబాక క్రిష్ణయ్య కూడా జగన్ పార్టీలోకి వెళ్ళడానికి సన్నాహాలు చేసుకుంటున్నట్లు సమాచారం. పనబాక దంపతులకు నెల్లూరు జిల్లాలో కొంత పట్టుంది. దళిత వర్గానికి చెందిన వీరిద్దరు వైసీపీలో చేరితే జగన్‌కు జిల్లాలో మరింత పట్టు పెరిగే వీలుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అందులోనూ తెలుగుదేశం పార్టీకి ఆ జిల్లాలో సీట్లు తగ్గుతాయనేది సర్వేలో తేలింది. వైఎస్ జగన్ నెల్లూరు పాదయాత్ర సమయంలోనే వారు పార్టీ చేరే వీలుందని తెలుస్తోంది. నెల్లూరు, గూడూరు, ప్రకాశం జిల్లాల్లో చక్రం తిప్పిన బాపట్ల మాజీ ఎంపీ పనబాక లక్ష్మి, ఆమె భర్త పనబాక కృష్ణయ్య వైసీపీ బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీకి వీర విధేయులుగా పనబాక దంపతులు ఉన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చొరవతో 1996, 1998, 2004లో నెల్లూరు నుంచి ఎమ్మెల్యేగా 2009 బాపట్ల నుంచి ఎంపీగా పనబాక లక్ష్మి పోటీ చేసి గెలిచారు. కేంద్ర వైద్య ఆరోగ్య సహాయ మంత్రి పదవితోపాటు కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రిగా పనిచేసిన అనుభవం పనబాక లక్ష్మికి ఉంది. గత ఎన్నికల్లో గూడురు ఎస్సీ నియోజకవర్గం నుంచి పనబాక కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ తరపున అసెంబ్లీకి పోటీ చేసి ఓడిపోయారు. రాష్ట్ర విభజన తరువాత





కాంగ్రెస్ పార్టీకి జనాదరణ తగ్గింది. అందుకే పనబాక దంపతులు ఇటీవల తన అనుచరులతో భేటీ అయ్యారు. అంతా కలిసి జగన్ పంచన చేరాలని చెప్పినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అందుకే వారు వైసీపీలో చేరేందుకు మానసికంగా సిద్ధమైనట్లు తెలిసింది.

గోడ దూకేందుకు నేతలు రెడీ

నాయకులు ఎవరికి వారే తమకు అనువైన పార్టీలోకి దూకే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ నేతలు ప్రత్యామ్నాయం వెతుకుతున్నారు. గత ఎన్నికల సమయంలోనే చాలా మంది టీడీపీ, వైసీపీల్లో చేరిపోగా మిగిలిన వారు ఇప్పుడు పార్టీలు మారుతున్నారు. వీలున్నంత వరకు టీడీపీలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. అక్కడ సీట్ల విషయంలో క్లారిటీ లేకపోతే వైసీపీలో స్థానం కోసం జగన్ ను ఆశ్రయిస్తున్నారు. నెల్లూరు జిల్లాలో ఆనం సోదరులతో పాటు ముఖ్య నాయకులు చాలా మంది తెలుగుదేశంలో చేరిపోయారు. తాజాగా కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి జగన్‌కు జై కొట్టడానికి సిద్ధమైన్నట్లు తెలుస్తోంది. గూడురులో వైసీపీ నుంచి పోటీ చేసిన పాశం సునీల్ ఇప్పుడు టీడీపీలోకి వెళ్లారు. అక్కడ నుంచి వైసీపీ కృష్ణయను పోటీ చేయించాలని చూస్తున్నట్లు సమాచారం. అంతే కాకుండా మరోసారి పనబాకను బాపట్ల ఎంపీగా పోటీ చేయాలని సూచించడంతో అంతా మాట్లాడుకున్న తర్వాతనే ఇప్పుడు వారు పార్టీ మారేందుకు సిద్దమయ్యారని తెలుస్తోంది.

టీడీపీలోకి పెరుగుతున్న వలసలు

వైసీపీ ఎమ్మెల్యేలతో పాటు పలువురు నేతలు టీడీపీలో చేరేందుకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. ఇటీవల విజయవాడ ఉండవల్లి సమీపంలో ఉన్న ముఖ్యమంత్రి నివాసం వద్ద పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమరనాథ రెడ్డిగారి ఆధ్వర్యంలో చంద్రబాబు సమక్షంలో వైసీపీ నేత సుబ్రహ్మణ్యం రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆయనకు ముఖ్యమంత్రి చంద్రబాబు కండువా కప్పి సుబ్రహ్మణ్యంరెడ్డిని పార్టీలోకి ఆహ్వానించారు. తన అనుచరులతో కలిసి సుబ్రహ్మణ్యం రెడ్డి టీడీపీలో చేరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై నమ్మకంతో సుబ్రహ్మణ్యం రెడ్డి టిడిపి లోకి చేరడం శుభపరిణామమని, తనను నమ్మి పార్టీలోకి వచ్చిన నాయకులను నిలబెట్టుకునే స్థాయి వైఎస్ఆర్‌సీపీ అధిష్టానానికి లేదని, అందుకు నిదర్శనమే సుబ్రహ్మణ్యం రెడ్డి టిడిపిలోకి చేరడమని మంత్రి అమరనాథ రెడ్డి అంటున్నారు. రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని చెబుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం కష్టకాలంలో ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన చంద్రబాబు దేశంలో ఏ నాయకుడు చేయనన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, ప్రపంచం మొత్తం ఈరోజు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తుందంటే అది చంద్రబాబు ఘనతేనని మంత్రి అమరనాథ రెడ్డి పేర్కొన్నారు.

అతివలపై కీచకులుగా మారుతున్న ఖాకీలు

- ఫిర్యాదు ఇచ్చేందుకు వస్తే లోబరచుకున్న ఎస్ఐ
- విడాకులివ్వాలంటూ భర్తకు బెదిరింపులు
- డీసీపీకి బాధితుడు ఫిర్యాదు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: నగరంలో మరో ఖాకీ బాగోతం బయటపడింది. అతివలకు రక్షణ కల్పించాల్సిన ఖాకీలే కీచకులుగా మారుతున్నారు. సీఐ మల్లిఖార్జునరెడ్డి, మొగల్‌పురా కానిస్టేబుల్ ఉదంతాలను మర్చిపోకముందే మరో ఎస్ఐ వ్యవహారం వెలుగుచూసింది. జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో భర్తపై ఫిర్యాదు చేయడనానికి వెళ్లిన జ్యోత్స్నాదేవిని ట్రాప్ చేశాడు ఎస్ఐ నరసింహ. అంతేకాదు జోత్స్నాదేవీ భర్తను భయభ్రాంతులకు గురి చేశాడు. దీంతో బాధితుడు సతీష్ మల్కాజ్‌గిరి డీసీపీ ఉమా మహేశ్వర్‌ను ఆశ్రయించి ఎస్ఐపై ఫిర్యాదు చేశాడు.

రెండు నెలల క్రితం భర్తపై 498/ఏ కేసు పెట్టింది భార్య. ఆ సమయంలో సతీశ్‌కు కౌన్సిలింగ్ ఇచ్చారు పోలీసులు. ఆ తర్వాత వివాహితపై కన్నేసిన ఎస్ఐ నరసింహ ఆమెతో చనువుగా ప్రవర్తించాడు. షాపింగ్ చేసుకోమంటూ క్రెడిట్ కార్డు సైతం ఇచ్చాడు. దీంతో ఆ క్రెడిట్ కార్డును స్వైపింగ్ చేసి షాపింగ్ చేసింది జోత్స్నాదేవి. దీంతో భార్య కదలికలు, ప్రవర్తనపై నిఘా పెట్టాడు సతీశ్. అంతలో జోత్స్నాదేవికి విడాకులు ఇవ్వాలంటూ సతీశ్‌కి ఎస్ఐ నుంచి బెదిరింపులు వచ్చాయి. దీంతో ఎస్ఐపై నిఘా పెట్టాడు. తనకు రక్షణ కల్పించి న్యాయం చేయాలని డీసీపీని ఆశ్రయించాడు బాధితుడు. ఈ విషయంపై పోలీసు ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. సదరు ఎస్ఐపై చర్యలు తీసుకునేందుకు నిర్ణయించారు.

పరిహారం, పునరావాసం అందరికీ అందాలి

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులందరికీ నష్ట పరిహారం ఇచ్చి, పునరావసం కల్పించాలని అరకు ఎంపీ కొత్తపల్లి గీత కోరారు. కేంద్ర మంత్రి గడ్కారీని కలసిన అనంతరం ఆమె మాట్లాడుతూ "పోలవరం ముంపు ప్రాంతంలో 9 మండలాలు, 275కి పైగా గమ్రాలున్నాయని, నిర్వాసితుల్లో 70శాతంమంది గిరిజన, ఆదివాసీలేనని అన్నారు. పరిహారం, పునరావాసం అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని, రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నుంచి వచ్చి సమస్యల్ని కేంద్రం దృష్టికి తీసుకొస్తున్నామన్నారు.

5 నుంచి దశలవారీగా భగీరథ నీళ్లు

- వేసవిలో నీటి ఎద్దడికి ప్రత్యేక నిధులు బంద్
- వీసీ వేముల ప్రశాంత్‌రెడ్డి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఫిబ్రవరి 5 నుంచి రాష్ట్రంలోని ప్రతీ గ్రామానికి దశల వారీగా మిషన్ భగీరథ నీటిని బల్‌గా సరాఫరా చేయాలని వైస్ ఛైర్మెన్ వేముల ప్రశాంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఎండాకాలం నుంచి నీటి సరాఫరాకు ప్రత్యేకంగా ఎలాంటి నిధులు విడుదల చేయవద్దని, ప్రతీ గ్రామానికి భగీరథ నీరు చేరాలని ఆదేశించారు. బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మిషన్ భగీరథ సివిల్,ఎలక్ట్రో మెకానికల్ పనులపై ప్రశాంత్ రెడ్డితో పాటు సీఎం కార్యదర్శి, ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖ కార్యదర్శి స్మితాసబర్వాల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. 300 పంపింగ్ స్టేషన్లు,1124 పంపుసెంట్ల వారీగా పనులపురోగతిని సమగ్రంగా సమీక్షించారు. దాదాపు 8 గంటల పాటు సాగిన ఈ సమావేశంలో ఎలక్ట్రో మెకానికల్ పనుల ప్రస్తుత స్థితి, పనులు పూర్తయ్యే తేదీలపై చర్చించారు. పనులు స్లో గా అవుతున్న దగ్గర గ్యాంగులను పెంచడంతో పాటు కావాల్సిన ఇతర సౌకర్యాలను కల్పించేలా అధికారులను ప్రశాంత్ రెడ్డి ఆదేశించారు. కొన్ని సెగ్మెంట్ లలో చిన్న చిన్న పనులు పూర్తి చేస్తే వందల గ్రామాలకు మంచినీరు సరాఫరా అయ్యే అవకాశం ఉందని వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతీ ఒక్కరికి శుద్ధిచేసిన మంచినీటిని అందిస్తానన్న కేసీఆర్ ఆశయానికి అనుగుణంగా పనిచేయాలని ఏజెన్సీలను కోరారు. పనుల్లో నిర్లక్ష్యంగా ఉంటే బ్లాక్ లిస్ట్ చేయడానికి కూడా వెనుకాడమన్నారు. ఫ్లోరైడ్ ప్రభావిత నియోజకవర్గాలపై మునుగోడు, దేవరకద్ర లోని గ్రామాలకు తాగునీటిని అందించే బాట్లపల్లి లో ఫిబ్రవరి 12 న నీటిశుద్ధి ట్రయల్ రన్ నిర్వహించాలని ప్రశాంత్ రెడ్డి ఆదేశించారు. పది రోజుల్లో ఆయా గ్రామాలకు శుద్ధిచేసిన తాగునీరు అందించాలన్నారు. అందుకు అనుగుణంగా పనులు జరిగేలా క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షించాలని సంబంధిత చీఫ్ ఇంజనీర్‌కు సూచించారు. త్వరగా పనులు పూర్తి చేసి పంపిగ్ స్టేషన్ లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలన్నారు ప్రశాంత్ రెడ్డి. ఎలక్ట్రో మెకానికల్ పనులు చేస్తున్న ఏజెన్సీలు గ్యాంగులను పెంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిఎం కార్యదర్శి, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యదర్శి స్మిత సభర్వాల్ అన్నారు. పనులు సకాలంలో పూర్తి చేయని ఏజెన్సీల బిల్లులను ఆపేస్తామని ఆమే హెచ్చరించారు. సమావేశంలో ఏజెన్సీలు చెప్పిన వివరాలను కలెక్టర్ల తో ధృవపరుచుకుంటామన్నారు. ఎలక్ట్రో పనులకు అవసరమైన గ్యాంగులను రప్పించడంలో ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం నుంచి అన్ని రకాలుగా సహకారం అందిస్తామని ఈ.ఎన్.సి సురేందర్ రెడ్డి చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ సలహాదారులు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు కృపాకర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, విజయ్ ప్రకాశ్, కన్సల్టెంట్లు సురేష్ కుమార్, మనోహర్ బాబు, శ్రీనివాస్ రెడ్డి, జగన్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



ఆర్‌డబ్ల్యూఎస్ కార్యదర్శిగా స్మితా

మరో ఇద్దరు సీనియర్ ఐఏఎస్‌లకు అదనపు బాధ్యతలు



హైదరాబాద్, సూర్య ప్రధానప్రతినిధి: గ్రామీణ తాగు నీటి, పారిశుద్ధ్య విభాగం కార్యదర్శిగా ముఖ్యమంత్రి కార్యదర్శిగా పనిచేస్తున్న స్మితా సబర్వాల్‌కు అప్పగించారు. ముఖ్యమంత్రి కార్యదర్శితో పాటు ఆర్‌డబ్ల్యూ ఎస్‌శాఖ పూర్తిస్థాయి కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ముఖ్యకార్యదర్శి (పొలిటికల్) అదర్‌సిన్హా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియామకం అయిన శైలేంద్ర కుమార్ జోషికి ఇరిగేషన్‌శాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. అలాగే రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శింగా పనిచేస్తున్న రాజే శ్వర్ తివారీకి భూపరిపాలన కమీషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉ త్తర్వులు జారీ చేశారు.

'నూకారపు'తో మంద కృష్ణ భేటీ

- కలసి కట్టుగా రాజ్యాధికారం
- కొత్త రాజకీయ పార్టీపై చర్చ
- బడుగుల అభ్యున్నతిపై విస్తృత చర్చ



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణాలో బడుగుల రాజకీయ పార్టీ పురుడుపోసుకోబోతున్నది. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీల అభ్యున్నతి కోసం కలిసి కట్టుగా కృషిచేసి బడుగుల రాజ్యాధికారమే లక్ష్యంగా అడుగులు వేయాలని నిర్ణయించారు. బుధవారంనాడు బడుగుల నేత, సూర్యపత్రిక అధినేత నూకారపు సూర్యప్రకాశ్‌రావుతో ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ భేటీ అయ్యారు. ఇరువురు దాదాపుగా రెండుగంటలపాటు బడుగుల అభ్యున్నతి, బడుగుల రాజ్యాధికారంపై విస్తృతంగా చర్చించారు. రాబోయే ఎన్నికల్లో బడుగు, బలహీనవర్గాలు కలిసికట్టుగా రాజ్యాధికారాన్ని సాధించే అంశంపై చర్చించినట్లు విశ్వసనీయ సమాచారం. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులపై, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీల పరిస్థితిపై వారివురు చర్చించారు. ముఖ్యంగా జనాభా ప్రాతిపదికన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించే అంశంపై విస్తృతస్థాయిలో పోరాటం చేసేందుకు ఒక వేదికను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనితో పాటు రాష్ట్రంలో కొత్త పార్టీల ఏర్పాటుపై కూడా వారివురు చర్చించారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లపై దేశవ్యాప్తంగా పోరాటం చేయాలని, ఇందుకుగాను అన్ని రాష్ట్రాలలోని పార్టీల మద్దతు కూడగట్టుకొని కేంద్రంపై ఒత్తిడి చేయాలని నిర్ణయించారు.

చట్ట సభలలలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: చట్ట సభలలో బిసిలకు రిజర్వేషన్లు కల్పించే విధంగా కేంద్రంపై ఒత్తిడి పెంచాలని, అందుకోసం అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చలు జరపాలని బిసి నేతలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ బిసి శాసనసభ కమిటి ఛైర్మన్ గంగాధర్ గౌడ్, సభ్యులు ఆర్.కృష్ణయ్య, విట్టల్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్ తదితరులతో బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, గంగనబోయిన రాంబాబుల నేతృత్వంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టి దేశ జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు చట్ట సభలలో 56శాతం రిజర్వేషన్లు పెట్టకపోతే యుద్ధమే జరుగుతుందని హెచ్చరించారు. 7దశాబ్దాల స్వతంత్ర భారతంలో బిసిలను ఇంకా రాజకీయంగా అణచివేస్తున్నారని, ఏ రంగంలోనూ వాటా ఇవ్వకుండా అన్యాయం చేశారని విమర్శించారు. విచిత్రమేమిటంటే జాతీయ బిసి కమిషన్ కు ప్రధాని మోదీ రాజ్యాంగబద్ధమైన హోదా కల్పిస్తే ప్రతిపక్షాలు రాజ్యసభలో వ్యతిరేకించడం శోచనీయం అన్నారు. ఇంత చిన్నదానికే ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయని, భవిష్యత్తులో చట్ట సభలలో రిజర్వేషన్లు కల్పిస్తే భరించలేరని, అందుకోసం బిసిలు తెగించి పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యమం అంటే రాజస్థాన్ గుజ్జర్లు, గుజరాత్ పటేళ్లు, హర్యానా జాట్లు చేసినట్లు ఉద్యమం చేయాలని, లేకపోతే బిసిలకు భవిష్యత్తు లేదని కృష్ణయ్య పిలుపునిచ్చారు.

ఇతర రాష్ట్రాలలో అద్యయానికి స్వచ్ఛదూత్‌లు

కమీషనర్ జనార్ధన్‌రెడ్డి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః హైదరాబాద్ నగరంలో వ్యర్థ పదార్థాల నిర్వహణ నిబంధనల అమలును మరింత సమర్థవంతంగా చేపట్టేందుకుగాను నియమించిన స్వచ్ఛ దూత్ మహిళా రిసోర్స్ పర్సన్లలో ఉత్తమ ఫలితాలను సాధించినవారిని ఇతర రాష్ట్రాల మున్సిపల్ కార్పొరేషన్లకు అధ్యయనానికి పంపించను న్నట్టు జీహెచ్ఎంసీ కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి ప్రకటించారు. నగరంలో తడి, పొడి చెత్తను వేరుచేసి స్వచ్ఛ ఆటోలకు అందించేందుకుగాను చైతన్య పర్చడానికి ప్రత్యేకంగా నియమించిన స్వచ్ఛదూత్‌లతో నేడు స్వచ్ఛ సర్వేక్ష ణ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నగరంలోని 20లక్షలకు పైగా ఉన్న నివాసాల్లో 15లక్షల ఇళ్లకు నేరుగా వెళ్లి తడి, పొడి చెత్తను వేరు చేయడం పై మూడువేల మంది స్వచ్ఛదూద్‌లను నియమించగా ఇప్పటి వరకు వీరు 6,65,000 ఇళ్లకు స్వయంగా వెళ్లి చైతన్య పర్చారని పేర్కొన్నారు. తడి, పొడి చెత్తను వేరుచేయడానికి నియమించిన స్వచ్ఛదూత్ విధానం దేశంలో మరే ఇతర కార్పొరేషన్లలో లేదని పేర్కొన్నారు. ఈ నెల 5వ తేదీన నగరంలో స్వచ్ఛ భారత్ మిషన్ ప్రతినిధులు పర్యటించి స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తారని, ఈ విషయంలో అడిగే ఆరు ప్రశ్నలపై సానుకూల సమాధానాలు ఇచ్చేవిధంగా నగరవాసులను చైతన్య పర్చాలని తెలిపారు. అనవసర ఖర్చులను తగ్గించడం, తమ పిల్లలను రెగ్యులర్‌గా పాఠశాలలకు పంపడం, తీసుకున్న బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించడం, స్వచ్ఛ సర్వేక్షణ్ పై చైతన్య పర్చేందుకు నగరంలోని నాలుగున్నర లక్షల స్వయం సహాయక మహిళలు తమ వంతు బాధ్యత చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్తను వేరు చేయాలని కోరుతూ వెళ్లిన తమకు క్షేత్రస్థాయిలో ఎదురైన అంశాలను స్వచ్ఛ దూత్‌లు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు భాస్కరాచారి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణం ఎఫెక్ట్ : ఆలయాలన్నీ మూత

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణాలోని ప్రముఖ దేవాలయాలతో పాటు చిన్నా, చితక దేవాలయాలు చంద్రగ్రహనం మూలంగా మూతపడ్డాయి. రాష్ట్రంలోని అన్ని ప్రముఖ దేవాలయాలు బుధవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటలవరకు మూసివేశారు. ఇందులో భాగంగా యాదాద్రిలోగల శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయాన్ని ఉదయం 10 గంటలకు మూసివేశారు. అలాగే దేవాలయంలోగల హుండీలకు సీలు వేశారు. కాగా... రాత్రి 9.40నిమిషాలకు చంద్రగ్రహణం పూర్తయిన తర్వాత ఆలయాలను తెరిచి సంప్రోక్షణ పూజలు సంప్రదాయ రీతిలో నిర్వహించిననంతరం గురువారం ఉదయం యథావిధిగా స్వామివారికి నిత్య కార్యక్రమాలు జరుపుతారు.అలాగే బాసర శ్రీ సరస్వతి ఆలయం, భద్రాద్రి శ్రీ రామాలయం, కొండగట్టు ఆంజనేయస్వామి, కాళేశ్వరం దేవాలయంతో పాటు మణ్యంకొండ, చిలుకూరి బాలాజి దేవాలయం, దిల్‌షుక్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంతో పాటు గడ్డి అన్నవరంలోని శ్రీ వీర వెంకట సత్యానారయణస్వామి ఆలయాలను మూసివేశారు. గురువారం ఉదయం సంప్రోక్షణ పూజలు నిర్వహించి దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.





మూతపడ్డ కనక దుర్గమ్మ గుడి

సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా విజయవాడ దుర్గగుడిని మూసివేశారు. ఇవాళ ఉదయం 11గంటలకు అమ్మవారికి మహానివేదన సమర్పించిన అనంతరం భక్తులకు అమ్మవారి దర్శనం నిలిపివేశారు. అమ్మవారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గమ్మ కవచంతో పాటు అలంకారాన్ని తీసివేసి గవ్యాలతో అభిషేకం నిర్వహించారు. మూలవిరాట్‌కు ఆచ్ఛాదనా వస్త్రాన్ని కప్పి గుడి తలుపులు మూసివేశారు. ఈ కార్యక్రమంలో దుర్గగుడి ఈవో పద్మతో పాటు ఆలయ వేదపండితులు పాల్గొన్నారు. ప్రత్యేక భద్రతా దళ సిబ్బంది సమక్షంలో గుడి తలువులు మూసివేశారు. గురువారం ఉదయం ఆలయాన్ని తెరిచి సంప్రోక్షణ నిర్వహించిన తర్వాత 8గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

దుర్గగుడి ప్రక్షాళనకు కార్యాచరణ సిద్ధం

దుర్గగుడి కార్యనిర్వహణఅధికారిగా భాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎం.పద్మ కార్యరంగంలోకి దిగారు. జమ్మిదొడ్డిలోని ఈవో చాంబర్‌కు విచ్చేసిన ఆమె ఆలయంలో ఏయే విభాగాలు ఉన్నాయి? ఎవరి భాధ్యతలు ఏమిటి అనేదానిపై వివరాలు సేకరించారు. మొత్తం సిబ్బంది ఎంతమంది ఉన్నారు? గుడికి ఏయే రూపాలలో ఆదాయం వస్తుంది. ఏయే రూపాల్లో వ్యయాలుఎక్కువగా ఉంటాయన్న దానిపై ఆలయ అధికారులు ఇచ్చిన నివేదికను ఆమె పరిశీలించారు. సహాయ ఈవోలు ఏయే విభాగాలను పర్యవేక్షిస్తున్నారన్నదానిపై కూడా పరిశీలించారు. ఇదిలా ఉండగా, ప్రధానంగా భక్తులకు అమ్మవారి దర్శనం మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు ఏం చేయాలన్నదానిపై అభిప్రాయాలను సేకరించారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని మెజారిటీ అభిప్రాయాలను అమలు చేయాలన్న సంకల్పంతో ఆమె ఉన్నారు. ఆమె తనతో పాటు ఆలయంలో ఉన్న అందరు ఏఈవోలు నామమాత్రంగా ఉండకుండా క్రీయాశీలకంగా విధులు వ్యవహరించేలా చర్యలుతీసుకునే క్రమంలో వారికి కొన్ని భాధ్యతలు అదనంగా అప్పగించే ఆలోచన చేస్తున్నారు. ఆలయంలో జరిగే పూజలు, ఇతర ఉత్సవాల విషయంలో కూడా వైదిక కమిటీ సలహాలు తీసుకోవాలని, దీంతో పాటు ట్రస్ట్‌బోర్డు సభ్యులను కూడా క్రీయాశీలకంగా పనిచేయించే క్రమంలో ఏం చేయాలన్నదానిపై కూడా ఆమె కసరత్తు చేస్తున్నారు. అన్ని భాధ్యతలను తానేమోసే కన్నా వాటిని పంచితే మరింత సమర్ధవంతంగా ఆలయ పాలన ఉంటుందన్న భావనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఇంజనీరింగ్, అకౌంటింగ్ వంటి పలు కీలక విభాగాలలో, స్టోర్స్, పోటు తదితర అంశాలలో పూర్తి పారదర్శకత ఉండడంతో పాటు, ఎక్కడా లోపాలు జరగకుండా అన్ని లావాదేవీలను కూడా ఆన్‌లైన్ చేయనున్నారు. ఇప్పటికే ఆమె ఆలయంలో పూర్తి కంప్యూటరీకరణకు ఏం చేయాలన్నదానిపై నివేదిక ఇవ్వాలని ఎన్ఐసిని కోరారు.

పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- పరీక్షలు రాయనున్న ఐదున్నర లక్షల మంది విద్యార్థులు
- మార్చి 15 నుంచి ఏప్రిల్ 2 వరకు పరీక్షలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణలో పదవ తరగతి పరీక్షలు మార్చి 15 నుంచి ఏప్రిల్ 2 వరకు జరుగనున్నాయి. ఈసారి 11,109 పాఠశాలలకు చెందిన 5,60,395 మంది విద్యార్థులు హాజరుకా నున్నారు. రెగ్యులర్ విద్యార్థులు 5,04,545 మందికా గా, సప్లిమెంటరీ పరీక్షలు 35,864 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. 19,986 మంది ఒకేష నల్ విద్యార్థులు సైతం పరీక్షలు రాయనున్నారు. పదవ తరగతి పరీక్షల నిర్వాహణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2,500 పరీక్షా కేంద్రాలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో అత్యధికంగా 356, రంగారెడ్డిలో 190, మేడ్చల్ లో 186 కేంద్రాలు ఏర్పాటు చేశారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 34, వనపర్తిలో 35, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈసారి అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఎంపిక చేశామన్నారు. ఫర్నిచర్, మంచినీరు, విద్యుత్ సౌక ర్యాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ప్రహరీగోడలు, గేట్లు సరిగాలేకపోతే వెంటనే రిపేర్లు చేయాలని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉన్నతాధికారులకు లేఖలు రాశారు. పరీక్ష రాసే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఫర్నిచర్ లేకపోతే పక్క పాఠశాలల నుంచి తెప్పించి సర్దుబాటు చేయాలని ఆదేశించారు. పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌ను నిరోధించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. నిఘా నీడలో పరీక్షలు నిర్వహించబో తున్నారు. మాస్ కాపీయింగ్‌ను నిరోధించేందుకు అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని పాఠశాల విద్యా శాఖ నిర్ణయించింది. సమస్యాత్మకమైన 405 కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

"క్రీడాకారుల విషయంలో అయితే, 30 దాటితే రిటైర్‌మెంట్ ఎప్పుడు అనే ప్రశ్నలు తలెత్తుతూ ఉంటాయి. కాని స్విట్జర్లాండ్ మేటి రోజర్ ఫెడరర్ ఆ సిద్ధాంతాన్ని పూర్వ పక్షం చేస్తున్నాడనిపిస్తోంది. అతను అంతకంతకు మరింత రాటుతేలుతున్నాడు. ఆదివారం మెల్‌బోర్న్‌లో ముగిసిన ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ఆ విషయాన్ని మరొకమారు ధ్రువీకరించింది. స్విస్ మేస్ట్రో తాను ప్రవేశించిన గత నాలుగు గ్రాండ్ శ్లామ్ టోర్నమెంట్‌లలో మూడింటిని ఇప్పుడు గెలుచుకున్నాడు. 30 దశకం మధ్యలో ఉన్న వారు కాకుండా తమ అథ్లెటిక్ కెరీర్‌లో ప్రముఖ స్థానంలో ఉన్న గొప్ప చాంపియన్ లు సాధారణంగా సాధిస్తుండే విజయాల రేటు అది. ఆట నుంచి విశ్రాంతి తీసుకుని, భారీ టోర్నమెంట్‌లకు తిరిగి వచ్చి అలవోకగా టైటిల్స్ సాధిస్తున్న ఎటిపి క్రీడా ప్రముఖుడు బహుశా ఫెడరర్ ఒక్కడే కావచ్చు. ఫెడరర్ అనుసరిస్తున్న ఈ వ్యూహం అతను క్రితం సంవత్సరం ఆస్ట్రేలియన్, వింబుల్డన్ టోర్నీలను గెలుచుకోవడానికి దోహదం చేసింది. అతను నిరుడు ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీని గెలుచుకున్న తరువాత ఫ్రెంచ్ ఓపెన్‌లో ఆడబోవడం లేదని ప్రకటించాడు. ఆ టోర్నీ సమయంలో విశ్రాంతి తీసుకున్న ఫెడరర్ గ్రాస్ కోర్ట్ సీజన్‌లో పునఃప్రవేశం చేశాడు. కాగా, ఫెడరర్ టెన్నిస్ చరిత్రలో అత్యంత ప్రతిభావంతులైన క్రీడాకారులలో ఒకడుగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఇప్పట్లో అతని గ్రాండ్ శ్లామ్‌ల రికార్డ్‌ను ఛేదించే వారు కూడా ఎవరూ కనిపించడం లేదు. అతను తన ప్రత్యర్థులకు అప్పుడే ఒక సవాల్ కూడా విసిరాడు. వచ్చే సంవత్సరం ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీలో తాను ఆడడం ఖాయమని ఫెడరర్ ప్రకటించాడు."

ఫెడరర్ ఆటకు ఎదురే లేదు

ఎవరికైనా వయసు పెరుగుతుంటే ఒంటిలో శక్తి తగ్గుతూ ఉంటుంది. క్రీడాకారుల విషయంలో అయితే, 30 దాటితే రిటైర్‌మెంట్ ఎప్పుడు అనే ప్రశ్నలు తలెత్తుతూ ఉంటాయి. కాని స్విట్జర్లాండ్ మేటి రోజర్ ఫెడరర్ ఆ సిద్ధాంతాన్ని పూర్వ పక్షం చేస్తున్నాడనిపిస్తోంది. అతను అంతకంతకు మరింత రాటుతేలుతున్నాడు. ఆదివారం మెల్‌బోర్న్‌లో ముగిసిన ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ఆ విషయాన్ని మరొకమారు ధ్రువీకరించింది.
స్విస్ మేస్ట్రో తాను ప్రవేశించిన గత నాలుగు గ్రాండ్ శ్లామ్ టోర్నమెంట్‌లలో మూడింటిని ఇప్పుడు గెలుచుకున్నాడు. 30 దశకం మధ్యలో ఉన్న వారు కాకుండా తమ అథ్లెటిక్ కెరీర్‌లో ప్రముఖ స్థానంలో ఉన్న గొప్ప చాంపియన్ లు సాధారణంగా సాధిస్తుండే విజయాల రేటు అది. ఓపెన్ టోర్నీల శకంలో ఒక మేజర్ సింగిల్స్ టైటిల్ గెలుచుకున్న పెద్ద వయస్కులలో ఆస్ట్రేలియన్ కెన్ రోజ్‌వాల్ మాత్రమే ఫెడరర్ కన్నా పెద్ద. రోజ్‌వాల్ తన 37వ ఏట ఆస్ట్రేలియన్ ఓపెన్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.
తాజాగా ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను గెలుచుకున్న ఫెడరర్ వయస్సు 36 సంవత్సరాల173 రోజులు. తాజా విజయంతో ఫెడరర్ 20వ గ్రాండ్ శ్లామ్ టైటిల్‌తో తన రికార్డుల పరంపరను కొనసాగించినట్లయింది. ఈ విజయం మరొక విధంగా కూడా అత్యంత గణనీయమైనది. ఈ టోర్నీలో ఫెడరర్ ప్రవేశించినప్పు డు అతనికే విజయావకాశాలు మెండుగా ఉన్నాయనిపించింది. క్రితం సంవత్సరం మెల్‌బోర్న్‌లో విజయం ఆశ్చర్యం కలిగించగా ఈ ఏడాది గట్టి ఫేవరైట్‌గా ఫెడరర్ రెండవ వారంలోకి ప్రవేశించాడు. నిరుటి ఫెడరర్ విజయం రమారమి ఐదు సంవత్సరాలలో అతనికి తొలి మేజర్ ట్రోఫీ. అతను షాట్లు కొట్టే విధం పక్కాగా ఉన్నది. అతను ప్రత్యర్థి సర్వీస్‌కు స్పందిస్తున్న తీరు కూడా ప్రశంసనీయం. అతను చాలా త్వరగా, సునాయాసంగా బంతిని అందుకుంటున్నాడు. అతనికే ప్రత్యేకమైన ఒంటి చేతితో ఆడే బ్యాక్‌హ్యాండ్ ఆట దానికి తగినట్లుగానే ఉంటున్నది. నిరుడు ఫెడరర్ విజయాల రేటులో చాలా భాగం వేగంగా స్పందిస్తూ ఆడడమే కారణమనవచ్చు. ఈ తరహా ఆట అతనిలో శక్తిని ఆదా చేయడమే కాకుండా ప్రత్యర్థిని ఇబ్బందికి గురి చేస్తుంది. అయితే, ఇది సత్ఫలితాన్ని తెచ్చేదే అయినప్పటి కీ ఒకింత రిస్క్‌తో కూడుకున్నది కూడా. అయితే, టోర్నీ సాగిన పదిహేను రోజులలో రిస్క్‌ను, తన శైలి ఆటను కలగలిపి చక్కని సమతూకంతో ముందుకు సాగాడు. ఒక్క సెట్ కూడా వదులుకోకుండా అతను ఫైనల్‌కు చేరుకున్నాడు. ఫైనల్ మూడు గంటల పాటు, ఐదు సెట్‌ల మేర జరిగింది.
టోర్నమెంట్ డ్రా ఫెడరర్‌కు అనుకూలంగా వచ్చి ఉండవచ్చు. మాజీ చాంపియన్, మాజీ నంబర్ వన్ నొవాక్ జొకోవిచ్ గాని, ప్రస్తుత ప్రపంచ నంబర్ వన్ రఫేల్ నాదల్ గాని ప్రపంచ నంబర్ 2 ఫెడరర్‌ను ఎదుర్కోలేదు. వారిద్దరు ముందే టోర్నీలో ఓడిపోయారు. మరి ఇద్దరు అగ్ర శ్రేణి క్రీడాకారులు స్టాన్ వావ్రింకా, ఆండీ ముర్రే గాయాలతో సతమతం అవుతున్నారు. వారు తిరిగి పోటీలకు ఎప్పుడు సిద్ధం అవుతారో తెలియకుండా ఉన్నది. ఈ నేపథ్యంలో ఫెడరర్ సాధించిన ఈ విజయం మరింత ప్రాముఖ్యం సంతరించుకుంటున్నది.
కాని ఫైనల్ పోటీలో ఫెడరర్‌కు 29 సంవత్సరాల క్రొయేషియన్ మారిన్ సిలిచ్ గట్టి ప్రత్యర్థిని అనిపించుకున్నాడు. స్వయంగా ఒక గ్రాండ్ శ్లామ్ టోర్నీ విజేత అయిన సిలిచ్‌కు టైటిల్ రౌండ్‌లో తలపడడం కొత్త ఏమీ కాదు. ఫైనల్ వరకు ఒక్క సెట్ కూడా కోల్పోని ఫెడరర్ నుంచి సిలిచ్ రెండవ, నాలుగవ సెట్‌లను కైవసం చేసుకున్నాడు. ఫైనల్ మ్యాచ్‌లో కనీసం ఒక్కసారి అయినా ఫెడరర్ తన పట్టును బిగించవలసి వచ్చింది. మ్యాచ్ అనంతరం మీడియాతో మాట్లాడిన సందర్భంలో ఫెడరర్ తన మనస్సు కట్టు తప్పిన సంగతి ఒప్పుకునాడు. ఆటలో లోపాన్ని రానివ్వరాదని అనుకున్నానని, కాని అదే జరిగిందని అతను చెప్పాడు. తరువాత తనను తాను సంబాళించుకుని సిలిచ్‌ను చివరి సెట్‌లో చిత్తు చేశాడు. ఏమైనా తన కెరీర్‌లో ఈ దశలో ఫెడరర్ తన శైలిని మరింత మెరుగుపరచుకున్నట్లు కనిపిస్తోంది. ఒక్క క్షణం అలసత్వం వహించినా, ఆ వెంటనే సరిదిద్దుకుంటున్నాడు. క్రితం సంవత్సరం మెల్‌బోర్న్‌లో నాదల్‌పై ఫైనల్‌లో ఫెడరర్ ఇదే విధంగా అద్భుత విజయం సాధించాడు. అంతకు మునుపు నాదల్ చేతిలో ఎదురైన పరాజయాలను ఫెడరర్ విస్మరించినట్లుగా కనిపించింది. కాగా, ఈ ఏడాది ఫైనల్‌లో సిలిచ్‌తో పోటీ విషయమై ఫెడరర్ ఏమాత్రం ఆందోళన చెందలేదు. ఆధునిక టెన్నిస్ ఒక క్రీడాకారుని శరీరంపై చూపే భారీ ఒత్తిడిని పరిగణన లోకి తీసుకుంటే ఫెడరర్ విజయం ఎంత ఘనమైనదో సుస్పష్టం అవుతుంది. ప్రస్తుత టెన్నిస్ క్రీడ ఎక్కువగా బేస్‌లైన్ నుంచి దూకుడుగా ఆడేవారికి అనువుగా ఉంటున్నది. అయితే, అది గాయాలకుదారి తీస్తుంటుంది కూడా. ముఖ్యంగా వయస్సు పైబడుతున్న క్రీడాకారుల విషయంలో ఇది సర్వసాధా రణం. ఏ క్రీడాకారుడెనా ఎంత ఎక్కువగా గాయాలకు గురవతుంటే అతను తిరిగి ఫామ్ అందుకోవడానికి అంత ఎక్కువ సమయం పడుతుంది. అయితే, ఫెడరర్‌కు ఇది వర్తిస్తున్నట్లుగా లేదు. అతను టెన్నిస్ కోర్ట్ అంతా సునాయా సంగా తిరుగుతున్నాడు. ఫెడరర్‌కు మరొక అంశం దోహదం చేస్తోంది. ఆట నుంచి విశ్రాంతి తీసుకుని, భారీ టోర్నమెంట్‌లకు తిరిగి వచ్చి అలవోకగా టైటిల్స్ సాధిస్తున్న ఎటిపి క్రీడా ప్రముఖుడు బహుశా ఫెడరర్ ఒక్కడే కావచ్చు. ఫెడరర్ అనుసరిస్తున్న ఈ వ్యూహం అతను క్రితం సంవత్సరం ఆస్ట్రేలియన్, వింబుల్డన్ టోర్నీలను గెలుచుకోవడానికి దోహదం చేసింది. అతను నిరుడు ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీని గెలుచుకున్న తరువాత ఫ్రెంచ్ ఓపెన్‌లో ఆడబోవడం లేదని ప్రకటించాడు. ఆ టోర్నీ సమయంలో విశ్రాంతి తీసుకున్న ఫెడరర్ గ్రాస్ కోర్ట్ సీజన్‌లో పునఃప్రవేశం చేశాడు. కాగా, ఫెడరర్ టెన్నిస్ చరిత్రలో అత్యంత ప్రతిభావంతులైన క్రీడాకారులలో ఒకడుగా తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఇప్పట్లో అతని గ్రాండ్ శ్లామ్‌ల రికార్డ్‌ను ఛేదించే వారు కూడా ఎవరూ కనిపించడం లేదు. అతను తన ప్రత్యర్థులకు అప్పుడే ఒక సవాల్ కూడా విసిరాడు. వచ్చే సంవత్సరం ఆస్ట్రేలియన్ ఓపెన్ టోర్నీలో తాను ఆడడం ఖాయమని ఫెడరర్ ప్రకటించాడు.

నాగాలో అఖిల పక్ష ఎన్నికల బహిష్కరణ

ఎం.రామ్‌గోపాల్ – హైదరాబాద్ 9032340123

- సమస్య పరిష్కరించే వరకు ఎన్నికలు వాయిదా?
- అన్ని పక్షాల నుంచి అదే మాట వినవస్తోంది
- వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్
- అంగీకంగీకరిస్తూనే పోటీ చేసేందుకు సిద్ధం
- చరిత్ర పునరావృతమైతే అధికారం అందుకునే ఛాన్స్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 60 ఏళ్లుగా కొనసాగుతున్న ప్రత్యేక నాగాలాండ్ లేదా గ్రేటర్ నాగాలాండ్ డిమాండు పరిష్కరించేం దుకు ముందుకు వచ్చి, నాగా పీపుల్స్ ఫ్రంట్తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి తాజా పరిణామల నేపథ్యంలో ఎన్నికల బరి నుంచి తప్పుకునేందుకు సిద్ధమైంది. నాగాలాండ్ శాసనసభకు ఫిబ్రవరి 27వ తేదీన జరుగుతున్న ఎన్నికలను బహిష్కరించనున్నట్టు భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్ జాతీయ రాజకీయ పక్షాలు ప్రకటించడం విస్మయకరమైన పరిణామం. ఇందుకు ససేమిరా అన్న నాగా బిజెపి అధ్యక్షుడుని సైతం సస్పెండ్ చేస్తుండటం చూస్తుంటే పరిస్థితి అలానే కనిపిస్తోంది. భారతీయ జనతా పార్టీ నాగాలాండ్ ప్రాంతీయ విభాగానికి చెందిన కొందరు తీసుకున్న ఈ నిర్ణయానికి కేంద్ర నాయకత్వం ఆమోదం కాని ప్రాంతీయ విభాగం అధ్యక్షుని ఆమోదం కాని లేదని ఆ తరువాత వెల్లడికావడం మరో విచిత్రం.. ఎన్నికల బహిష్కరణను గురించి చర్చించ డానికి భాజపా తరఫున హాజరైన నాగాలాండ్ విభాగం ఉపాధ్యక్షుడు ఖేటో సీమాను, మరో ఉపాధ్య క్షుడునిపార్టీ నుంచి తాత్కాలికంగా తొలగించడం గమనార్హం.
నిజానికి దీర్ఘకాలిక నాగ తిరుగుబాటుకు త్వరిత పరిష్కారం కోసం ఫిబ్రవరి 27న జరిగే నాగాలాండ్ అసెంబ్లీ ఎన్నికలను వాయిదా వేయాలని నాగాలాండ్ ట్రిబల్ హొహొస్, సివిల్ ఆర్గనైజేషన్స్ కోర్ కమిటీ (సిసిఎన్టీఓసి) శనివారం ఎన్నికల కమిషన్ (ఇసి)ని కలిసి రాజకీయ సమస్య శాంతియుత తీర్మానం కోసం రాజకీయ చర్చలు ముందస్తు దశలో ఉన్నందున ఇప్పుడు ఈ ఎన్నికల ప్రక్రియలో తాము దృష్టి పెట్టలేమని అంతవరకు వాయిదా వేయాలని కోరాయి. నాగ సమస్య పరిష్కారానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చాలా కృత నిశ్చయంతో ఉన్నట్లు కోర్ కమిటీ ఇసికి రాసిన లేఖలో పేర్కొంది. నాగ చర్చల బృందాలతో పాటు భారత ప్రభుత్వ ప్రతినిధి ఆర్.ఎన్. రవి కూడా కష్టపడి పనిచేశారని, వెంటనే చర్చలు ముగించడానికి కృషి చేస్తున్నారని సమస్య పరిష్కారం తదుపరి ఎన్నికలు నిర్వహించాలని సూచించింది.
మరోవైపు జాతీయ లౌకిక నాగాలిమ్ మండలి (ఎన్ఎస్సీఎన్ఐఎం) కూడా 2015లో నాగాలాండ్ సమస్యపై తమతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలు చేయకుండా ఎన్నికలను నిర్వహించినట్లయితే ఆ ఎన్నికలు అర్థరహితం కావడమే కాకుండా కేంద్రం నిజాయితీని శంకించాల్సి వస్తుందని వ్యాఖ్యానించింది. తరతరాల నుంచి నలుగుతున్న సమస్యకు నాగాలు పరిష్కారం ఆశిస్తున్న సమయంలో ఎన్నికలు నిర్వహించడం ఎంత మాత్రం సమంజసం కాదని ఎన్ఎస్సీఎన్ సాయుధ విభాగం మాజీ అధిపతి వీఎస్ ఆటెమ్ అభిప్రాయపడ్డారు. ఈ అభిప్రాయలను పట్టించుకోకుండా కేంద్రం ఏకపక్షంగా రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికల కోసం ఎన్నికల కమిషన్ షెడ్యూలు ప్రకటించడం సరికానిదని అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. అలాగే తాజా పరిస్థితుల దృష్ట్యా ఎన్నికలను వాయిదా వేయాలన్న డిమాండును తాము గట్టిగా సమర్థిస్తున్నామని పాలకపక్షం నాగా పీపుల్స్ ఫ్రంట్ తెలిపింది. నాగాల సమస్యకు పరిష్కారాన్నే కోరుకుంటు న్నామని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ఇమ్కాంగ్ ఇమ్చెన్ తెలిపారు. ముందుగా సమస్య పరిష్కారాన్ని వేగవంతం చేయండని కేంద్రాన్ని కోరుతూ డిసెంబర్ 14వ తేదీన తాము రాష్ట్ర అసెంబ్లీలో గౌరవనీయ పరిష్కారం కోసం కేంద్రం అత్యవసర మరియు అసాధారణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించి పంపిన విషయాన్ని కూడా ఆయన గుర్తు చేసారు. కాదు కూడదని ఎన్నికల నిర్వహణకే ప్రాధాన్యత ఇచ్చినట్లయితే మళ్లీ నాగా సమాజంలో చీలికలు ఏర్పడతాయన్న ఆందోళన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారమై తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటయ్యే అవకాశం ఉన్నప్పుడు ఎన్నికలు నిర్వహించి లాభం లేదన్న వాదనల క్రమంలోఎన్నికలలో పోటీకి అన్ని రాజకీయ పార్టీలు సందిగ్ధావస్థలో పడ్డాయి.
నాగా సమస్యకు శాశ్వత పరిష్కారం కనుక్కోవడం, ఎన్నికలు నిర్వహించడం రెండు వేర్వేరు అంశాలని నాగా ప్రభుత్వంలో నాగా పీపుల్స్ ఫ్రంట్తో భాగస్వామిగా కొనసాగుతున్న భారతీయ జనతా పార్టీ వ్యాఖ్యానిస్తునే, సమస్యకు సత్వర పరిష్కారం కోరుకుంటున్నాం. అయితే టైమన్నది మన చేతిలో లేదు. సమస్య పరిష్కారానికి ఎక్కువ సమయం పట్టవచ్చు. అలాంటప్పుడు ఎన్నికలు నిర్వహించడం మంచిదే. అయినా మేము కేంద్రంలోని ప్రభుత్వం, పార్టీ అధిష్టానానికి కట్టుబడి ఉంటాం అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీ. లౌవుంగు అన్నారు. ఈక్రమంలోనే రిజిజు, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి రామ్‌మాధవ్ నాగాలాండ్ ముఖ్యమంత్రి టి ఆర్ జెల్యాంగ్, కోహిమాలోని ఎన్పిఎఫ్ సుర్హోజెలె అధ్యక్షుడిని కలసి సీట్ల పంపిణీపై చర్చించారు కూడా.
అయితే ఎన్నికలను బహిష్కరించడమేకాక ఎన్నికలను నిరసిస్తూ గురువారం రాష్ట్వవ్యాప్తంగా బంద్ జరపాలని కూడా అఖిలపక్షం నిర్ణయించడంతో విపక్ష కాంగ్రెస్‌ని కాస్త ఇబ్బంది పెట్టిందని భావించాల్సిన పనిలేదు! ప్రస్తుతం నాగాలాండ్ పీపుల్స్ ఫ్రంట్–ఎన్పిఎఫ్–పేరుతో చెలామణి అవుతున్న అధికార కూటమికి భాజపా మిత్రపక్షం! ఈ అధికార కూటమి నాయకత్వంలో జరిగిన సమావేశానికి హాజరయిన పదకొండు రాజకీయపక్షాలు బహిష్కరణకు నిర్ణయించడం తమకు కలివచ్చేలా ఉందని ఆపార్టీ వర్గాలు చెవుతున్న మాట.
ఎందుకంటే గతంలో 1998 లో ఎన్ఎస్సిఎన్ (ఇసాక్–ముయివా), నాగ హోహోలతో పాటు ఇతర పార్టీలు పిలువునిచ్చి ఓటింగ్‌కి దూరం కాగా బరిలో నిలచిన కాంగ్రెస్ 60 సీట్లలో ఏకంగా 53 సీట్లను గెలుచుకుంది. ఇప్పుడు కూడా అదే తరహాలో తమకు పీఠం దక్కే అవకాశాలున్నాయని విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అయితే అన్ని పార్టీలలాగే నాగాల సమస్య పరిష్కారం కాకుండా ఎన్నికలు నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తున్నామని ప్రకటిస్తునే, కేంద్రం ఎన్నికలను నిర్వహించేందుకు మొగ్గు చూపితే, వాటిని బహిష్కరించకుండా పాల్గొంటామని తేల్చి చెప్పింది. దీంతో ఎన్నికలెప్పుడు జరిగినా పోటీలో ఉండబోతున్నట్లు కనిపిస్తోంది.
వాస్తవానికి నాగాలు తమకు ప్రత్యేక దేశం కావాలని గళమెత్తటంతో పాటు హింసను ఆయుధంగా మార్చుకొని పోరాడుతున్న పోరాటం చేస్తున్న సమయంలో ఈ వ్యవహారంపై దృష్టి సారించిన ప్రధాని మోడీ కీలక భూమిక పోషించారు. నాగాలాండ్‌లో శాంతి పవనాలు వీయటానికి వీలుగా.. అక్కడ పోరాటం చేస్తున్న సంస్థలు.. రాజకీయ పార్టీలతో కీలక ఒప్పందాన్ని కేంద్రం చేసుకుంది. దీంతో నాగాలాండ్‌లో తీవ్రవాదాన్ని మాయం చేసే అవకాశం కేంద్రానికి దక్కినట్లు అయ్యింది. ఈక్రమంలో నాగాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించ టం ద్వారా, ఇన్నాళ్లు వేర్పాటే తమ సమస్యకు పరిష్కారం అని నమ్మిన సంస్థల్ని సైతం, వేర్పాటు ఆలోచనను తుంచేలా చేయగలిగారు మోడీ. తన వ్యక్తిగత చొరవతో ఇది జరిగిందని చెబుతున్నారు. అయితే మోడీ ఒక్కడిగానే ఈ సమస్యకు పరిష్కారం చూపలేదనే చెప్పాలి. ఇందుకు ఆయన. మాజీ ప్రధానమంత్రులు మన్మోహన్ సింగ్.. దేవగౌడలతో పాటు.. కాంగ్రెస్ నేత ఖర్గే.. ఎస్పీ అధినేత ములాయం సింగ్ యాదవ్.. బీఎస్పీ అధినేత్రి మాయావతి.. ఎన్సీపీ నేత శరద్ పవార్.. సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి.. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ.. తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత.. నాగాలాండ్ గవర్నర్ పద్మనాభ ఆచార్య.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జెలియాంగ్.. డీఎంకే నేత కరుణానిధిలతో సుదీర్ఘ చర్చలు జరిపి.. పరిష్కార దిశగా అడుగులు వేశారు. *(తరువాయి రేపు)*



'కమలం' వాడుతోందా?



సయ్యద్ నిసార్ అహమ్మద్
(పొలిటికల్ బ్యూరో) 7801019343

(మిగతా రేపు)

మతదాడులకు పాల్పడుతున్న శక్తులు ఈ దేశంలోని మెజార్టీ ఓటర్లుగా ఉన్న హిందూ సోదరులను మతం పేరుతో కట్టిపడేస్తే అభివృద్ధి పనులు చేసినా చేయకపోయినా పట్టించుకోరు అన్న భ్రమల్లో ఉన్నాయి. కానీ కొన్నాళ్లు మన దేశ ఓటర్లు వేచిచూసింది బీజేపీ చేసిన హామీలు అమలు చేసేందుకు సమయం ఇచ్చారో తప్పా, మతతత్వ ఉద్రిక్తలను మాత్రం స్వాగతించలేదు. మత అజెండాపై దేశంలోని మెజార్టీ హిందూసోదరులు సైతం ప్రదర్శిస్తున్న వ్యతిరేకత వల్లే ఇటీవల బీజేపీకి వస్తున్న వ్యతిరేక ఫలితాలు అని చెప్పవచ్చు.ఈ దేశానికి స్వాతంత్ర్యం రాకపూర్వం నుంచి వ్యాపారం రంగంలో ఎంతో అభివృద్ధి చెందిన గుజరాత్ రాష్ట్రం స్వాతంత్ర్యం వచ్చాక వాటి పరంపరం కొనసాగింది. కానీ బీజేపీ హయాంలో గానీ ఇతర పార్టీల హయాంలో గానీ ఆ రాష్ట్రానికి కొత్తగా వచ్చిన వైభవం ఏమీ లేదు. కాకపోతే గుజరాత్‌లో మతం పేరిట జరిగిన దాడుల వల్ల ఆ రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగే పరిస్థితిని కల్పించలేదు. 2002లో జరిగిన మత ఘర్షణలలో అక్కడి ముస్లింలు మాన, ప్రాణాలను కోల్పోయారు. ఆ తరువాత మళ్లీ గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. విచిత్రమేమిటంటే 2002లో జరిగిన మత ఘర్షణల అనంతరం జరిగిన ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు మెజార్టీ ముస్లింలు ఉన్న చోట కూడా గెలిచారు. దీనిని బట్టే అక్కడ ఎన్నికలు ఎలాంటి రాజకీయ వాతావరణంలో జరిగాయో అర్థమవుతుంది. మతం పేరుతో ఆ రాష్ట్రంలో జరిగిన అమానుషం కారణంగా అక్కడ ఏ పార్టీ కూడా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల కోసం డిమాండ్ చేయలేకపోయింది. కానీ ఇటీవల గుజరాత్‌లో జరిగిన ఎన్నికల్లో ప్రజాస్వామ్యంపై విశ్వాసం పెరిగే పరిస్థితి వస్తోంది. బీజేపీకి అక్కడ విజయం వరించినా కమలం నేతలు వాటిని గర్వంగా భావించే పరిస్థితి లేకుండా పోయింది. కారణం నైతికంగా అక్కడ కాంగ్రెస్ పార్టీ గెలిచిందన్న విశ్లేషణలు సాగుతున్నాయి. గుజరాత్ ఎన్నికల్లో ఐదు లక్షలకు పైగా నోటా ఓట్లు పోలు అయ్యాయి. దాదాపు 30 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వెయ్యి, ఐదు వందల ఓట్ల తేడాతో బీజేపీ అభ్యర్థుల చేతిలో ఓడిపోయారు. అంటే లౌకికత్వం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల భద్రత, ఆ వర్గాల వారి సంక్షేమంపై కాంగ్రెస్ పార్టీ మరింత విశ్వాసం పెంచివుంటే హస్తం అక్కడ అధికారం హస్తగతం చేసుకొన్న ఆశ్చర్యపోవాల్సి ఉండేది కాదు అని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికైనా దౌశంలో లౌకికవాదం మరింత బలపడేలా ఈ గుజరాత్ ఎన్నికల ఫలితాలను ప్రజాస్వామ్య వాదులు అనుకూలంగా మల్చుకోవాలి. ఈ ఎన్నికల ఫలితాలతోనైనా లౌకికవాద పార్టీలు మేలుకోవాలి. ఏ మతం అజెండాతోనైనా సరే పార్టీలు పుట్టుకొస్తే వాటిని అడ్డుకొనే ప్రయత్నం చేయాలి.

కొంత భరోసా.. కొంత నిరాశా

- ఎగుమతులు ఎత్తుగడలే విధాన ప్రమాణాలు
- జిఎస్టీతో వచ్చిన అదనపు పన్నులే ఆధారం
- పెద్ద నోట్ల రద్దుతో అంచనాలు అందుకోలేదు
- జన జీవన ప్రమాణం మెరుగు పడని వైనం
- నాలుగేళ్లుగా చేరుకోని ఆర్థిక లక్ష్యాలు





డా.డి.వి.జి.శంకరరావు,
మాజీ పార్లమెంటు సభ్యుడు,
పార్వతీపురం, విజయనగరం జిల్లా

ఈ యేడు ఆర్థిక సర్వే ఫలితాలు చూస్తే రోగితో వైద్యుడు 'ఏం ఫర్వాలేదు. అంతా సర్దుకుంటుంది' అన్న తరహాలో ఉన్నాయి. వైద్యుడి మాటలతో భరోసా కలిగినా,ఇదంతా తనకి ధైర్యం చెప్పడంలో భాగమే కదా అన్న అనుమానమూ వదలదు. ఆర్థిక సర్వే ఈ సంవత్సరం స్థూల జాతీయోత్పత్తి 6.5 శాతంగా ప్రకటించి,వచ్చే యేడు 7నుండి 7.5శాతంగా ఉండొచ్చని,తద్వారా ప్రపంచంలో త్వరితంగా ఆర్థికాభివృద్ధి సాధిస్తున్న దేశంగా తిరిగి కొనసాగగలదని ఆశాభావం వెలిబుచ్చింది.
పెరిగిన పరోక్ష పన్నులు చెల్లించేవారి సంఖ్య,ఎగుమతులు,విదేశీ పెట్టుబడులను ఆర్థిక వృద్ధికి కారణంగా చూపింది.అయితే వ్యవసాయ రంగానికి,విద్య,ఉపాధి రంగాలకు చెయ్యాల్సిన మేలు ని కూడా గుర్తుచేసింది. ఈ మధ్యనే విడుదలైన ఆక్స్ ఫామ్ సంస్థ నివేదిక ప్రకారం గత సంవత్సరం సంపదలో 73 శాతం ఒక్కరి వద్దే పోగు పడగా దేశ జనాభాలో సగం మంది కేవలం ఒక్క శాతం ఆదాయాభివృద్ధి చూడగలిగారు.లెక్కలు ఖచ్చితంగా ఇవే కాకపోవచ్చు కానీ ఆదాయం పంపిణీ సరళి ఎలా వుందో తెలియజేస్తోంది.
అమలు కూడా పరోక్ష పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరుగుదలతో ప్రసంశలు పొందింది. ఎగుమతి పనితీరు వంటి కొన్ని ఇతర ఎత్తుగడలు కూడా రాష్ట్రం యొక్క విధాన ప్రమాణాన్ని కూడా ముందుకు తెచ్చాయి. నవంబరు 2017 వరకు 1.8 మిలియన్ల పన్ను చెల్లింపుదారుల అదనంగా పన్ను చెల్లించారు పెద్దనోట్ల రద్దు మరియు జిఎస్టి వంటి సంస్కరణలు రావడం వల్ల ఇది జరిగిందన్నది అక్షర సత్యం.
2018 ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయ, సేవా రంగాల వృద్ధి వరుసగా 2.1% మరియు 8.3% దాటిపెరిగింది. ఇదే సమయంలో పారిశ్రామిక వృద్ధిరేటు 4.4% ఉండవచ్చని అంచనా కూడా ఉంది. ప్రస్తుతం ముడి చమురు సుమారు 70 డాలర్లకు చేరుకున్న నేపథ్యంలో. ఆర్థిక సర్వే విధాన విజిలెన్స్ కోసం పిలువునిచ్చింది. చమురు ధరల పెరుగుదల దేశం యొక్క వర్తకం మరియు ద్రవ్యోల్బణం మరియు ఆర్థిక వ్యవస్థలో విస్తృతస్థాయిలో ప్రభావితం అవుతుందనే వాస్తవం దీనికి కారణం.
ద్రవ్యోల్బణం ముందు, ఆర్థిక ద్రవ్యోల్బణం ఇటీవల నాలుగు సంవత్సరాల కాలంలో ద్రవ్యోల్బణంతో అక్టోబర్ 2017 వరకు ఆర్బిఐ యొక్క సురక్షిత లక్ష్యంలో 4% కంటే తక్కువగా ఉంది. ఎగుమతుల దృష్టిలో అవకాశాలు 12.1% . ఇక సర్వే ప్రకారం 2040 నాటికి దాదావుగా 4.5 ట్రిలియన్ డాలర్ల మౌలిక సదుపాయాల కోసం అవసరమైన మొత్తం పెట్టుబడులు సమకూరుతాయని తెలిపారు. 10. వ్యవసాయంపై ప్రభావంతో వాతావరణ మార్పులు కూడా వర్షపాతంలో పెరుగుదల మరియు గణనీయమైన తగ్గుదలను అధ్యయనం చేశాయి. నీరు లేని భూభాగంపై, సాగునీటి భూములు పోల్చిచూస్తే ఈ ప్రభావం రెండు రెట్లు అధికంగా ఉందని కనుగొనబడింది.
కోట్లాది పేదల జీవనాన్ని ఏమాత్రం మెరుగుపర్చలేని అభివృద్ధి ఆరోగ్యకరం కాదు.అసమానతల్ని తగ్గించేలా ప్రభుత్వం ఆలోచించాలి.అధిక జనాభా ఆధారపడిన వ్యవసాయ రంగం వివిధ కారణాలతో కుదేలై ఉండడం సర్వే గుర్తించింది కావున ఆ రంగం మెరుగుపడి,తద్వారా దేశ ఆర్థిక వృద్ధికి ఊతమిచ్చేలా చర్యలుండాలి. యువశక్తి అధికంగా ఉన్న దేశంలో విద్య,కౌశలాలు, ఉద్యోగాల సృష్టి లో ముందుండడం ద్వారానే ఫలితముంటుంది. ఈ విషయాల్లో ఎంత వెనకబడి ఉన్నామో వివిధ సర్వేలు పట్టి చూపిస్తున్నాయి. విదేశీ పెట్టుబడులు, ఎగుమతుల్లో వృద్ధి సాధించడం అన్నది మన దేశం చేసే ప్రయత్నంతో బాటు పై దేశాల విధానాలపై ఆధారపడి ఉంటాయి. కాబట్టి వాటిపై దృష్టి పెడుతూనే అధికంగా ఆధారపడడం మానేయాలి
.అలాగే మన చేతిలో లేని అంతర్జాతీయ పరిణామాలూ,ఆయిల్ ధరలూ. వాటిపై అప్పటికప్పుడు స్పందించడం తప్ప చేసేదేమీ లేదు.ఒక ఆశావహ దృక్పథంతో స్థిరమైన,సమగ్రమైన ఆర్థికాభివృద్ధి సాధించడానికి వెసులుబాటు ఉంది అన్న నమ్మకంతో ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోడానికి ఈ సర్వే దారి చూపుతుంది.అవకాశం సద్వినియోగ పర్చడం ప్రభుత్వం చేతిలో ఉంది.
మొత్తం మీద 2018–19 మధ్య 7 నుంచి 7.5 శాతం వృద్ధి అంచనాలను కలిగి,మొత్తం భారతీయ ఆర్థిక వ్యవస్థ కూడా పెరుగుతుందన్నది ఓ అంచనా. సర్వే ఫలితాలు వాస్తవ రూపం దాల్చితే . భారతదేశం మళ్లీ ప్రపంచంలోని వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండటం ఖాయం.

చరిత్రలో ఈరోజు

ఫిబ్రవరి 1

జననాలు
1929: జువ్వాడి గౌతమరావు, భాషాభిమాని, సాహితీకారుడు.
1933: వెల్చేరు నారాయణరావు, ప్రముఖ తెలుగు సాహిత్య విమర్శకుడు, పరిశోధకుడు, అనువాదకుడు మరియు పండితుడు.
1936: కరణం బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై, ప్రముఖ రచయిత
1945: బొజ్జి రాజారాం, కొంకణ్ రైల్వే మేనేజింగ్ డైరెక్టర్
1956: సుధాకర్, ప్రముఖ తెలుగు, తమిళ చలనచిత్ర నటుడు
1956: బ్రహ్మానందం, ప్రముఖ తెలుగు చలనచిత్ర హాస్యనటుడు.
1961: నాగసూరి వేణుగోపాల్, సైన్సు రచయిత, ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,
1965: అంథోనీ పీటర్ కిశోర్, సమాజసేవకులు.

జువ్వాడి గౌతమరావు

జువ్వాడి గౌతమరావు (ఫిబ్రవరి 1, 1929–2012) భాషాభిమాని, సాహితీకారుడు. కరీంనగర్ మండలం ఇరుకుళ్ళ గ్రామంలో 1929, ఫిబ్రవరి 1న జువ్వాడి గౌతమరావు జన్మించాడు. కరీంనగర్ సాహిత్య చైతన్య కేంద్రంగా భాసిల్లడంలో గౌతంరావు పాత్ర ఘనీయమైనది. వరంగల్‌లో కాళోజీ, ఆదిలాబాదులో సామల సదాశివ మాదిరిగా కరీంనగర్‌లో జువ్వాడి గౌతంరావు సాహితీ వటవృక్షంగా వేలాదిమంది సాహితీకారులకు ఆశ్రయమిచ్చాడు. ఔరంగాబాద్ జైలు గోడలను ఛేదించుకొని వచ్చిన ధైర్యశాలి. కరీంనగర్‌లో తెనుగు ఉనికిని కాపాడుతూ, అనేక కవితా గోష్ఠులలో పాల్గొంటూ నిరంతర సాహిత్య సేవ చేసిన భాషాభిమాని జువ్వాడి. ఆధునిక కాలంలో అడుగంటి పోతున్న సంప్రదాయ కవితా పరిరక్షణ కోసం పాటుపడ్డాడు.

బాలసుబ్రహ్మణ్యం పిళ్లై



భాషాప్రవీణ కరణం బాలసుబ్రహ్మణ్యం పిళ్ళై (ఫిబ్రవరి 1, 1936–జనవరి 11, 2016) ప్రముఖ రచయిత, తెలుగు పండితులు. 1936, ఫిబ్రవరి 1న చిత్తూరు జిల్లా తలువులపల్లె గ్రామంలో జన్మించారు. వారు సంస్కృతంలో రాసిన కలిచెర్ల పట్టాభిరామ సుప్రభాతం, సీతాష్టకం, పోలేరిమాతాస్తోత్రాలను నేటికీ చిత్తూరులోని పలు దేవాలయాల్లో సుప్రభాత సమయాన వేస్తారు. ఆయన తెలుగు పద్యకావ్యం విషాద మాధవికి ముందుమాట రాసిన పల్లంపాటి వెంకటసుబ్బయ్య పద్యవిద్య తెలిసిన కవి అని ప్రశంసించారు. తరువాతి పద్యకావ్యం చరిత్రకెక్కిన మారణహోమం అత్యాధునిక స్త్రీవాద భావాలతో కూడిన ఈ రెండు గ్రంథాలకూ మూల కథలు మహాభారతంలోనివి. మరో పద్యకావ్యం ఒక రాఘవరెడ్డికథ మావోయిస్టులకూ, పోలీసులకూ మధ్యన నలిగిపోయే అటవీ ప్రాంతాల ప్రజల దీనగాథ.

కల్పనా చావ్లా



కల్పనా చావ్లా (మార్చి 17, 1962 ఫిబ్రవరి 1, 2003), ఈమె ఒక ఇండియన్–అమెరికన్ వ్యోమగామి మరియు వ్యోమనౌక యంత్ర నిపుణురాలు. 2003లో స్పేష్‌షటిల్ పేలిపోవడంతో ఆమె మరణించారు. వ్యోమగాములందరూ కొండ ఎక్కుతున్నారు. 1988లో నాసాలోని రీసెర్చి సెంటర్‌లో సైంటిస్ట్‌గా చేరిన కల్పన అయిదేళ్ళకే ఎన్నో పరిశోధనలు చేసి కాలిఫోర్నియా ఓవర్ సెట్ మెథడ్స్ వైస్ ప్రెసిడెంత్ గా ఎన్నికైనారు. 1995 లో నాసా వ్యోమగామి అభ్యర్థిగా ప్రకటించింది. 15 మంది వ్యోమగాములు కలసి కల్పన అంత రిక్షంలోకి వెళ్ళేందుకు మూడేళ్ళపాటు శిక్షణ తీసుకున్నారు. 1997లో ఎస్‌టిఎస్– 87లో అంతరిక్షంపైకి వెళ్ళారు. 1997, నవంబరు 19న మిషన్ స్పెషలిస్టుగా ఆరుగురు సభ్యులుగల చోదక సిబ్బందిలో ఒకరుగా 4వ యు.ఎస్.మైక్రో గ్రావిటీ పేలోడ్ ఫ్లైట్‌లో కొలంబియా ఎస్‌టిఎస్ –87 మీద అంతరిక్షయానం చేసి సూర్యుని వెలుపలి వాతావరణాన్ని అధ్యయనం చేశారు. 2003, జనవరి 16న ఎస్‌టిఎస్–107 కొలంబియా స్పేస్‌షటిల్‌లో 16 రోజుల అంతరిక్ష పరిశోధనకు అంతరిక్షంలోకి వెళ్లడానికి నిర్ణయం జరిగింది.



రూ.1,500 కంటే చౌకకే జియో 4జీ స్మార్ట్ ఫోన్

న్యూఢిల్లీ: టెలికం రంగంలో ప్రత్యర్థులకు తన మార్కెటింగ్ వ్యూహాలతో చుక్కలు చూపిస్తున్న రిలయన్స్ జియో మరో అస్త్రాన్ని వదలనుంది. ఇప్పటికే 4జీ ఫీచర్ ఫోన్ ను విడుదల చేసి, క్యాష్ బ్యాక్ ల ద్వారా దాన్ని దాదాపుగా ఉచితంగా అందిస్తున్న జియో... చాలా చౌక ధరకే 4జీ వోల్టే స్మార్ట్ ఫోన్ ను ఎల్ వై ఎఫ్ బ్రాండ్ కింద అందించే ప్రయత్నం మొదలు పెట్టింది. తైవాన్ కు చెందిన చిప్ సెట్ తయారీ సంస్థ మీడియా టెక్ భాగస్వామ్యంతో దీన్ని సాకారం చేయాలనుకుంటోంది. టెలికం రంగంలో గతం నుంచి ఉన్న వొడాఫోన్, ఎయిర్ టెల్, ఐడియాలు రూ.1,500 స్థాయిలో 4జీ స్మార్ట్ ఫోన్ ను అందించే ఆఫర్లను ఇటీవలి కాలంలో తీసుకొచ్చాయి. అయితే, రిలయన్స్ ఇంత కంటే తక్కువ ధరకే అందించనున్నట్టు ఈ వ్యవహారంతో సంబంధమున్న వర్గాలు తెలిపాయి. లక్షలాది ఫోన్ల కోసం త్వరలోనే జియో ఆర్డర్ కూడా ఇవ్వనున్నట్టు సమాచారం. ఆండ్రాయిడ్ గో ఆపరేటింగ్ సాఫ్ట్ వేర్ ఆధారంగా ఇది పనిచేయనుంది. ప్రారంభస్థాయి ఫీచర్ ఫోన్ల కోసం గూగుల్ ఆండ్రాయిడ్ గో ప్లాట్ ఫామ్ ను ప్రవేశపెట్టింది.



బడ్జెట్‌పై సామాన్యుని ఆశలు

● పన్ను రాయితీలపైనే అన్ని ఆశలు ● ఆదాయపు పన్ను ప్రాథమిక మినహాయింపును రూ. 5 లక్షలకు పెంచాలి ● రూ.10 నుంచి రూ.20 లక్షల మధ్య ఆదాయం ఉన్నవారికి పన్ను తగ్గించాలి ● పొదుపు, పెట్టుబడుల వైపు నడిపించే ప్రోత్సాహకాలు కల్పించాలి ● పెన్షన్ స్కీమ్, ప్రావిడెంట్ ఫండ్‌లలో నగదు ఉపసంహరణపై పన్ను మినహాయించాలి



హైదరాబాద్: పెద్ద నోట్ల రద్దు పేరిట ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయానికి మద్దతు పలికిన సామాన్యులు ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ పన్నుల రూపంలో తమకు ఉపశమనం అందిస్తారని ఆశగా ఎదురు చూస్తున్నారు. నేడు పార్లమెంట్ ముందుకు రానున్న బడ్జెడ్‌లో సామాన్యులకు లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం భావిస్తే ఎటువంటి చర్యలు చేపట్టాలో ఫిక్కీ, డెలాయిట్ వంటి సంస్థలు పలు సూచనలు చేస్తున్నాయి. ఆదాయపు పన్ను ప్రాథమిక మినహాయింపు పరిధిని రూ. 5 లక్షలకు పెంచాలన్నది ప్రధాన డిమాండ్. రూ. 20 లక్షల పైబడి ఆదాయం ఉన్నవారికి 30 శాతం పన్ను విధించాలి. కానీ ప్రస్తుతం రూ.10లక్షలు పైన ఆదాయం ఉన్నవారు ఈ స్లాబ్ కిందకు వస్తున్నారు. ఈ సూచనలను ప్రభుత్వం అమలుచేస్తే పన్ను చెల్లింపుదారులు రూ.1,55,000 దాకా పొదుపు చేసుకునే అవకాశం ఉంటుంది. అది వారిని మరింత పొదుపు, పెట్టుబడుల వైపు నడిపిస్తుందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా రాబోయే బడ్జెట్ ఎలా ఉండాలని ప్రజలు భావిస్తున్నారన్నదానిపై ప్రముఖ ఆడిటింగ్ సంస్థలు సర్వే నిర్వహించగా, ఆదాయపన్ను చెల్లింపుదార్లకు ఇచ్చే మినహాయింపును రూ. 5 లక్షలకు పెంచాలని కోరుకుంటున్నారు. దీనివల్ల ప్రజల వద్ద నగదు నిల్వలు పెరిగి ఆర్థిక వ్యవస్థలో వస్తు కొనుగోళ్లకు డిమాండ్ పెరుగుతుంది. పొదుపు పెరిగి పెట్టుబడులకు ప్రోత్సాహకర వాతావరణం ఏర్పడుతుందని భావిస్తున్నారు. అలాగే ఆదాయపన్ను చట్టం 80సీ కింద ఇచ్చే మినహాయింపులను రూ. 3 లక్షలకు పెంచాలని కూడా డిమాండ్ పెరుగుతుంది. నేషనల్ పెన్షన్ స్కీం, ప్రావిడెంట్ ఫండ్ వంటి వాటి నుంచి నగదు ఉపసంహరణను పూర్తిగా పన్ను మినహాయింపు కిందకు తీసుకురావాలి. ఉద్యోగినులు తమ పిల్లలను బేబీ కేర్ సెంటర్‌లో ఉంచితే ఆ ఖర్చుకు రూ.24,000 వరకు మినహాయింపులు ఇవ్వాలి. ప్రస్తుత ఉన్న వైద్య ఖర్చుల మినహాయింపును రూ. 15,000 నుంచి రూ.50,000కు పెంచాలి. విద్యావ్యయంపై ఉన్న రూ.100 మినహాయింపును రూ.5,000 చేయాలని, హాస్టల్ ఖర్చుపై ఉన్న రూ.300 మినహాయింపును రూ. 6,000 చేయాలని కోరుతున్నారు.


ప్రస్తుతం ఇస్తున్న మినహాయింపులు వాస్తవ ధరలతో పోలిస్తే నామమాత్రమేనని డెలాయిట్ సర్వేలో పలువురు అభిప్రాయపడ్డారు. ఎల్‌టీఏ పై ఏటా మినహాయింపును ఇవ్వాలి. దీనిని విదేశీ ప్రయాణాలకు కూడా దీనిని వర్తింపజేయాలి. కాగా కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) ఆదాయపు పన్ను స్లాబులను సవరించాలని కోరుతోంది. ప్రస్తుతం ఉన్న రూ.2.50 లక్షల మినహాయింపును రూ.3లక్షలకు చేయాలని ప్రభుత్వానికి సూచించింది. అలాగే కొన్ని రకాల పన్నుల స్లాబ్ రేట్లను తగ్గించి సాధారణ పన్ను చెల్లింపుదారుడికి లబ్ధి చేకూర్చవచ్చని పలువురు వృత్తి నిపుణులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా జీఎస్‌టీ అమల్లోకి రాబోతున్న తరుణంలో ఔషధ పరిశ్రమ ఈ బడ్జెట్‌పై అనేక ఆశలు పెట్టుకుంది. సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా జీఎస్‌టీలో ఔషధాలను అన్నింటి కన్నా తక్కువ పన్ను శ్లాబ్‌లో చేర్చాలని, దిగుమతి చేసుకునే ఉత్పత్తులు, యంత్రపరికరాలపై పన్ను భారాన్ని తగ్గించాలని ఔషధ పరిశ్రమ కోరుతోంది. అలాగే ప్రత్యేక ఎగుమతి మండలాల (సెజ్‌ల)పై విధించే కనీస ప్రత్యామ్నాయ పన్నును ఈసారి ప్రభుత్వం సవరించే వీలుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుత విలువ ఆధారిత పన్ను (వ్యాట్) వ్యవస్థలో రాష్ట్రాన్ని బట్టి ఔషధాలపై వ్యాట్ 4-6 శాతం మేరకు ఉంది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో ఔషధాల ధరలు భారం కాకుండా ఉండాలంటే.. జీఎస్‌టీలో అత్యంత తక్కువ శ్లాబ్ కిందకు ఔషధాలను తీసుకురావాలని, పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ) కార్యకలాపాలకు ప్రస్తుతం కల్పిస్తున్న ప్రోత్సాహకాలు, వసూలు చేస్తున్న పన్నులపై మరింత స్పష్టమైన నిబంధనలను ప్రవేశపెట్టాలని పరిశ్రమ కోరుతోంది.

31-1-2018 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	36,630.72
గరిష్ఠం	36,150.21
కనిష్ఠం	36,621.67
ముగింపు	**35,965.02**
మార్పు (పా)	-68.71
మార్పు (శా)	-0.19

నిఫ్టీ	
ఆరంభం	11,027.70
గరిష్ఠం	11,048.17
కనిష్ఠం	11,027.70
ముగింపు	**11,027.70**
మార్పు (పా)	-21.95
మార్పు (శా)	-0.20

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,506.88	-21.72	-0.19
S&P BSE SENSEX Next 50	35,813.62	-512.23	-1.41
S&P BSE 100	11,419.07	-43.79	-0.38
S&P BSE Bharat 22 Index	3,844.23	-23.42	-0.61

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
INTELLECT	177.65	+15.25	+9.39
KSCL	515.45	+27.35	+5.60
KANSAINER	509.20	+26.55	+5.50
JAICORPLTD	181.85	+9.10	+5.27
TV18BRDCST	61.85	+3.00	+5.10

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
VAKRANGEE	365.35	-91.30	-19.99
PCJEWELLER	485.05	-35.80	-6.87
RNAVAL	46.00	-3.25	-6.60
KAJARIACER	633.70	-41.20	-6.10
HAVELLS	522.05	-31.10	-5.62

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
HAVELLS	522.05	1217.63	23364631
BPCL	491.90	108.25	2221999
VAKRANGEE	365.35	102.45	2539912
CIPLA	587.45	97.17	1642356
M&MFIN	462.90	96.46	2132093

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.4983	యూరో	79.0681
యన్	58.3600	పౌండ్	90.9169

బడ్జెట్‌పై బ్యాంకుల గంపెడాశలు

● ఆర్థిక గమనమంతా బ్యాంకుల చుట్టూనే ● పెరుగుతున్న మొండి బకాయిలు ● ఎన్నడూ చూడని సంక్షోభం ముంగిట బ్యాంకులు ● మూలధనం నిల్వలను పెంచేలా చర్యలుంటాయని భావిస్తున్న బ్యాంకులు



న్యూఢిల్లీ: దేశ ఆర్థిక రంగానికి చుక్కాని బ్యాంకింగ్ రంగం. సామాన్యుడి నుంచి సంపన్నుడి వరకు వారి నిత్య జీవిత ఆర్థిక గమనమంతా బ్యాంకింగ్ వ్యవస్థ.. అది తీసుకునే నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది. అలాంటి బ్యాంకింగ్ రంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలు, అన్నీఇన్నీ కావు. భారంగా మారిన మొండి బకాయిలు మొదలు, పెరుగుతున్న నష్టాలు.. ఇలా ఎన్నడూ చవిచూడని సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. మరి ఈ సమస్యకు కేంద్ర బడ్జెట్ ఏం పరిష్కారం చూపబోతోంది.. బడ్జెట్ నుంచి బ్యాంకింగ్ రంగం ఆశిస్తున్నదేమిటి? ప్రభుత్వం ఇవ్వాలని భావిస్తున్నదేమిటి? 2018-19 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం ప్రవేశపెడుతున్న వార్షిక బడ్జెట్.. వచ్చే ఏడాది జరిగే సాధారణ ఎన్నికలకు ముందు వస్తోన్న పూర్తిస్థాయి బడ్జెట్ కావడంతో అన్నివర్గాలలో ఉన్నట్లే బ్యాంకింగ్ రంగంలో సర్వత్రా ఆసక్తి నెలకొంది. సాధారణ ప్రజలు, పారిశ్రామిక, వ్యాపార వర్గాలు చివరి బడ్జెట్ ద్వారా తమకు కలిగే మేలుపై లెక్కలు వేస్తుండగా.. దేశ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయ వంటి బ్యాంకింగ్ రంగం కూడా ఈ బడ్జెట్‌పై గంపెండాశలు పెట్టుకుంది. ప్రధానంగా మోయలేని భారంగా మారిన మొండిబకాయిలతో కుదేలైన తమను ఈ బడ్జెట్ తీరానికి చేరుస్తుందని ప్రభుత్వ రంగ బ్యాంకులు ఎంతో ఆశతో ఉన్నాయి.

దీర్ఘకాల మూలధన లాభాలపై పన్ను!

న్యూఢిల్లీ: జీడీపీ వృద్ధిరేటును పరుగులు పెట్టించాలంటే పెట్టుబడులే ఇంధనమని ప్రభుత్వం గ్రహించింది. ఇప్పటికే ఎఫ్‌డీఐలపై ఉన్న పలు నిబంధనలను సడలించింది. విదేశీ పెట్టుబడులతో పాటు దేశీయ పెట్టుబడులను పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం బడ్జెట్ - 2018కి రూపు ఇచ్చి ఉంటుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు తమ పొదుపునకు, స్టాక్ మార్కెట్‌ను వేదికగా చేసుకునేలా కొన్ని సంస్కరణలు రావొచ్చని ఆశిస్తున్నారు. లిస్టెడ్ కంపెనీల్లో ఏడాది దాటిన పెట్టుబడులను దీర్ఘకాలిక పెట్టుబడులుగా భావిస్తారు. దీర్ఘకాలిక పెట్టబడుల విక్రయంపై వచ్చే లాభాలపై (లాంగ్‌టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ - ఎల్‌టీసీజీ) 20శాతం, సర్‌ఛార్జి, విద్యా సెస్ చెల్లించాలి.

స్వల్పకాలిక పెట్టబడుల విక్రయంపై వచ్చే లాభాల్లో (షార్ట్‌టర్మ్ క్యాపిటల్ గెయిన్స్) 15 శాతం పన్ను, సర్‌ఛార్జి, విద్యా సెస్ విధిస్తారు. అయితే బంగారం, బాండ్స్ కొనుగోలు చేసిన మూడేళ్లలోపు వాటిని విక్రయిస్తే స్వల్పకాలిక పెట్టుబడులుగా భావించి పన్ను విధిస్తారు. లిస్టెడ్ కంపెనీల వాటాలపై లాంగ్‌టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ పన్నును 2005లో తొలగించారు. అప్పట్నుంచి కేవలం స్వల్పకాలిక పెట్టుబడుల విక్రయంపై పన్ను విధించడం మాత్రమే అమల్లో ఉంది. లాంగ్‌టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ ట్యాక్స్‌ని మళ్లీ విధించాలనే డిమాండ్ తెరమీదికొచ్చింది.

దీంతోపాటు ఫండ్స్‌కు జీఎస్టీ వర్తింపుపై కూడా స్పష్టతను ఇవ్వవచ్చని భావిస్తున్నారు. ఎఫ్‌డీఐలతో పోటీగా ఫండ్ హౌస్‌లు మార్కెట్‌లో పెట్టుబడులు పెడుతుంటాయి. దీనిపై ఆర్థికశాఖ ఇప్పటికే అనధికారికంగా సమావేశమైంది. దీనిలో పాల్గొన్న పారిశ్రామిక వర్గాలు కూడా ప్రభుత్వ ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించాయి. బడ్జెట్‌లో ప్రభుత్వం ఈ అంశంపై ప్రకటన చేస్తే కానీ ఎల్‌టీసీజీపై, ఈ సందేహాలపై స్పష్టత రాదు.


ఎల్‌టీసీజీని మళ్లీ ప్రవేశ పెట్టకుండా... ఎస్టీసీజీ పరిధిని ఏడాది నుంచి మూడేళ్లకు పెంచితే? దీనికి సంబంధించీ కొంత సమాచారం వెల్లడైంది. ఇదే జరిగితే ప్రభుత్వం రూ.500 కోట్ల మేరకు ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని బీఎస్ఈ తెలియజేసింది. స్టాక్ బ్రోకర్లు మాత్రం ఎల్‌టీసీజీని మళ్లీ ప్రవేశపెడితే మా అభ్యర్థనని పరిశీలించమని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఎల్‌టీసీజీని మళ్లీ తీసుకొస్తే... షేర్ల కొనుగోలు, అమ్మకం సమయంలో విధించే ఎస్‌టీటీ (సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్స్)ని తొలగించాలని కోరుతున్నారు.

డేటా భద్రతే అతిపెద్ద సమస్య



హైదరాబాద్: డాటా భద్రత నియంత్రణ పట్ల 60 శాతం మంది భారతీయులకు పెద్దగా అవగాహన లేదని, 46 శాతం మంది సైబర్ నేరాలు మరియు అంతర్గత భద్రతల పట్ల ఆందోళన చెందుతున్నారని ఈవై ఇండియా నివేదిక వెల్లడించింది. డిజిటల్‌గా రూపాంతరం చెందేందుకు కార్పోరేట్లు ప్రయత్నిస్తున్న ఈ సమయంలో నూతన ప్రమాదాలు ఎదురవుతున్నాయి. గత రెండు సంవత్సరాలుగా పెను డేటా భద్రత రెండో అతిపెద్ద సవాలైందని ఈవై యొక్క గ్లోబల్ ఫోరెన్సిక్ డాటా ఎనలిటిక్స్ సర్వే 2018 తెలిపింది. భారతీయ అధ్యయనంలో కనుగొన్న అంశాల ప్రకారం 71 శాతం మంది సమర్థవంతంగా ఎఫ్‌డీఏను డాటా భద్రత మరియు ప్రైవసీ పరంగా ఉపయోగించుకున్నారు. మరో 53 శాతం మంది ఎఫ్‌డీఏ ప్రయోజనాలపట్ల మేనేజ్‌మెంట్ అవగాహన మెరుగుపరుచుకోవాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. నియంత్రణ మార్పుల విధానం వేగంగా కొనసాగుతుండటంతో పాటుగా డాటా భద్రత , డాటా ప్రైవసీ చట్టాలు అయినటువంటి జీడీపీఆర్ వంటివి పరిచయం కావడం చేత అంతర్జాతీయంగా సంస్థలకు అతి ప్రధానమైన సవాళ్లు ఎదురవుతున్నాయని సంస్థ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ అండ్ డిస్ప్యూట్ సర్వీసెస్ లీడర్ ఆండ్ర గోర్డాన్ వెల్లడించారు.

ఆడి కుటుంబంలో కృతి సనన్



హైదరాబాద్: లగ్జరీ కార్ బ్రాండ్ ఆడీ కుటుంబంలో హీరోయిన్ కృతి సనన్ వచ్చి చేరింది. ఆమె ఆడీ క్యూ7 45 టీడీఐ కారును కొనుగోలు చేసింది. ఈ కారును ఆడీ ఇండియా హెడ్ రాహిల్ అన్సారీ ఆమెకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లగ్జరీ ఎస్‌యూవీ విభాగంలో ఇప్పటికే పలువురు బాలీవుడ్ సెలబ్రిటీలు, ప్రముఖులు తమ కస్టమర్లుగా మారారని తెలిపారు. కృతి మాట్లాడుతూ, ఈ కారు తనకెంతో నచ్చిందని, చాలా సౌకర్యవంతంగా ఉందని, సులువుగా డ్రైవింగ్ చేయగలిగానని అంది.

ఆరెంజ్ కలర్ పాస్‌పోర్టు విషయంలో వెనక్కి తగ్గిన మోడీ ప్రభుత్వం

న్యూఢిల్లీ: ఆరెంజ్ కలర్ పాస్‌పోర్టు విషయంలో కేంద్రం యూటర్న్ తీసుకుంది. ఇమిగ్రేషన్ చెక్ రిక్వైర్డ్ (ఈసీఆర్) కావాలనుకునే వారికి ఆరెంజ్ రంగులో ఉండే పాస్‌పోర్టు జారీ చేయాలని మోదీ ప్రభుత్వం భావించింది. అయితే, ఈ విషయంలో ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తడంతో వెనక్కి తగ్గింది. ఫలితంగా ప్రస్తుతం ఉన్న నీలిరంగు పాస్‌పోర్టునే కొనసాగించాలని కేంద్రం నిర్ణయానికి వచ్చింది. అలాగే పాస్‌పోర్టు చివరి పేజీలోని పేరు, వ్యక్తిగత వివరాలు అలానే ఉండనున్నాయి. వీటిని అడ్రస్ ప్రూఫ్‌గా ఉపయోగించుకోవచ్చు. పాస్‌పోర్టు చివరి పేజీలో ఉండే చిరునామా, ఇతర వివరాలను తొలగించాలంటూ భారత విదేశాంగ శాఖ ఇటీవల నిర్ణయించింది. ఇమిగ్రేషన్ చెక్ కావాలనుకునే వారికి ఆరెంజ్ రంగు అట్టతో ఉండే పాస్‌పోర్టు జారీ చేయాలని యోచించింది. ఇమిగ్రేషన్ చెక్ అవసరం లేని వారికి మాత్రం ప్రస్తుతం ఉన్న నీలిరంగు పాస్‌పోర్టునే కొనసాగించాలని నిర్ణయించింది. ఆరెంజ్ రంగు పాస్‌పోర్టు విధానాన్ని కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబట్టింది. పాస్‌పోర్టు రంగు మార్చడం ద్వారా బీజేపీ వివక్షకు తెరలేపిందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఫైరయ్యారు. విదేశాలకు వెళ్లే కార్మికులను రెండో తరగతి ప్రయాణికుల్లా చూస్తున్నారని విమర్శించారు. ఆరెంజ్ కలర్ పాస్‌పోర్టులపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది.

సంపన్న దేశాల జాబితాలో భారత్‌కు స్థానం



న్యూఢిల్లీ: సంపన్న దేశాల జాబితాలో భారత్ కు స్థానం దక్కింది. ప్రతి దేశం లేదా నగరంలో నివసిస్తున్న వ్యక్తుల ప్రైవేటు ఆస్తులు (నగదు, ఈక్విటీ, వ్యాపారం...) పరిగణనలోకి తీసుకుని రూపొందించిన నివేదికలో భారత్ ఆరో స్థానం దక్కించుకున్నట్టు న్యూ వరల్డ్ వెల్త్ వెల్లడించింది. ఈ మేరకు ఓ నివేదికను విడుదల చేశారు. 8,230 బిలియన్ డాలర్ల సంపదతో భారత్ కు ఈ స్థానం దక్కింది. ఈ నివేదిక ప్రకారం 2017లో అమెరికా 64,584 బిలియన్ డాలర్లతో ఉండగా, ఆ తర్వాతి స్థానాల్లో వరుసగా చైనా 24,803 బిలియన్ డాలర్లు, జపాన్ 19,522 బిలియన్ డాలర్లు, బ్రిటన్ 9,919 బిలియన్ డాలర్లు, జర్మనీ 9,660 బిలియన్ డాలర్లు, భారత్ 8,230 బిలియన్ డాలర్లు, ఫ్రాన్స్ 6,649 బిలియన్ డాలర్లు, కెనడా 6,393 బిలియన్ డాలర్లు, ఆస్ట్రేలియా 6,142 బిలియన్ డాలర్లు, ఇటలీ 4,276 బిలియన్ డాలర్ల సంపదతో ఉన్నాయి. కాగా, 2016లో మన దేశ సంపద 6,584 బిలియన్ డాలర్లు కాగా, ఈ ఏడాది 25 శాతం వృద్ధిని నమోదు చేసుకుని 8,230 బిలియన్ డాలర్లుగా ఉంది.

నష్టాల బాటలోనే దేశీయ మార్కెట్లు



ముంబై: బడ్జెట్‌కు ముందురోజు దేశీయ మార్కెట్లు నష్టాల్లో కొనసాగాయి. లాభాల స్వీకరణపై మదుపర్లు దృష్టి సారించడంతో ఆద్యంతం నష్టాల్లోనే కొనసాగాయి. ఒకానొక సందర్భంలో కోలుకున్నట్లు కనిపించినా.. అనూహ్యంగా 150 పాయింట్లకు పైగా పడిపోయాయి. 124 పాయింట్ల నష్టంతో ట్రేడింగ్ ఆరంభించిన సెన్సెక్స్.. ఆ తర్వాత కొద్దిగా కోలుకున్నప్పటికీ నష్టాలనే చవిచూసింది. ఆద్యంతం ఒత్తిడికి గురైన సూచీలు చివరకు 68.71 పాయింట్లు నష్టపోయి 35,965.02 వద్ద ముగిసింది. మరోవైపు నిఫ్టీ కూడా 22 పాయింట్ల నష్టంతో 11,027.70 వద్ద స్థిరపడింది. డాలర్తో రూపాయి మారకం విలువ 63.66 వద్ద కొనసాగుతోంది. ఎన్ఎస్ఈలో ఇన్ఫ్రాటెల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, టెక్ మహీంద్రా, రిలయన్స్, టాటామోటార్స్ షేర్లు లాభపడగా.. డా.రెడ్డీస్, టాటాస్టీల్, సిప్లా షేర్లు నష్టపోయాయి.

అనారోగ్యం దరిజేరనీయని కొత్తరకం బియ్యం

'క్లైమేట్ స్మార్ట్ రైస్'

న్యూఢిల్లీ: అనారోగ్యం దరిజేరనీయని వరి వంగడాలను అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఐఆర్‌ఆర్ఐ) అభివృద్ధి చేసింది. ఏడు రకాల అటవీ వరి వంగడాల జన్యువుల ద్వారా కొత్త రకపు వరి విత్తనాలు అభివృాఎద్ధి చేసినట్టు ఐఆర్‌ఆర్ఐ తెలిపింది. ఈ వంగడాల ద్వారా పండిన పంటను ఆహారంగా స్వీకరించడం ద్వారా ఆరోగ్యకర జీవనం సాధ్యమవుతుందని వారు తెలిపారు. ఈ వరి వంగడాలను క్లైమేట్ స్మార్ట్ రైస్ గా పేర్కొనవచ్చని తెలిపింది. భూమిపై సంభవించే వాతావరణ మార్పులను తట్టుకుని అధిక ఉత్పత్తినిస్తాయని శాస్త్రవేత్తలు తెలిపారు. వివిధ రకాల జీవ, నిర్జీవ సంబంధిత వ్యాధులను ఇవి సమర్థవంతంగా నిరోధిస్తాయని వారు తెలిపారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు నేచుర్ జెనెటిక్స్ అనే జర్నల్ లో ప్రచురితమయ్యాయి.

ఆటో ఎక్స్‌పోలో హ్యుందాయ్ ఆవిష్కరణలు



న్యూఢిల్లీ: ఇండియాలోని అత్యధిక కార్లను విక్రయిస్తున్న రెండో అతిపెద్ద సంస్థ హ్యుందాయ్, ఆటో ఎక్స్‌పో 2018లో వినూత్న ఆవిష్కరణలను పరిచయం చేయనుంది. ప్రస్తుతం 20వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్న సంస్థ ఈ ప్రదర్శనలో హ్యుందాయ్ అనుభూతిని అందరికీ పంచేలా 15 రకాల ప్రొడక్టులను 9 జోన్‌లలో ఏర్పాటు చేయనుందని సంస్థ భారత ఎండీ వైకే కూ వెల్లడించారు. ఎకో ఫ్రెండ్లీ జోన్, మొబిలిటీ జోన్, రోబోటిక్స్ జోన్, కోనా జోన్, అవార్డ్ జోన్, స్పోర్ట్స్ జోన్, కిడ్స్ జోన్, రోడ్ సేఫ్టీ జోన్, జైహో జోన్‌లు ఇందులో ఉంటాయని తెలిపారు.

సమోసాకు అత్యంత ఆదరణ



హైదరాబాద్: అత్యధిక మంది భారతీయులు ఎంతో ఇష్టంగా తినే సమోసా, 2018 సంవత్సరానికి గాను అధిక ఆధరణ గల వంటకంగా ఖ్యాతి గడిచింది. ఉబెర్ ఈట్స్ ఇండియా ఫుడ్ కాస్ట్‌లో ఢిల్లీ, బెంగళూరులతో పాటు మెల్‌బోర్న్ వంటి నగరాలు కూడా సమోసాను ఇష్టపడుతున్నాయని వెల్లడైంది. ఇదే సమయంలో బటర్ చికెన్ వంటకం ఇండియాను వరల్డ్ ఫుడ్ మ్యాప్‌లో నిలిపిందని ఉబెర్ ఈట్స్ వెల్లడించింది. బటర్ చికెన్ ఎన్నో దేశాల్లో అందుబాటులో ఉందని, వీటితో పాటు కొబ్బరి, కాలీఫ్లవర్, బ్రన్ రైస్, పన్నీర్ వంటివి అధికాదరణ ఉన్న భారత ఇన్‌గ్రీడియంట్స్‌లో ఉన్నాయని తెలిపింది.

తక్కువ ధరలకే విమానం టికెట్: ఎయిర్ ఆసియా



వైజాగ్; ఇండియాలోని వివిధ ప్రాంతాజీలతో పాటు ఆసియా, ఆస్ట్రేలియాల్లోని నగరాలకు ప్రయాణించే వారు ఫిబ్రవరి 4లోపు టికెట్లు బుక్ చేసుకుని, ఆగస్టు 1 నుంచి, వచ్చే సంవత్సరం జనవరి 31 వరకూ ప్రయాణించేందుకు తక్కువ ధరలకు టికెట్లు అందించనున్నట్టు ఎయిజుర్ ఆసియా తెలిపింది. బెంగళూరు, రాంచి, జైపూర్, భువనేశ్వర్, వైజాగ్, గోవా, కొచ్చి, హైదరాబాద్, పుణె, గౌహతి, చెన్నై, కోల్‌కతా నగరాల మధ్య రూ. 899కి ఒక వైపు ప్రయాణానికి టికెట్లు అందించనున్నట్టు తెలిపింది. ఇక బ్యాంకాక్, కౌలాలంపూర్, బాలీ, పుకెట్, సిడ్నీ, మెల్‌బోర్న, సింగపూర్ ప్రాంతాలకు రూ. 2,699కి టికెట్ అందిస్తామని వెల్లడించింది.

టయోటా కిర్లోస్కర్‌లో సంస్థాగత మార్పులు



బెంగళూరు: ఈ సంవత్సరం తమ కంపెనీలో సంస్థాగత మార్పులు చేపట్టనున్నట్టు టీకేఏపీ (టయోటా కిర్లోస్కర్ ఆటో పార్ట్స్) వెల్లడించింది. ఇందులో భాగంగా రెండు రోజుల క్రితం మేనేజింగ్ డైరెక్టర్ గా కేజీ మోహన్ కుమార్ ను నియమించామని సంస్థ వైస్ ఛైర్మన్ విక్రమ్ ఎస్ కిర్లోస్కర్ తెలిపారు. ఆ స్థానంలో ఉన్న టెకెయూచిని సీనియర్ ఎగ్జిక్యూటివ్ ధ్వయిజర్‌గా,, హోల్ టైమ్ డైరెక్టర్‌గా నియఎమించామని అన్నారు. సీనియర్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేఎన్ ప్రసాద్ ను సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా నియఎమించినట్టు పేర్కొన్నారు.

భారత మార్కెట్లో ఫోర్డ్ ఫ్రీస్టయిల్




హైదరాబాద్: కాంపాక్ట్ యుటిలిటీ విభాగంలో భారత మార్కెట్ కు ఫోర్డ్ ఫ్రీస్టయిల్‌ను అందించనున్నట్టు ఫోర్డ్ ఇండియా పేర్కొంది. ఎస్‌యూవీ తరహా సౌకర్యాలతో పాటు కస్టమర్ల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ ఆధారంగా చేసిన మార్పులను ఈ కారులో చూడవచ్చని సంస్థ భారత ప్రెసిడెంట్ అనురాగ్ మెహరోత్రా ఓ ప్రకటనలో వెల్లడించారు. ఎస్‌యూవీ తరహా వాహనాలకు భారత్‌లో డిమాండ్ పెరుగుతోందని, అందుకు తగ్గట్టుగా విస్తరణ, అభివృద్ధి ప్రణాళికలను అమలు చేయనున్నామని ఆయ్జన పేర్కొన్నారు.

నేటి బడ్జెట్ విషయాలు హిందీలో వెల్లడించనున్న ఆర్థిక మంత్రి


న్యూఢిల్లీ : ఇప్పటి వరకు బడ్జెట్‌ను ఇంగ్లిష్ భాషలో ప్రవేశపెట్టేవారు. దీనితో గ్రామీణులు, వ్యవసాయదారులకు దీన్ని అర్థం చేసుకోవడం కొంత ఇబ్బందిగా ఉండేది.

దీనిని అధిగమించడానికి బీజేపీ ప్రభుత్వం ఓ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టబోతోంది. గురువారం ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ హిందీలో చదవనున్నారు. దీంతో హిందీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన తొలి ఆర్థిక శాఖ మంత్రిగా అరుణ్ జైట్లీ నిలవనున్నారు. గురువారం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌కు మరికొన్ని ప్రత్యేకతలు కూడా ఉన్నాయి.

సార్వత్రిక ఎన్నికలకు ముందు బీజేపీ ప్రభుత్వ చివరి పూర్తి స్థాయి బడ్జెట్ ఇదే. అలాగే వస్తు, సేవల పన్ను అమలులోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టనున్న తొలి బడ్జెట్‌గా కూడా ఇది నిలవనున్నది. 2019లో కూడా అధికారంలోకి రావాలనుకుంటున్న భారతీయ జనతా పార్టీకి ఈ బడ్జెట్ ఎంతో కీలకమైంది. ఇప్పటికే ప్రభుత్వం బడ్జెట్‌కు కావాల్సిన సన్నాహాలు పూర్తి చేసింది.



పురపాలక ఉపాధ్యాయులకు పదోన్నతులు



అమరావతి, సూర్య బ్యూరో : పురపాలక ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేశారని పురపాలక ఉపాధ్యాయుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ తెలిపారు. పదోన్నతుల జాబితా రూపకల్పనలో ఎదురువుతున్న సందేహాలకు పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి కరికాలవలవన్ స్పష్టత ఇచ్చారని తెలిపారు. పుర, నగరపాలక సంస్థల్లో కొత్త రోస్టరును అనుసరించాలని, విశాఖ, విజయవాడల్లో పాతరోస్టర్‌ను అనుసరించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు వెల్లడించారు.

ఆదర్శ పాఠశాలలకు నిధులకు అంగీకారం: ఎంఎస్‌పీటీఏ

బడ్జెట్‌లో ఆదర్శ పాఠశాలలకు నిధులు కేటాయించేందుకు ప్రభుత్వం అంగీకరించినట్లు, దీనిపై ప్రభుత్వానికి నివేదిస్తామని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ తెలిపినట్లు ఆదర్శ పాఠశాలల ప్రోగెసివ్ టీచర్స్ అసోసియేషన్(ఎంఎస్‌పీటీఏ) రాష్ట్ర గౌరవ సలహాదారు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.

రూ.2వేల కోట్ల రుణానికి ఏపీఐఐసీకి అనుమతి...

పరిశ్రమల విధానానికి అనుగుణంగా ప్రోత్సాహకాలు చెల్లించేందుకు ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనా సంస్థ(ఏపీఐఐసీ) బ్యాంకుల నుంచి రూ.2వేల కోట్ల రుణం తీసుకోనుంది. ఈ మేరకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

12 మందిపై విచారణకు ఆదేశం...

స్త్రీ, శిశు సంక్షేమశాఖలో అభియోగాలు ఎదుర్కొంటున్న పన్నెండు మంది అధికారుల, ఉద్యోగుల, విశ్రాంత అధికారుల పాత్రపై విచారణకు ఆదేశిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వీరిపై వివిధ సందర్భాల్లో వచ్చిన అభియోగాలపై విచారణ కోసం కె.సహదేవరెడ్డిని కమిషనర్ ఆఫ్ ఎంక్వయిరీగా నియమించారు.

వ్యాయామంతో సురక్షితమైన ప్రసవం

హైదరాబాద్, సూర్య బ్యూరో : బిడ్డ ఆరోగ్యం తల్లి గర్భంలోనే మొదలవుతుంది. దీనిపై తల్లి ఆరోగ్యస్థితి ప్రధానంగా ప్రభావం చూపిస్తుంది. ఆరోగ్యంగా ఉన్న గర్భవతి ఖచ్చింతగా ఆరోగ్యంగా ఉండే బిడ్డకు జన్మనివ్వగలుగుతుంది. అందువల్ల ఆమె వ్యాయామం చేయటం ఆరోగ్యకరమైన బిడ్డను పొందేదిశలో మొదటి అడుగు అవుతుంది.వ్యాయామం ప్రయోజనాలు ఎన్నెన్నో. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తుండటం గర్భవతులతోసహా అందరికీ ఆరోగ్యాన్ని అందించగల అలవాటు. గర్బవతులకు సంబంధించి ఇది మరింత ప్రయోజనకరం, తల్లీ,బిడ్డలు ఇద్దరికీ ఎంతగానో ఆరోగ్యకరం. ఆంటే నాటల్ (గర్భస్థసమయంలో చేసే) వ్యాయామాలు గర్భవతుల శరీర ఆకృతిని కాపాడుతుంది. ఆ సమయంలో కలిగే, వీపు నొప్పి, వాపులు, అలసట వంటి పలు అసౌకర్యాలను అధిగమించేట్లు చేస్తుంది. కండరాలను ధృఢపరుస్తుంది. మొత్తంమీద శరీరంపైన సానుకూల ఫలితాలను చూపిస్తుంది. ఇవన్నీ ఆ మహిళ శరీరాన్ని సహజమైన ప్రసవానికి సిద్ధం చేస్తుంది. గర్భవతులు, వారికి పుట్టబోయే బిడ్డల సంపూర్ణ ఆరోగ్యానికి ఆధారం కాగల ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ ఆంటేనాటల్ ఎక్సర్ సైజ్ సెషన్స్ నిర్వహించటానికి పూనుకుంది. సురక్షితమైన, ఆరోగ్యకరమైన,సహజ ప్రసవాలను ప్రోత్సహించే లక్ష్యంతో పూర్తిగా ఉచితంగా అందించే ఈ సేవలను సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్స్‌లో నిర్వహిస్తున్నారు. ఈ విధంగా గర్భవతుల కోసం ప్రత్యేక ఆంటేనాటల్ వ్యాయామ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయటం మాకు సంతోషంగా ఉంది. యశోద హాస్పిటల్స్ సికిందరాబాద్ శాఖలో ఉన్న విమెన్ వెల్నెస్ సెంటర్‌లో ఈ సెషన్స్ నిర్వహిస్తున్నారు. ఈ సెంటర్లో వ్యాయామం, యోగా అత్యాధునిక సౌకర్యాలు, వ్యాయామ పరికరాలు ఉన్నాయి. ఇందులో ఆంటేనాటల్ ఎక్సర్ సైజ్ సెషన్సుకు హాజరయ్యే గర్భవతులకు సలహాలు, సూచనలు ఇస్తూ మార్గదర్శనం చేయటానికి విశేష అనుభవం గల మా గైనకాలజిస్టులు, అంతర్జాతీయ సంస్థల్లో శిక్షణ పొందివచ్చిన మా ఫిజియోథెరపిస్టులు, డైటీషియన్, ఛైల్డ్ బర్త్ ఎడ్యుకేటర్లు అందుబాటులో ఉంటారు. అని యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్‌కు చెందిన ఫెర్టిలిటీ రీసర్చ్ ఇనిస్టిట్యూట్ లోని సీనియర్ గైనకాలజిస్ట్ చెప్పారు. మూడో నెల మొదలుకుని తొమ్మిదో నెలల వరకూ గర్భంతో ఉన్న మహిళలు ఈ కార్యక్రమానికి హాజరు కావచ్చు. వివరాలకు 8374311788 ఫోన్ చేయాలని సూచించారు.

ఆంటేనాటల్ వ్యాయామం వల్ల ప్రయోజనాలు...

గర్భవతులుగా ఉన్నప్పుడు చేసే శారీరక శ్రమ(వ్యాయామం, యోగా) చాలా మంది మహిళలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని వెల్లడి అయ్యింది. నాలుగేళ్ల క్రితం 3359 మంది గర్భవతులతో జరిగిన ఓ పరిశోధనాత్మక అధ్యయనంలో క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం వల్ల సిజేరియన్ ప్రసవాలు జరిగే ప్రమాదం చాలావరకు తగ్గిపోయినట్లు తేలింది. అన్నిరకాల వ్యాయామాలూ చేయవచ్చు.

మొదటి పేజీ తరువాయి

గద్దెపై సారక్క

మేడారం జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ముంబై తదితర రాష్ట్రాల నుంచి భారీ ఎత్తున భక్తులు తరలివస్తారు. మూడు రోజులపాటు జరిగే జనజాతరకు తెలంగాణా రాష్ట్రంలోని అన్ని దారులు మేడారం వైపు వెళ్తున్నాయి.

సబ్బండ వర్గాల సంబరం

ఎన్నో ఏళ్ల నుంచి జరుగుతున్నా... 1940 వరకు సమ్మక్క, సారలమ్మ జాతరను చిలుకల గుట్టపై గిరిజనులు మాత్రమే జరిపే వారని చెబుతారు. తర్వాత క్రమంగా గిరిజనేతరులు, సబ్బండ వర్గాల ప్రజలూ వన దేవతలను ఆరాధిస్తున్నారు. వీరి మహిమలు ఏర్లు, ఊర్లూ దాటి ఎల్లలు లేకుండా వ్యాపించడంతో మారుమూల గద్దెలను దర్శించుకోవడానికి భక్తులు రాష్ట్రాలు, దేశాలు దాటి తండోపతండాలుగా వస్తున్నారు. ఒకప్పుడు అయిదేళ్లకోసారి జరిపేవారట, తర్వాత మూడేళ్లకోసారి, ప్రస్తుతం రెండు సంవత్సరాలకోమారు జరుపుతున్నారు. 1996లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీన్ని రాష్ట్ర పండుగగా ప్రకటించింది. ఇప్పుడు జాతీయ ఉత్సవంగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతోంది. అలహాబాద్‌లో జరిగే కుంభమేళా తర్వాత అత్యంత పెద్ద జాతరగా విరాజిల్లుతున్న ఈ జాతరకు భక్తులు తరలివస్తున్నారు.

ప్రత్యేకతలెన్నో!

ఈ సారి మేడారంలో అనేక ప్రత్యేకతలున్నాయి. ఇది గిరిజనుల ప్రాంతం కావడంతో ప్రభుత్వం రూ. కోటికిపైగా వెచ్చించి ఇక్కడో గిరిజన మ్యూజియాన్నే నిర్మించింది. పర్యాటక శాఖ హరిత హోటల్‌ను కట్టింది. ఒకప్పుడు జాతర జరిగే నాలుగు రోజుల సమయంలోనే భక్తులు ఎడ్లబండ్లు, కాలినడకపై పిల్లా పాపలతో వచ్చేవారు. ఇప్పుడు జాతర నెలరోజుల ముందు నుంచే మొదలవుతోంది. నిత్యం లక్షలాది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో, సొంత వాహనాల్లో తరలివస్తూ తరిస్తున్నారు.

మేడారంలో భారీగా ట్రాఫిక్... బాలింత మృతి

మేడారం ట్రాఫిక్‌లో చిక్కుకుని ఓ బాలింత మృతి చెందడం కలకలం రేపుతోంది. గర్భిణి అయిన కళాబాయి రెండు రోజుల క్రితం కుటుంబంతో కలిసి జాతరకు వచ్చింది. ఈ క్రమంలో కళాబాయికి నొప్పులు రావడంతో వెంటనే ఏటూరు నాగారం ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అయితే కళాబాయికి అధిక రక్తస్రావం అవడంతో వెంటనే ములుగు ఆస్పత్రికి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. కాగా కళాబాయిని తీసుకెళ్తున్న అంబులెన్స్ మేడారం ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. అధిక రక్తస్రావంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిన కళాబాయి సరైన సమయానికి వైద్యం అందకపోవడంతో మృతి చెందింది.



రోడ్డుప్రమాదంలో మేడారం భక్తులు మృతి...

జయశంకర్ జిల్లా తాడ్వాయి సమీపంలో విషాదం చోటుచేసుకుంది. మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి వెళుతున్న భద్రాద్రి కొత్తగూడం జిల్లా అశ్వాపురం మండలం చెవిటిగూడెంకు చెందిన ఇద్దరు భక్తులు బుధవారం రోడ్డుప్రమాదంలో మృూఎతిచెందారు. తాడ్వాయి ఎస్సై కరుణాకర్‌రావు కథనం ప్రకారం.. ఆటో డ్రైవర్ పి.అంజయ్య(50) తన కుమారుడు నవీన్(23)లు ఆటోలో జాతరకు బయల్దేరి వెళుతుండగా తాడ్వాయి-పస్ర మధ్యలో జాతీయ రహదారిపై ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అంజయ్య, నవీన్ అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ప్రమాదంలో మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

దోచేస్తున్న చంద్రబాబు

వీడేలా కనిపించడం లేదని పేర్కొన్నారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా వై.ఎస్.జగన్ బుధవారం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు బస్టాండ్ సెంటర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ సభలో వైఎస్ జగన్ మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణం ఏ స్థాయిలో ఉందంటే మొట్టమొదటిసారి గణతంత్ర దినోత్సవం నాడు ముఖ్యమంత్రి జెండావందనంలో కనిపించలేదని, ఎక్కడికో వెళ్లారని విమర్శించారు. "రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణం ఏ స్థాయిలో ఉందంటే సాక్షాత్తూ ముఖ్యమంత్రి అక్రమ నివాసంలో నివసిస్తూ ఉండగా ఆ అక్రమ నివాసంలోనే సీఎం భార్య జెండావందనం చేస్తున్నారు. ముఖ్యమంత్రి విదేశాలకు వెళితే ఆయన బావమరిది సీఎం కుర్చీలో కూర్చున్నారు. పూజారులు పూజలు చేయాల్సిన దుర్గమ్మ గుడిలో తాంత్రికులు, మాంత్రికులు పూజలు చేస్తున్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను నిస్సిగ్గుగా రూ. 20, రూ.30 కోట్లు ఎరవేసి అధికార పార్టీలో చేర్చుకుంటున్నారు. వారితో రాజీనామా చేయించడానికి బదులు, సిగ్గు లేకుండా మంత్రి పదవులు ఇస్తున్నారు. రాజ్యాంగాన్ని కాపాడాల్సిన వాళ్లే రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారు. రాష్ట్రపతి రాష్ట్రానికి వస్తే, అక్రమ బోటులో, లైసెన్స్‌లేని బోటులో సిగ్గులేకుండా తిప్పారు. పుష్కరాల సమయంలో తన షూటింగ్ కోసం ముఖ్యమంత్రి అక్షరాల 29మంది ప్రాణాలు బలితీసుకున్నారు." అని ధ్వజమెత్తారు.

రాష్ట్రం ప్రయోజనాలను తాకట్టు పెట్టారు..

రాష్ట్రానికి పట్టిన చంద్రగ్రహణం ఏ స్థాయిలో ఉందంటే ఓటుకు కోట్లు ఇస్తూ పక్క రాష్ట్రంలో ఎమ్మెల్యేలను కొనుగోలు చేస్తూ, ముఖ్యమంత్రి




అడ్డంగా ఆడియో, వీడియో టేపులతో దొరికిపోయారు. నల్లధనం ఇస్తూ ఎవరైనా పట్టుబడితే ఉద్యోగంలోంచి పీకేస్తారు. కానీ సాక్షాత్తూ సీఎం దొరికిపోయినా ఆయన ఇంకా పదవిలో కొనసాగుతూనే ఉన్నారు. అది మన రాష్ట్రంలోనే జరుగుతోంది. చంద్రగ్రహణం పట్టిన రాష్ట్రం ఈ స్థాయికి దిగజారిపోయింది. ఓటుకు కోట్లు కేసుతో రాష్ట్రాన్ని అడ్డగోలుగా అమ్మేసిన పరిస్థితి వచ్చింది. ఆడియో, వీడియో టేపులతో సీఎం అడ్డంగా దొరికిపోవడంతో కేంద్రం నుంచి హక్కులను గట్టిగా అడిగే పరిస్థితి లేకుండా పోయింది. సీబీఐ విచారణకు భయపడి ప్రత్యేక హోదాను ముఖ్యమంత్రి అమ్మేశారు. ఇదే పెద్ద మనిషి ప్రత్యేక ప్యాకేజీ బాగుందంటూ ప్యాకేజీ పేరిట ప్రత్యేక హోదా అమ్మేసినట్టు చెప్పాడు. ఇవాళ నిస్సిగ్గుగా ప్యాకేజీ వల్ల ఒక్క రూపాయి కూడా మేలు జరగడం లేదని అంటున్నాడు,

రాష్ట్రానికి ఇవాళ చంద్రగ్రహణం ఏ స్థాయిలో పట్టిందంటే, పెట్రోల్, డీజిల్ ధరలు పక్క రాష్ట్రాల్లో చాలా తక్కువగా ఉన్నాయి. మన దగ్గర మాత్రం పెట్రోల్, డీజీల్ రేట్లు బాదుడే బాదుడు. దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలోనూ లేని రేట్లు మన రాష్ట్రంలో ఉన్నాయి, కరెంటు స్విచ్ ఆన్ చేస్తే కరెంటు బిల్లు చూసి షాక్ తినే పరిస్థితి నెలకొందని, ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ఐదువేల కోట్లు చంద్రబాబు బకాయిలు ఉన్నాడని, ఉద్యోగులకు రెండు డీఏలు బాకీ ఉన్నారు, నాలుగేళ్ల బాబు పాలనలో ఏ రైతుకు కూడా, ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర రాని పరిస్థితి నెలకొంది, బాబు ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు రైతుల రుణాలు బేషరతుగా మాఫీ కాగాపోగా రైతులు బ్యాంకుల్లో పెట్టిన బంగారం వేలం వేస్తున్నారు, చంద్రబాబు చేసిన రుణమాఫీ మోసం కనీసం వడ్డీలకు కూడా సరిపోవడం లేదు, డ్వాక్రా రుణాలు పూర్తిగా మాఫీ చేస్తానన్న బాబు మాఫీ ఏదని ప్రశ్నించిన అక్కచెల్లెమ్మలను పోలీసు స్టేషన్లలో పెట్టిస్తున్నారు, జన్మభూమి కమిటీలతో గ్రామాల్లో అవినీతి మాఫియాను తీసుకొచారు, పెన్షన్లు మొదలు మరుగుదొడ్ల వరకు ఏం కావాలన్న లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి కల్పించారు, ఇసుక నుంచి రాజధాని వరకు అన్నింటా లంచాలే లంచాలు, ఈ నాలుగేళ్లలో పర్మినెంట్ పేరుతో రాజధానిలో ఒక్క ఇటుక కూడా పెట్టలేదు, కానీ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు." అని జగన్ మండిపడ్డారు. రాష్ట్రాన్ని అవినీతి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత చంద్రబాబుదే. నాలుగేళ్లలో రాష్ట్రాన్ని అరాచక ఆంధ్రప్రదేశ్‌గా, రాజ్యాంగం అమలుకాని ఆంధ్రప్రదేశ్‌గా, చట్టం అమలుకాని ఆంధ్రప్రదేశ్‌గా బాబు మార్చేశారు. ఎవరి ఆస్తులకు రక్షణ లేకుండా పోయింది అని మండిపడ్డారు.

దుగ్గరాజుపట్నం పోర్ట్ వస్తే మేలు జరుగుతుందని స్థానికులు ఆశిస్తే చంద్రబాబుకు ఆ విషయం పట్టడం లేదన్నారు. పైగా ఇక్కడి పరిశ్రమల్లో ఇతర రాష్ట్రాలవారికి ఉద్యోగాలిస్తున్నారని దుయ్యబట్టారు. మనం అధికారంలోకి వస్తే 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చేలా మొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే తీర్మానం చేస్తామని తెలిపారు. చంద్రబాబులా అబద్ధాలు చెప్పేవారికి కచ్చితంగా బుద్ధి చెప్పాలని, ఇలాంటి పరిస్థితి, వ్యవస్థ మారాలని, అందుకోసం మీ అందరి ఆశీస్సులు తనకు కావాలని వైఎస్ జగన్ అన్నారు

సీఎస్‌గా శైలేంద్ర కుమార్ జోషి



పూర్తి చేశారు. టెరీ స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ నుంచి డాక్టరేట్ పొందారు. సివిల్స్ కు ఎంపిక కాకముందు రైల్వేలో ఎనిమిది నెలల పాటు పనిచేశారు. సికింద్రాబాద్‌లోనే శిక్షణ పొందారు. 1984లో సివిల్ సర్వీస్‌లో చేరిన జోషి... మొదట నెల్లూరు అసిస్టెంట్ కలెక్టర్‌గా, తర్వాత తెనాలి, వికారాబాద్ సబ్ కలెక్టర్‌గా పనిచేశారు. కృష్ణా జిల్లా సంయుక్త కలెక్టర్, కలెక్టర్‌గానూ బాధ్యతలు నిర్వర్తించారు. ఐటీ, నీటిపారుదల, ఇంధన, రెవెన్యూ, పురపాలక, రెవెన్యూ, వైద్య-ఆరోగ్య శాఖల కార్యదర్శి, ముఖ్యకార్యదర్శిగా పనిచేసిన ఆయన... ప్రస్తుతం నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కేంద్ర సర్వీసుల్లో రెండు దఫాలుగా కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖలో జోషి పనిచేశారు. జర్మనీ, జోహన్నెస్‌బర్గ్ లో జరిగిన అంతర్జాతీయ సదస్సుల్లోనూ మనదేశ ప్రతినిధిగా పాల్గొన్నారు. మేనేజ్ మెంట్ ఆఫ్ ట్రాన్స్ బౌండరీ వాటర్ రీసోర్సెస్ అనే పుస్తకాన్ని రచించారు. రాష్ట్రంలో పలు ప్రాజెక్టుల ద్వారా ప్రత్యేకించి పాలమూరు ప్రాజెక్టుల ద్వారా పంటపొలాలకు నీరు అందడం వృత్తిపరంగా తనకు అత్యంత సంతృప్తి కలిగించిందంటోన్న జోషి... కాళేశ్వరం ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా పూర్తి చేయడమే తన స్వప్నమని అంటున్నారు. హైదరాబాద్‌ను చూడాలన్న తపనతో పాఠశాల స్థాయిలోనే తెలుగును మూడో భాషగా ఆయన అభ్యసించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా తన బాధ్యతలను పూర్తి చిత్తశుద్ధితో నిర్వర్తిస్తానని తెలంగాణ నూతన సీఎస్ ఎస్కే జోషి అన్నారు. బుధవారం ఆయన తెలంగాణ కొత్త సీఎస్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాట్లాడారు. చిన్నతనంలో హైదరాబాద్ చూడాలని తనకు కోరిక ఉండేదని, అలాంటిది హైదరాబాద్‌లోనే సీఎస్‌గా పనిచేసే అవకాశం దక్కినందుకు సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం టీం వర్క్‌తో కష్టపడి పనిచేస్తానన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయనున్నట్టు చెప్పారు. కాళేశ్వరం వంటి ప్రాజెక్టులను గడువులోగా పూర్తి చేసేందుకు కృషిచేస్తానని స్పష్టంచేశారు. ప్రాజెక్టుల అంచనా వ్యయం పెరగకుండా పనిచేస్తామని తెలిపారు. కొత్తగా బాధ్యతలు తీసుకున్న జోషీకి పలువురు ఐఏఎస్‌లు, అధికారులు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా తనకు బాధ్యతలు అప్పగించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జోషి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు తన శక్తిసామర్థ్యాల మేరకు సేవచేసేందుకు పునరంకితమవుతానని పేర్కొన్నారు. 2019 డిసెంబర్ నెలాఖరు వరకు జోషి సీఎస్ పదవిలో కొనసాగుతారు.

ఎస్పీసింగ్‌కు ఘన వీడ్కోలు....

పదవీవిరమణ పొందిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శేఖర్‌ప్రసాద్ సింగ్‌కు ప్రభుత్వం ఘనవీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా సచివాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధికి, పారదర్శకత పాలనకు తనవంతు కృషిచేశారని ఎస్పీసింగ్ తెలిపారు. తెలంగాణాకు ఆణిముత్యాలైన అవుటర్‌రింగ్‌రోడ్డు, మెట్రోరైలు ప్రాజెక్టు, మిషన్‌భ గీరథ లాంటి బృహత్ పథకాలకు శ్రీకారం చుట్టానని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి, సంక్షేమానికి ఎన్నో బృహత్ కార్యక్రమాలు ప్రారంభించి, ప్రజలకు అందించానన్న సంతృప్తి కలిగిందని సింగ్ తెలిపారు. తనకు ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రజలు సంపూర్ణంగా సహకరించారని, ఇందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. సీనియర్ ఐఏఎస్ అధికారులు అదర్‌సిన్హా, అజయ్‌మిశ్రా, రామకృష్ణారావు, జయేశ్‌రంజన్, రాజీవ్‌త్రివేదీ, సురేశ్‌చంద, పీకె ఝా, హర్‌ప్రీత్‌సింగ్, కల్యాన్‌చక్రవర్తి, సీవీ ఆనంద్, బి.జనార్ధన్‌రెడ్డి, అనితారాజేంద్ర, శ్రీలక్ష్మి, నవీన్‌మిట్టల్ తదితరులు ప్రసంగిస్తూ ఎస్పీ సింగ్ చేసిన సేవలను కొనియాడారు.

గ్రహణం ప్రభావంతో
శ్రీకాళహస్తిలో భక్తుల రద్దీ




శ్రీకాళహస్తి, సూర్య బ్యూరో : గ్రహణ గండాలకు అతీతమైన చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిక్కిరిసింది. గ్రహణ కాల సమయంలో దేశంలోని ఆలయాలు మూతపడగా నవగ్రహాల కవచ దారుడైన వాయులింగేశ్వరస్వామి, దేవేరి జ్ఞాన ప్రసున్నాంబ అమ్మవారు వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయం తెరిచే ఉంటుంది. గ్రహణ కాల సమయంలో స్వామి, అమ్మవార్లకు గ్రహణ కాలాభిషేక పూజలు నిర్వహిస్తారు. గ్రహణ సమయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు ఇప్పటికే అధికసంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయం భక్తజనసంద్రంగా మారింది. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

11 దేశాలపై నిషేధాన్ని ఎత్తేస్తున్నాం



వాషింగ్టన్ : ఇరాన్, ఇరాక్, లిబియా, ఈజిప్ట్, మాలి, సోమాలియా, దక్షిణ సూడాన్, సుడాన్, సిరియా, యెమెన్‌తో పాటు ఉత్తర కొరియాను అత్యంత ప్రమాదకర దేశాలుగా అభివర్ణిస్తూ ఆయా దేశాల నుంచి వచ్చే శరణార్థులపై నిషేధం విధించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే, ఈ నిర్ణయాన్ని న్యాయస్థానాలు తీవ్రంగా తప్పు నట్టడంతో అమెరికా పట్టు సడలించింది. ఈ పదకొండు దేశాలపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్టు ప్రకటించింది. నిషేధం ఎత్తివేస్తున్నా వారిపై కఠిన నిబంధనలు మాత్రం కొనసాగుతాయని చెప్పింది. దీనితో ఈ దేశాల నుంచి వచ్చే శరణార్థులు గతంలో కన్నా కఠినతరమైన తనిఖీలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హోమ్‌లాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్ట్ జెన్ నిల్సన్ తెలిపారు. ఇతర మతాలను లక్ష్యం చేసుకుని తామీ నిర్ణయం తీసుకోలేదని, దేశ రక్షణలో భాగంగా పలు కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. అమెరికాకు ఎలాంటి వారు వస్తున్నారనేది తెలుసుకోవడం తమకు అత్యంత ప్రధానమైన అంశంగా ఉందని ఆయన చెప్పారు. అందుకే వలస జీవులు గతంలో కంటే కఠిన నిబంధనలు ఎదుర్కోనున్నారని ఆయన చెప్పారు.

రాహుల్ కాదు సోనియానే



న్యూఢిల్లీ : యూపీఏ చైర్‌పర్సన్‌గా సోనియా గాంధీ కొనసాగుతారని కాంగ్రెస్ సీనియర్ నేత వీరప్ప మొయిలీ తెలియజేశారు. బీజేపీని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలను ఏకం చేసే సత్తా సోనియాకు మాత్రమే ఉందని ఆయన తెలిపారు. సోనియా గాంధీ 19 ఏళ్లుగా యూపీఏ చైర్‌పర్సన్‌గా కొనసాగుతున్నారు. ఇటీవల కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన రాహుల్ గాంధీ త్వరలోనే తన తల్లి నుంచి యూపీఏ చైర్‌పర్సన్ బాధ్యతలు కూడా స్వీకరిస్తారన్న ప్రచారం జరిగింది. దీంతో స్పందించిన మొయిలీ అటువంటిదేమీ లేదని స్పష్టం చేశారు. 'యూపీఏ చైర్‌పర్సన్‌గా సోనియా కొనసాగుతారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కొనేందుకు ప్రతిపక్షాలను ఒక్క చోటుకు చేర్చే సత్తా ఆమెకు ఉంది' అని మొయిలీ స్పష్టం చేశారు. ప్రతిపక్షాలను ఏకం చేయడం నేషనలిస్ట్ పార్టీ చీఫ్ శరద్ పవార్ వల్ల కాదని ఓ ప్రశ్నకు సమాధానంగా మొయిలీ పేర్కొన్నారు. యూపీఏ ఇంకా బలంగానే ఉందని, పవార్ కూడా యూపీఏలో భాగమేనని స్పష్టం చేశారు.

మొదటి పేజీ తరువాయి

పోలవరం కావాలి



పోలవరం ప్రాజెక్టను సందర్శిస్తామని, 2019 మార్చికల్లా పోలవరాన్ని పూర్తి చేస్తామని గడ్కరీ హామీ ఇచ్చారు. భేటీ అనంతరం కాంగ్రెస్ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు మాట్లాడుతూ "పోలవరం కాంట్రాక్టర్ల మార్పు, కమిషన్ల బేరసారాలను మేం పట్టించుకోం. ఎవరి వాటా ఎంత అన్నది తేల్చుకుని, పని మొదలుపెడితే చాలు. ప్రజాధనం వృధా అవడాన్ని ఎవరూ ఆపలేం. ఆంధ్రా ప్రజల ఆకాంక్ష పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేయడమే ముందున్న లక్ష్యం. ఈ ప్రభుత్వం వల్లకాకుంటే వచ్చే యూపీఏ ప్రభుత్వ హయాంలోనైనా ప్రాజెక్టను పూర్తి చేస్తాం." అని అన్నారు.

రైతు ఆదాయం రెట్టింపు



పదేళ్లుగా ధరల స్థిరీకరణ నిధి అమలు చేస్తున్నట్టు మార్కెటింగ్ అధికారులు మంత్రికి చెప్పారు. మద్దతు ధర రాని పక్షంలో ప్రభుత్వం వివిధ పద్ధతుల్లో సహకరి స్తున్నదని,ఆర్థిక సహకారం అందిస్తున్నదనితెలిపారు.ఈ నాలుగు రాష్ట్రాల అధ్యయన నివేదికను సి.ఎం.కెసిఆర్ కు సమర్పించిన తర్వాత తగిన నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి హరీశ్ రావుతెలియజేశారు.వ్యవసాయ పనులు ప్రారంభించే నాటి నుంచి పంట దిగుబడి మార్కెట్ కు వచ్చేంతవరకు, ఆతర్వాతవాటి కొనుగోలుకు తీసుకుంటున్న చర్యలు, రైతులకు తప్పని సరిగా మద్దతు ధర లభించేలా జరుపుతున్న కృషి లో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాల కన్నా అగ్రగామిగా ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు.తాజా కూరగాయలతో నడుపుతున్న మన కూరగాయలు అవుట్లెట్ ల సంఖ్య 100 కు పెంచాలని మంత్రి ఆదేశించారు.ఈ సమావేశంలో మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ బాయి,జాయింట్ డైరెక్టర్ లక్ష్మణుడు తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలుకు కేంద్రానికి లేఖ....

రాష్ట్రం లో ఈ సీజన్ లో కందుల పంట దిగుబడి 2 లక్షల 84 వేల మెట్రిక్ టన్నులు వస్తున్న నేపథ్యంలో లక్షా యాబై వేల మెట్రిక్ టన్నులను సేకరించేందుకు చర్యలు చేపట్టాలని కేంద్రప్రభుత్వాన్ని రాష్ట్ర మార్కెటింగ్ మంత్రి హరీష్ రావు కోరారు.మొదట 33,500 మెట్రిక్ టన్నుల కందుల కొనుగోలు కు కేంద్రం అంగీకరించింది.మంత్రి హరీష్ రావు నిరంతర సమీక్షలు, పర్యవేక్షణవల్ల కేంద్ర ప్రభుత్వం 53, 600 మెట్రిక్ టన్నుల సేకరణకు ఒప్పుకున్నది.కానీ కందుల పంట దిగుబడి అనూహ్యంగా ఉండడంతో కేంద్ర ప్రభుత్వ సహకారం అవసరమని మంత్రి హరీష్ రావు భావించారు.



మహిమగల తల్లుల దీవెనలతో తెలంగాణ సుభిక్షం

చిట్యాల, మేజర్‌న్యూస్: మహిమ గల తల్లుల దీవెనలతోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్ష్యంగా ఉందని శాసన సభాపతి సిరికొండ మదు సూధన చారి అన్నారు. బుధవారం జయశంకర్ జిల్లా చిట్యాల మండ లం లోని చైన్‌పాక శివారులో పూరేడు గుట్ట సమ్మక్క - సారలమ్మ జాతరను స్పీకర్ ప్రారంభించి సారలమ్మ గద్దె వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్పీకర్ మాట్లాడుతు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు కోట్లాది మంది భక్తులు దర్శించు కుని కోరిన కోర్కెలు తీర్చే మహిమ గల తల్లులు అని పేర్కొన్నారు. ప్రజలకు తల్లులపై విశ్వాసం, భక్తి ఉండ బట్టే ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి తరలి వస్తు ప్రపంచ వింతగా మేడారం గుర్తింపు పొందుతుందన్నారు. గిరిజన సాంప్రాదాయకమైన రీతిలో దేవత మూర్తులను గద్దెలపై ప్రతిష్టించే విధానం ఎక్కడ లేదన్నారు. జాతరకు వచ్చె భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఏర్పాటు చేసిందని చెప్పారు. భూపాలపల్లి నియో జక వర్గంలో నాలుగు మిని మేడారాలకు రూ. 35 లక్షలు కేటాయించగా , పూరేడు గుట్టకు రూ. 10లక్షలు కేటాయించడం జరిగిందని, ఈ సంవత్సరం ఇక్కడి జాతరకు 2లక్షల మంది భక్తులు హాజరు అవుతారన్నారు. రైతుల భూములను సస్యశామలం చేయడానికి ఆన కట్ట నిర్మాణానికి ఇంజనీరింగ్ ఆధికారులతో సర్వే పనులు జరుగుతున్నట్లు స్పీకర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌజింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కదారి నవనీతరావు, పర్కాల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మెన్ కుంభం రవిందర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసరావు, రాష్ట్ర జిల్లా నాయకులు పాడి ప్రతాప్ రెడ్డి, ఎరుకొండ గణపతి, పుల్లూరి సతీష్, మన్నెం శ్రీనివాస రావు, ఉయ్యాల సదయ్య, జాతర చైర్మెన్ గుర్రం శ్రీనివాస్, అజ్మీరా నందునాయక్, జన్నె యుగేందర్, మడికొండ రవింద ర్‌రావు, కచ్చు రాజేశ్వరి, శ్రీనివాస్ దొడ్డె శంకర్, జాలిగపు కిష్టయ్య, సంగ రాజేందర్, గుగులోత్ వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం కార్పొరేషన్‌లో మాటల యుద్ధం

- పొంగులేటి సుధాకర్‌రెడ్డి వర్సెస్ పువ్వాడ అజయ్
- బిత్తరపోయిన కార్పొరేటర్లు
- కాంగ్రెస్ కార్పొరేటర్‌పై ఎమ్మెల్యే ఆగ్రహం
- ఎమ్మెల్యేకు మద్దతుగా దూసుకొచ్చిన కార్పొరేటర్లు
- కమిషనర్ వైఖరిపై కార్పొరేటర్ల మూకుమ్మడి దాడి
- మునిసిపల్ నిబంధనలపై ఆసక్తికర చర్చ

(సూర్యన్యూస్ బ్యూరో-ఖమ్మం) : చాలా రోజుల తరువాత బుధవారం ఖమ్మంలో జరిగిన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం రసాభసా అయింది. ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఖమ్మం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్ కుమార్‌ల మధ్య మాటల యుద్ధం సమావేశాన్ని రక్తికట్టించింది. కూల్ గా జరుగుతుందనుకున్న సమావేశం వద్దెబోయిన నర్సింహరావు మంత్రుల ప్రస్తావన తీసుకుని రావటం దానికి టిఆర్‌యస్ కార్పొరేటర్లు ఊగిపోవటంతో వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పువ్వాడ అజయ్, పొంగు లేటి సుధాకర్ రెడ్డి, వద్దెబోయిన నర్సింహరావు, కర్నాట కృష్ణల మధ్య జరిగిన మాటల ప్రస్తా వన పట్టింపులతో అరుపులు, కేకలతో అసెంబ్లీ సమావేశాలను తలపిం చింది. ఖమ్మం కార్పొరేషన్‌లో సమస్యలు తిష్టవేయటంతో వాటిపై గళం విప్పాలని అస్త్రశస్త్రాలతో వచ్చిన అధికార పార్టీ కార్పొరేటర్లు తలలు పట్టు కున్నారు. పౌరసేవల విషయంలో కమీషనర్ వైఖరిపై దుమ్మెత్తి పోసేందుకు సిద్దమై అసలు విషయాలు పక్కదారి పట్టటంతో వారి పక్కాప్రణాళిక అటుకెక్కింది. పాలక పక్షం చర్యలు అర్దవంతమైన చర్చలకు బదులు సెల్ఫ్‌గోల్‌కు దారితీసిందనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. తీవ్ర గందరగోళ పరిస్థితుల నడమ అధ్యక్ష స్థానంలో ఉన్న మేయర్ పాపాలాల్‌కు ఏమి చేయ్యాలో పాలుపోని పరిస్థితి ఏర్ప డింది. పువ్వాడ అజయ్, పొంగులేటి సుధాకర్‌రెడ్డిలు ఒకరినొకరు హుంక రించుకున్నారు. డిష్యుం... డిష్యుం తప్ప అన్ని జరిగిపోయాయి. సమావేశంలో ఎజెండాలోని అంశాలపై చాలా ప్రశాంతంగా చర్చ జరుగుతున్న సందర్బంలో కాంగ్రెస్‌కు చెందిన కార్పొరేటర్ వద్దెబోయిన నర్సింహరావు పాలకపక్ష కార్పొ రేటర్ల పనితీరుపై స్వయంగా జిల్లా మంత్రి ఆగ్రహం వ్యక్తం చేసిన విష యాన్ని ప్రస్తావించారు. ముఖ్యమంత్రి, మున్సిపల్ శాఖ మంత్రిలేమో ఖమ్మం కార్పొ రేషన్‌ను ఆదర్శంగా తీసుకోవాలని చెబుతారు. ఏ విషయంలో ఆదర్శంగా తీసుకోవాలో, ఏ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేయాలో పాలక పక్షం వారికే తెలియని పరిస్థితి ఉందని వాఖ్యనించటంపై టిఆర్‌యస్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ జోక్యంచేసుకుని మంత్రుల, ముఖ్యమంత్రి ప్రాస్థావనపై అభ్యంతరం వ్యక్తం చేశారు. మాకు 43 మంది కార్పొరేటర్ల ఉన్నా రని మీరు మాకు చెప్పా ల్సిన పని ఏమిలేదని ఇక్కడ రాజకీయం చేయద్దని ఘటుగా స్పందించారు. దీనిపై ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి జోక్యం చేసుకుని నర్సింహరావు అన్నదాంట్లో తప్పేముందని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ కూడా టెక్నికల్ గా కాంగ్రెస్ సభ్యుడే రికార్డుల్లో అదే ఉందని అనడంతో పువ్వాడ అజయ్ అసహనానికి గుర్రైయ్యారు. ఆయన లేచి నేను టిఆర్‌యస్‌లో ఉన్నాను. అయినా మంత్రుల విషయం సీఎం విషయం తెచ్చి ఇక్కడ రాజకీయాలు చేయద్దని హెచ్చరించారు. దీనిపై వద్దెబోయిన నర్సింహరావు మాట్లాడుతూ మీరు 36 మందే గెలిచారు అని ఏదో చెప్పబోయారు. ఆగ్రహం చెందిన అజ య్ కుమార్ వద్దెబోయిన నర్సింహరావు నుద్దేశించి కూర్చో వోయ్.... కూర్చో.. వేయ్ కూర్చో... కూర్చో అంటూ హుంకరించారు. సమావేశంలో కార్పొరేట ర్లందరు ఒక్కసారిగా బిత్తరపోయారు. ఈలోపు అటు నుంచి వచ్చిన సైగలతో పువ్వాడ అజయ్, పొంగులేటి సుధాకర్‌రెడ్డిల మధ్య వాగ్వ్వియుద్ధం జరుగుతున్న వైపు టిఆర్ఎస్ కార్పొరేటర్లు దూసుకు పోయా రు. సమావేశం ఒక్కసారిగా గందరగోళంగా మారింది. అధ్యక్ష స్థానంలో ఉన్న మేయర్ డాక్టర్ పాపాలాల్ నిశ్చేష్టుడై చూస్తుండిపోయారు. 10 నిమిషాల పాటు ఎవరు ఏమి మాట్లాడు తున్నారో అర్దంకాలేదు. సమావేశంలో ఉన్న ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వ్యక్తగత ప్రస్తావనలు మంచిది కాదని ఎజెండాపై చర్చిస్తే బాగుంటుందని సలహా ఇచ్చారు. సుధాకర్ రెడ్డి, ఎమ్మెల్యే అజయ్ విషయం ప్రస్తావించటం సరైంది కాదన్నారు. తమ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తమ పెద్దాయన మమ్ములను అంటారు. ఆయన మంచికోసమే అంటారు. ఇందులో తప్పేముందని ఆయన అన్న మాటలను ఇక్కడ ప్రస్తావించటం సరైందేనా అని అన్నారు. అదేవిధంగా తాను అన్న మాటలను వెనక్కు తీసుకోవాలని సుధాకర్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. పువ్వాడ అజయ్ మాట్లాడుతూ మంత్రులు, ముఖ్య మంత్రులను ఇక్కడ ప్రస్తావించటం పైనే తమ అభ్యంతరమని అన్నారు. సుధాకర్‌రెడ్డి అన్న మాటలకు తాను మనస్తాపానిక గుర్రైయ్యానని తెలిపారు. ఆయన అన్న మాటలపై తాను ఏలాంటి డిమాండ్ చేయబోనని పేర్కొన్నారు. దీనిపై సుధాకర్‌రెడ్డి స్పందిస్తూ ముఖ్య మంత్రి, మంత్రులు ఒక్క టిఆర్‌యస్ పార్టీకి మాత్రమే కాదని అందరి మంత్రులు, రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని గుర్తించుకోవాలని అన్నారు. అజయ్‌పై తాను కావాలని అనలేదని సందర్బం వచ్చిందని మాత్రమే ప్రస్తావించా నని తనకు ఏలాంటి దూరుద్దేశ్యం లేదని తెలిపారు. తాను సీనియర్ సభ్యుడినని అందువల్ల ఒక వ్యక్తిని కించపరిచే పనిచేయనన్నారు. అజయ్ మనస్తాపం చెందితే తాను వెనక్కు తగ్గేందుకు కూడా సిద్దం అని అన్నారు. సమావేశాల్లో కోపతాపాలు సహజమని వాటిని హుందా తనంతో తీసుకోవాలని తెలిపారు. అనంతరం సమావేశం తిరిగి ప్రారంభ మైంది. ఎజెండాలోని ఆంశాలలో జనన మరణ దృవీకరణ పత్రాల జారీ విషయంలో జరుగుతున్న జాప్యం గురించి కమీషనర్‌పై కత్తులు దూయాల నుకున్న టిఆర్‌యస్ కార్పొరేటర్లకు చుక్కెదు రైంది. కమీషనర్ చట్టం ప్రకారమే నడుచుకుంటానని తేల్చిచెప్పటంతో కార్పొ రేటర్లు కంగుతిన్నారు. ఒక దశలో ఎల్‌ఆర్‌యస్, మ్యూటేషన్, బిల్డింగ్ పర్మిషన్లు, శానిటేషన్, మంచినీటి సరఫరాపై పలువురు కార్పొరేటర్లు ఘటుగానే స్పందించారు. దానిపై కమీషనర్ ఇచ్చిన వివరణ వారిని సంతృప్తి పరచలేదు. మరణ దృవీరణ పత్రాల జారీలో జరుగు తున్న జాప్యంపై స్వయంగా తనకు ఎదురైన అనుభవాన్ని ఉపమేయర్ బత్తుల మురళి వివరిస్తూ తన అన్న చనిపో యిన సందర్బంగా మరణ దృవీకరణ





పత్రం జారీలో జరిగిన జాప్యాన్ని వివరిం చారు. తనకే ఇలా జరిగితే సామా న్యుడి పరిస్థితి ఏమిటని పశ్నించారు. దీనిపై నాగరాజు మనం ఏమిచేయలేమా? తీర్మాణం చేస్తే బాగుంటుందని మనం చేసే తీర్మానానికి విలువ ఉండదా? అని ప్రశ్నించారు. దీనిపై పువ్వాడ అజయ్ మాట్లా డుతూ తీర్మానం చేసి కౌన్సిల్ నిర్ణయాన్ని పైకి తెలపొచ్చుకాని చట్టాన్ని మార్చ లేమని మిగతా నగరాల్లో ఏలా జరుగుతుందో తెలుసుకుని పున్సిపల్ ఉన్నతా ధికారులకు రిప్రజేంట్ చేద్దా మన్నారు. అలోగా సర్టిఫికేట్లు జాప్యం కాకుండా ఉండేందుకు అవుట్ సోర్సింగ్‌లో డాక్టర్‌ను నియమించాలన్నారు. అందుకు కౌన్సిల్ తీర్మానం చేయా లనే సూచనకుసమావేశం ఏకగ్రీంగా అమోదించింది. డాక్టర్‌ను నియమించే వరకు మేయర్ డాక్టర్ అయినందున ఆయనే డాక్టం సర్టిఫికెట్ ఇవ్వాలని అన్నారు. అందుకు మేయర్ అంగీకారం తెలిపారు. కుక్క లు, పందులు, కోతుల బెడదపై ఆసక్తికర చర్చ జరిగింది. ఒక సందర్బంలో ఒక మహిళా కార్పొరేటర్ దీని విషయంలో ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తెచ్చినా పరిష్కారం లభించటం లేదని ప్రజలు ఎన్నుకున్నందుకు మమ్ములను నిల దీస్తున్నారు. కోతులను మేము పట్టాలా సార్ అని నిగ్గదీయటంతో సమా వేశం లో నవ్వులు కురిశాయి. డంపిగ్ యార్డు తరలింపు మరో నెలరోజుల్లో జరుగు తుందని సభ్యుల పశ్నకు కమీషనర్ సమాధానం ఇచ్చారు. ఎలక్ట్రికల్ ఫోల్స్ వేయటంలో జరుగుతున్న జాప్యంపై విద్యుత్ డి.ఇ సమావేశానికి రాకపోవ టంపై సమావేశం నిరసన తెలిపింది. ఆయనకు సమాచారం ఉండి రాకపోతే చర్యలకు సిఫార్సు చేయాలని మేయర్ పాపాలాల్‌ను ఎమ్మెల్యే అజయ్ కోరారు. ఎజెండాలోని అనేక ఆంశాలకు సంబంధించి కమర్తపు మురళి, నారాయణరావు, నాగరాజు, వలరాజు, నరేందర్, నిరజ పశ్నలకు ఏలాంటి సమాధానాలు లేకపోవటంతో సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. తోట రామారావు అనే కార్పొరేటర్ తన డివిజన్‌లో సమస్యలను ప్రస్తావిస్తుం డగా వ్యక్తగత విషయాలు ఇక్కడ వద్దని మేయర్ అనటంతో నాకు వ్యక్తి గత విషయాలు ఏమన్నాయి. మీరు అలా అంటే ఏలా అని తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. రసాభాసగా సాగిన సమా వేశం చివరకు ప్రశాంతంగా ముగిసింది. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

డబుల్‌బెడ్‌రూం ఇళ్లకు మంత్రి శంకుస్థాపన



సూర్యాపేట రూరల్ , మేజర్‌న్యూస్: సూర్యాపేట మండల పరిధిలోని పిల్లలమర్రి గ్రామ శివారులో గల ప్రభు త్వం నిర్మించే డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి కులాల శాఖ మంత్రి గుంట కండ్ల జగదీష్‌రెడ్డి బుధవారం శంకు స్థాపన చేసి మాట్లాడారు. 192 ఇండ్లను నిర్మించి లబ్దిదారులకు అందజేయ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కె.సురేంద్రమోహన్, ఎంపిపి వట్టెజానయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్, జిల్లా గ్రందాలయ సంస్ద చైర్మన్ నిమ్మలశ్రీనువాస్‌గౌడ్, మార్కెట్ చైర్మన్ వె. వెంకటేశ్వర్లు, ఆర్డీవో మోహన్‌రావు, తహసీల్దార్ మహుముద్‌అలి, కౌన్సిలర్ గండూరి పావని, జడ్‌పిటి పి. కోటేశ్వర రావు, టిఆర్ఎస్ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, కక్కిరేణి నాగయ్య, రాపర్తి సైదులు తదితరలు పాల్గొన్నారు.

స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పిస్తే
సులభంగా తత్కాల్ పాస్‌పోర్ట్



అమరావతి, సూర్య బ్యూరో : ఇక తత్కాల్ పద్ధతిలో పాస్‌పోర్టును పొందడం సులభం. దరఖాస్తు ప్రక్రియను మరింత సరళతరం చేస్తూ విదేశీ వ్యవహారాల మంత్రిత శాఖ నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుదారుడు స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పిస్తే రెండు, మూడ్రోజుల్లో పాస్‌పోర్టును జారీ చేయను న్నారు. సాధారణ పద్ధతిలో పాస్‌పోర్టు జారీకి పదిరోజులు పడుతుంది. అత్యవసరంగా పాస్‌పోర్టు కావాల్సినవారు తత్కాల్‌ను ఆశ్రయిస్తున్నారు. పాస్‌పోర్టు జారీ అంశంపై ఫిర్యాదులు అందుతుండటంతో విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ క్షేత్రస్థాయిలో అధ్యయనం జరిపి తత్కాల్ దరఖాస్తు ప్రక్రియలో మార్పులు చేసింది. అని సికింద్రాబాద్ ప్రాంతీయ పాస్ పోర్టు అధికారి(ఆర్పీవో) విష్ణువర్ధన్‌రెడ్డి వివరాలను వెల్లడించారు. ఏవైనా రెండు పత్రాలు ఉంటే సరిపోతుంది. తత్కాల్ పాస్‌పోర్టుకు స్వీయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ సంఖ్య లేదా ఎన్‌రోల్‌మెంట్ నంబర్, ఏవైనా రెండురకాల పత్రాలు(ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, విద్యార్థి ఫొటో ఐడీకార్డు, పాన్‌కార్డు, బ్యాంకు, పోస్టాఫీస్ పొదుపు ఖాతా పుస్తకం, పింఛన్ డాక్యుమెంట్) దరఖాస్తు దారుడు సమర్పించాలి. అన్నీ సక్రమంగా ఉంటే రెండు, మూడ్రోజుల్లో పాస్ పోర్టును జారీ చేస్తారు. సాధారణంగా పోలీస్ పరిశీలన పూర్తయ్యాక సాధారణ పద్ధతిలో పాస్‌పోర్టును జారీ చేస్తారు. ఇందుకు 10 రోజులు పడుతుంది. తాజా గా విధారం ప్రకారం పోలీస్ పరిశీలనకు ముందే పాస్‌పోర్టు జారీచేస్తారు. తర్వాత తనిఖీ చేస్తారు. కేవలం నాలుగైదు రోజులు పడుతుంది. అదనపు తత్కాల్ ఛార్జీలను చెల్లించనవసరంలేదు. దరఖాస్తు చేసేటప్పుడు ఈ సర్వీసును ఎంచుకోవాలి. ఇలా అందరికీ అవకాశమివ్వరు.

క్యాలెండర్ ఆవిష్కరణ



భానుపురి, మేజర్‌న్యూస్: యాదవ యువజన విద్యార్ధి సంఘం ఆద్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం జిల్లా కేంద్రం లోని స్థానిక రహదారి బంగ్లాలో ఆవిష్క రించారు. ఈ సందర్బంగా అ సంఘం రాష్ట్ర నాయకులు వజ్జె వీరయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యాదవుల సంక్షే మానికి యాదవ కార్పోరేషన్ కల్పించాలని ప్రభుత్వన్ని కోరారు. జనాభా దమా ష ప్రకారం రాజకీయ రంగంలో యాదవులకు రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ నాయకులు బొల్క వెంకట్, జటంగి సురేష్, వీరబోయిన లింగయ్య, ఉప్పల మధు, బొడ్డు కిరణ్, బారి అశోక్, ఎం. జానయ్య, మేకల శ్రీను, జటంగి రవి, గురువయ్య పాల్గోన్నారు.

భారీ స్థాయిలో కుటుంబ వినోద కేంద్రాలు



అమరావతి, సూర్య బ్యూరో : విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలలో భారీ స్థాయి కుటుంబ వినోద కేంద్రాల (ఎఫ్‌ఈసీ-ఫ్యామిలీ ఎంటర్ టెయిన్ మెంట్ సెంటర్ల) ఏర్పాటును పర్యాటక శాఖ అధికారులు ప్రతిపాదించారు. సచివాల యంలోని ఆర్థిక శాఖ సమావేశమందిరంలో బుధవారం ఆర్థిక మంత్రి యన మల రామకష్ణుడు అధ్యక్షతన పట్టనాభివద్ధి విధానాల సంస్కరణపై మంత్రి మండలి ఉప సంఘం సమావేశం, పర్యాటక శాఖ అభివద్ధిపై సమీక్షా సమా వేశం జరిగాయి. ఈ సందర్బంగా విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిలలో ప్రతిపాదించిన మూడు ఎఫ్‌ఈసీలు, కాకినాడలో రిసార్ట్, ప్రకాశం జిల్లా చీరాల లోని ఓడరేవు సమీపంలో రిసార్ట్ గురించి పర్యాటక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా వివరించారు. విజయవాడలోని ఎఫ్‌ఈసీలో ఒక ఐమాక్స్ థియే టర్, 8 వెండితెరల మల్టీప్లెక్స్, రెండు వేల సీట్ల సామర్ధ్యంగల ఎంఐసీఈ, 50 వేల అడుగుల వాణిజ్య స్థలం, త్రీస్టార్ హోటల్, తిరుపతిలోని ఎఫ్‌ఈసీలో ఒక ఐమాక్స్ థియేటర్, 6 వెండి తెరల మల్టీప్లెక్స్, రెండు వేల సీట్ల సామర్థ్యం గల ఎంఐసీఈ, 80వేల అడుగుల వాణిజ్య స్థలం, త్రీస్టార్ హోటల్ ఉంటాయని వివరించారు. పర్యాటక శాఖకు సంబంధించి మూడు కేటగిరీలుగా విభజించిన 9 అంశాలను పర్యాటక శాఖ కమిషనర్ హిమాన్షు శుక్లా వివరించారు. ఏపీ టూరిజం బోర్డు ఏర్పాటు, మహేంద్ర సంస్థకు శ్రీకాకుళంలో స్థలం కేటా యింపు, తూర్పు గోదావరి జిల్లా మారేడుమిల్లిలో పర్యాటక ప్రాజెక్ట్, అక్కడి ఐల్యాండ్, పలు పర్యాటక ప్రాజెక్టులు, ఏపీటీడీసీ ప్రాజెక్టులు, అరవసల్లి, కుప్పం, తోటకొండ, ఎర్రకాలు భూముల కేటాయింపు తదితర పలు అంశా లను చర్చించారు. ఈ సమావేశాల్లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కింజ రాపు ఎర్రన్నాయుడు, కార్మిక శాఖ మంత్రి పితాని సత్యనారాయన, పర్యాటక శాఖ మంత్రి భూమన అఖిలప్రియ, మునిసిపల్ పరిపాలన, పట్టణాభివద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి కె.కరికాల వళవన్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్యరాజ్, గహ నిర్మాణ శాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి కాంతిలాల్ దండే తదితరులు పాల్గొన్నారు.

మేడారం దగ్గర భారీగా ట్రాఫిక్‌జామ్

(మేడారం నుంచి సూర్యప్రత్యేకప్రతినిధి) : ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా భావిస్తున్న మేడారం సమ్మక్క, సారలమ్మల జాతరకు భక్తులు లక్షల సంఖ్యలో తరలివస్తుండటంతో భారీ ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో మేడారంకు 30 కి.మీ దూరం నుంచి వాహనాలు నిలిచిపోయాయి. ములుగు నుంచి పస్రా వరకు మంగళవారం రాత్రి నుంచి గంటల కొద్ది భక్తులు ట్రాఫిక్‌లో చిక్కుకు పోయారు. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం 11 గంటల వరకు రోడ్లపైనే మహిళలు, పిల్లాపాపలతో సహా జాగారం చేరారు. ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయటం పోలీసుల వల్ల కాలేదు. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించటంలో వైఫల్యం చెందారనే విమర్శలు వెల్లువెత్తాయి. ఈ రోజు ఉదయం ట్రాఫిక్‌ను దాటుకుంటూ అతి కష్టం మీద మేడారం చేరుకున్న డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కె. ఇంద్రకరణరెడ్డిలు మేడారంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బందులు లేవని వాహనాలు అధికసంఖ్యలో వస్తున్నందున నెమ్మదిగా వస్తున్నాయని దానివల్ల కొంత ఇబ్బంది ఉందని అన్నారు. దాన్ని కూడా పోలీసులు క్లియర్ చేస్తున్నారని తెలిపారు. మేడారంకు గురు, శుక్రవారాలలో చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి రమణసింగ్ వస్తున్నారని తెలిపారు. అదే విధంగా శుక్రవారం ఉపరాష్ట్రపతి యం. వెంకయ్య నాయుడు కేంద్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి జుయల్ ఓరంతో కలిసి వస్తున్నారని తెలిపారు. అదేరోజు



రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, గవర్నర్ నర్సింహన్‌తో కలిసి వస్తున్నారని తెలిపారు. ఇది పెద్ద జాతర అయినందున కొన్ని చిన్న చిన్న

- గంటల కొద్ది ట్రాఫిక్‌లో చిక్కుకోవటంతో భక్తుల ఇక్కట్లు
- రోడ్లపైనే జాగారం పోలీసు యంత్రాంగానికి ముచ్చెమటలు
- ట్రాఫిక్ క్లియర్ అయిందన్న డిప్యూటీ సిఎం కడియం

సమస్యలు వస్తాయని వాటిని గుర్తించి సమస్యలు లేకుండా చేస్తామని చెప్పారు. జాతర జరుగుతున్న నాలుగు రోజులు తాను దేవాదాయ శాఖ మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి ఇక్కడ ఉండాలని నిర్ణయించుకున్నామని తెలిపారు.

ట్రాఫిక్ సమస్యను క్లియర్ చేశాం. : ఎస్పీ భాస్కరన్

వరంగల్ మార్గంలో మంగళవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు ట్రాఫిక్ జామ్ అయిన మాట వాస్తవమేనని దాన్ని క్లియర్ చేశామని జయశంకర్‌భూపలపల్లి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ భాస్కరన్ తెలిపారు. దారి వెంట స్ట్రైకింగ్ పోర్సులను ఏర్పాటు చేశామని, ట్రాఫిక్ అధికంగా పాయింట్ల వద్ద సిబ్బందిని పెంచటం జరిగిందన్నారు.

పోలీసుల పని తీరుపై థర్డ్ పార్టీ సర్వే

- అవినీతి రహిత పోలీసు స్టేషన్‌లుగా మార్చడమే లక్ష్యం
- సీసీ కెమెరాలు ఏర్పాటు, కంట్రోల్ రూమ్‌కు లింక్
- ప్రతిభ ఆధారంగానే పోలీసు అధికారులకు పోస్టింగ్‌లు
- ఇకపై ఎమ్మెల్యేల సిఫారసు లేఖలు బుట్టదాఖలు
- కొత్త విధానాల అమలుకు రాష్ట్ర పోలీసు శాఖ కసరత్తు

కరీంనగర్ -సూర్యప్రధానప్రతినిధి : పోలీసు అధికారుల పనితీరుపై థర్డ్ పార్టీ తో రాష్ట్ర పోలీసు శాఖ సర్వే చేయిస్తోంది. అవినీతి రహిత పోలీసు స్టేషన్‌లుగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తోంది. ప్రైవేటు ఏజెన్సీల ద్వారా నిఘా పెట్టించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తోంది. పోలీసు స్టేషర్లలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్‌కు లింక్ చేయడం వంటి నూతన పద్ధతులను వినియోగిస్తోంది. అధికారుల బదిలిలలో ప్రజాప్రతినిధుల ప్రాబల్యానికి చెక్‌పెట్టి నిజాయితీ పరులకు రేటింగ్ ఆధారంగా పోస్టింగ్ ఇచ్చేందుకు కసరత్తు చేస్తోం ది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అవినీతి రహిత పోలీసుల స్టేషన్లుగా మార్చడమే లక్ష్యంగా రాష్ట్ర పోలీసుశాఖ కసరత్తు చేస్తుంది. పోలీసు అధికారుల పనితీరుపై థర్డ్‌పార్టీతో సర్వే చేయించడం, అవినీతిపైనే ప్రైవేటు ఏజన్సీల ద్వారా నిఘా పెట్టించి, ఎప్పటికప్పుడు రిపోర్టు సేకరించడం, పోలీసు స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు, వాటిని కంట్రోల్ రూమ్‌కు లింక్ చేయడం వంటి కొత్త విధానాలను అమలు చేసేందుకు రాష్ట్ర పోలీసుశాఖ చర్యలు చేపడుతున్నట్లు తెలుస్తుంది. పోలీసు అధికారుల బదిలీల్లో ప్రజా ప్రతినిధుల ప్రాబల్యానికి చెక్‌పెట్టి, నిజా యితీ పరులకు రేటింగ్ ఆధారంగా పోస్టింగ్ ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇటివల రాష్ట్ర పోలీసుబాస్‌డీజిపి మహేందర్‌రెడ్డి ఉమ్మడి జిల్లాలో పర్యటించినప్పుడు పోలీసు అధికారులకు పలు సూచనలు చేసినట్లు తెలు స్తుంది. పోలీసుశాఖలో కొత్త సంస్కరణలకు తీసుకువచ్చేందుకు రాష్ట్రం పోలీసు శాఖ కఠిన చర్యలు దిశగా అడుగులు వేస్తుందని పలువురు పోలీసు అధికా రులు పేర్కోంటున్నారు.

అవినీతి రహిత పోలీసుస్టేషన్లే లక్ష్యం...

పోలీసు స్టేషన్లను అవినీతిరహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర హోంశాఖ సంస్కరణలను అమలు చేస్తు కఠిన చర్యలను తీసుకోబోతుంది. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో అవినీతిని అరికట్టెందుకు ఏర్పాటైన అవినీతి నిరోధక శాఖ నామ మాత్రంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. దీనిని రూపుమాపేందుకు ఆశాఖను బలోపేతం చేసే దిశగా హోంశాఖ యేచిస్తున్నట్లు తెలిసింది. పోలీసు స్టేషన్లలో అవినీతిని అరికట్టెందుకు సీసీ కెమెరాలన్నింటిని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయబోతున్నట్లు సమాచారం. స్టేషన్‌లోని నేరస్థులు, వచ్చే వారి విజువల్స్ కమాండ్ కంట్రోల్‌కు లింక్ ఉండడంతో ప్రతి పనిని మానిటరింగ్ చేయనున్నారు. దీని ద్వారా పోలీసు స్టేషన్లను అవినీతిరహితంగా ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు పలువురు పోలీసు అధికారులు పేర్కోంటున్నారు.

థర్డ్ పార్టీ సర్వే

పోలీసు స్టేషన్లలో జరుగుతున్న తతంగంపై, పోలీసు అధికారులు, సిబ్బంది పనితీరుపై ఎప్పటికప్పుడు ప్రైవేటు ఏజన్సిల ద్వారా నిఘా పెట్టించడమో కాకుం డా, థర్డ్ పార్టీతో సర్వే చేయించేందుకు రాష్ట్ర పోలీసుశాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. పోలీసు స్టేషన్లలో జరుగుతున్న తతంగంపై స్వంతం గా ఉన్న నిఘా సంస్థలు తప్పుడు సమాచారాన్ని ఇస్తున్నట్లు రాష్ట్ర పోలీసుశాఖ దృష్టి కి వెళ్లినట్లు సమాచరం. దీంతో ప్రైవేటు ఏజన్సీల ద్వారా ఎప్పటికప్పుడు స్టేషన్లలో



జరుగుతున్న వ్యవహారాల రిపోర్టులను తయారు చేసి ఉన్నతాధికారులకు నివేది కలు పంపనున్నారు. ఈ నివేదికలో వచ్చిన ఆరోపణలు నిజమని తేలితే రేటింగ్ ఇవ్వనున్నారు. ఎస్‌హెచ్‌వోల పనితీరుపై కూడా ఏజన్సీల నిఘా ఉండనున్నట్లు సమాచారం. కేసుల పరిశోధన, భాధితులతో ప్రవర్తిస్తున్న తీరుపై నిఘా ఉంచనున్నారు.

రేటింగ్ ద్వారానే పోస్టింగ్‌లు

పోలీసు అధికారుల పనితీరుపై రాష్ట్ర పోలీసుశాఖ ప్రైవేటు ఏజన్సీల ద్వారా సర్వే చేయించి నిఘా పెట్టిన తర్వాతనే వారి పనితీరుపై ఇచ్చే రేటింగ్ ద్వారానే పోస్టింగ్‌లు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటి వరకు రాజ కీయ నాయకుల లేకలతో పోస్టింగ్‌లు సవారి ఆటలు ఇక సాగవు. ప్రైవేటు ఏజన్సీలు ఇచ్చే కాన్ఫిడేన్షియల్ రిపోర్టులోని రేటింగ్ ఆధారంగానే పోలిసు స్టేషన్ల కు అధికారులను నియమించనున్నారు. పోస్టింగ్‌ల విషయంలో రాజకీయ జోక్యం మితిమీరుతుండడంతో, దీనిని నియంత్రించడంతో పాటుగా ప్రజలకు జవాబుదారీగా ఉండేందుకు పోలీసుశాఖను సమూలంగా మార్చే పనిలో రాష్ట్ర పోలీసుబాస్, డీజిపి నిమగ్నమైనట్లు తెలుస్తుంది. ఇందులో భాగంగానే జిల్లాలో పర్యటిస్తు నివేదికనుల తయారు చేయాలంటూ ఆదేశాలను జారీచేస్తున్నారు.

3 నుండి విశ్వశాంతి బౌద్ధ వారసత్వ మహోత్సవం

వెలగపూడి, సూర్య బ్యూరో : తొలి ప్రపంచ శాంతి మహోత్సవానికి అమరావతి సిద్ధం అవుతోంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్క తిక శాఖ నేతత్వంలో ఫిబ్రవరి 3 నుండి ఆరవ తేదీ వరకు విజయవాడ స్వరాజ్య మైదానం వేదికగా జరగనున్న ఈ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. విశ్వశాంతి అమరావతి బౌద్ధ వారసత్వ మహోత్సవం పేరిట మునుపెన్నడూ జరగని రీతిలో మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుక ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నారు. సాధారణ బౌద్ధ ఉత్సవాలకు భిన్నంగా ఈ వేడుకలో విశ్వశాంతిని కాంక్షిస్తూ సుదీర్ఘమైన ఆన్‌లైన్ స్త్రూ పఠనం నిర్వహిస్తుండగా, ఇది ప్రపంచ రికార్డు కానుందని పర్యాటక, సాంస్క తిక శాఖ కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఈ సందర్బంగా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక అధారిటీ మహోత్సా వాలను పర్యవేక్షిస్తుండగా, సంస్ద సిఇఓ హిమాన్షు



శుక్లా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నారన్నారు. ప్రతి రోజూ ఉదయం ఏడు గంటలకు నగరంలో శాంతి యాత్ర జరగనుండగా, సాయత్రం ఐదు గంటల నుండి బౌద్ధ సాంస్క తిక కార్యక్రమాలకు స్వరాజ్య మైదానం వేదిక కానుంది. బైలకూపే బౌద్ధ నత్య ప్రదర్శన మూడు రోజుల కార్యక్ర మంలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. పద్మశ్రీ శోవన నారయణ్ అందిం చే శూన్యత-సామరస్యత నత్య ప్రదర్శన ప్రేక్షకులను సమ్మోహన పరుస్తుం దని నిర్వాహకులు వివరించారు. కార్యక్ర మంలో భాగంగా భాషా సాంస్క తిక, పర్యాటక శాఖ అఖిలప్రియ, ఉపసభాపతి మండలి బుద్ద ప్రసాద్, శ్రీలంకకు చెందిన భిక్కుని కుసుమ, మహాభోది- బెంగుళూరు ప్రధాన కార్యదర్శి ఆనంద భంతే, డాక్టర్ ధమ్మజోతి, డాక్టర్ ధమ్మ దజ ఆహుతులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఇండియన్ బిక్కుసంఘ్ - బోధ్‌గయా ప్రధాన కార్యదర్శి ప్రగ్యదీప్ భంతే, మహాబోధి సొసైటీ ఆప్ ఇండియాకు చెందిన ఎమ్. మేధంకర థేరో, అమెరికాకు చెందిన లియాన్ హంట్ తదితరులు వారసత్వ మహోత్సవంలో విశ్వశాంతిని కోరుతూ ప్రసంగిస్తారు. ఈ సందర్బంగా ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.

దేవీ పట్నం నుంచి పాపికొండల యాత్ర

అమరావతి, సూర్య బ్యూరో తూర్పుగోదావరి జిల్లా దేవీపట్నం మండలం అంగుళూరు వద్ద గోదావరి నదిలో జరుగుతున్న పోలవరం ప్రాజెక్టు పనుల కారణంగా పాపికొండల సందర్శనకు బయలుదేరే ప్రాంతాన్ని మార్పు చేశారు. ప్రస్తుతం అంగుళూరు నుంచి బోట్లు బయలుదేరుతుండగా బుధవారం నుంచి ఎగువ ప్రాంతంలోని దేవీపట్నం నుంచి యాత్ర ప్రారంభించారు. పశ్చిమ గోదావరి జిల్లా రామయ్యపేట నుంచి తూర్పుగోదావరి జిల్లాలోని అంగుళూరు వైపు గోదావరి మధ్యన అడ్డుకట్ట వేస్తున్నారు. దీంతో బోట్లు వెళ్లేందుకు మార్గం మూసుకుపోనుంది. దిగువ ప్రాంతంలోని బోట్లు, లాంచీలను దేవీపట్నం వైపు వెంటనే తరలించాలని మంగళవారం సాయంత్రం పోలవరం ప్రాజెక్టు అధికా రులు పర్యాటకశాఖ అధికారులు ఆదేశాలు జారీచేశారు. బోటు జూనియర్ సూపరింటెండెంట్ బి.రత్నరాజు మాట్లాడుతూ దేవీపట్నం నుంచి యాత్ర ప్రారంభించనున్న నేపథ్యంలో ఇబ్బందులు లేకుండా బోట్లు నిలపడానికి అనుకూల మైన ప్రాంతాన్ని ఎంపిక చేస్తామన్నారు.

సహస్రచండీ సహిత మహారుద్రయాగం

విజయవాడ, సూర్య బ్యూరో : గత పదకొండు రోజులుగా రాష్ట్రీయ సువిధ సేవా సమితి ఆధ్వర్యంలో అమెరికా టెక్సాస్ నగర వాస్తవ్యులు క్రేగ్ శాస్త్రి, జిల్ యోగిని దంపతుల సౌజన్యంతో శ్రీ శివ రామ భక్త మండలి సహాయ సహకా రాలతో నగరంలో జరుగుచున్న సహస్ర చండీ, మహా రుద్ర, నవగ్రహ, ప్రత్యంగిరా పారాయణ చండీ పారాయణ, నిత్యం లలిత, విష్ణు సహస్ర నామ పారాయణ, లక్ష్మీ గణపతి హోమాలు, చతుర్వేద పారాయణలు, గణపతి చతురావృత్తి తర్పణములు, చండీ మూలమంత్రం జపములు, శ్రీ చక్రార్చన సుందరకాండ పారాయణలతో బాటు శివ కళ్యాణం జ్యోతిర్లింగా ర్చన పూర్తిచేసి బుధవారం మహా పూర్ణాహుతితో ముగిసింది. ఈ రోజు వందలాదిమంది భక్తులు పూర్ణాహుతి కార్యక్రమంలో భక్తీ శ్రద్ధలతో పాల్గొన్నారు. రోజూ 70 మంది రుత్విక్కులచే యనమంద్ర మల్లయ్య శాస్త్రి, పొన్నపల్లి గణపతి, యనమంద్ర రామాకాంత్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమా లన్నింటినీ శ్రీ శివ రామభక్త మండలి కార్యవర్గం యస్.పి. రాజు పర్యవేక్షణలో అధ్యక్షులు డా సూర్య కుమార్ పమ్మి, కోశాధికారి టి.సురేంద్రబాబు, ఉపాధ్యక్షులు జింక చక్రధర్, పోలు సాంబశివ రావు, పి.వి. ప్రతాపాచారి, అవసరాల సీతారాముడు, సహాయకులు యస్.రామలక్ష్మి, దుర్గా మలేశ్వరి, నాగమణి, కిరణ్ కుమారి, కే.నారాయణ, కే.శ్రీనివాస్, జి. శ్రీనివాస్, దుర్గాప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి వేముల కోటేశ్వరరావులు సహాయ సహకారాలందించారు.



అక్టోబర్ నాటికి హైకోర్టు భవనాలు సిద్ధం

- ఏప్రిల్ 12, 13 తేదీల్లో సిటీ సమ్మిట్
- అమరావతిలో ఐటీ టవర్
- మే, జూన్‌లో అన్న క్యాంటీన్ల ప్రారంభం



అమరావతి, సూర్య బ్యూరో : ఈ ఏడాది అక్టోబర్ నాటికి అమరావతిలో హైకోర్టు భవనాలు అందుబాటులోకి రానున్నాయని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ తెలిపారు. రూ.110 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణ పనులు ఫిబ్రవరి ఆఖరులోగాని, మార్చి మొదటి వారంలో గాని ప్రారంభించ నున్నామన్నారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుతో కలిసి ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సీఆర్డీఏ సమావేశం బుధవారం జరిగిందన్నారు. ఈ సమావేశంలో హైకోర్టు భవన నిర్మాణం, తరలింపుపై ప్రధాన చర్చ జరిగినట్లు మంత్రి నారాయణ తెలిపారు. 4 ఎకరాల్లో జీ ప్లస్ 2 పద్ధతిలో రూ.110 కోట్లతో హైకోర్టు భవన సముదాయాలు నిర్మించనున్నామన్నారు. ప్రస్తుతం హైకోర్టు భవనాల డిజైన్లు తుదిదశలో ఉన్నాయన్నారు. ఈ డిజైన్లను హైకోర్టు న్యాయ మూర్తుల దృష్టికి తీసుకెళతామన్నారు. ఫిబ్రవరి ఆఖరులోగాని, మార్చి మొదటి వారంలోగాని హైకోర్టు భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. శాశ్వత పద్ధతిలోనే భవన నిర్మాణ పనులు చేపడతామన్నారు. అక్టోబర్ నాటికి హైకోర్టు భవనాలు పూర్తికానున్నాయన్నారు.

ఏప్రిల్ 12, 13 తేదీల్లో సిటీ సమ్మిట్...

విజయవాడలో ఏప్రిల్ 12, 13 తేదీల్లో సిటీ నిర్వహించనున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. పలు దేశాలకు చెందిన ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొననున్నారన్నారు. బుధవారం జరిగిన సీఆర్డీఏ సమావేశంలో సిటీ సమ్మిట్ నిర్వహణపై అధికారులకు సీఎం చంద్రబాబునాయుడు దిశా నిర్దేశం చేశారన్నారు. సమ్మిట్ నిర్వహణకు సంబంధించి లోగో, థీమ్ పై చర్చ జరిగిందన్నారు. ఈ సమ్మిట్ ను విజయవాడలో పలు ప్రాంతాలను పరిశీలిస్తున్నామన్నారు.

అమరావతిలో ఐటీ టవర్...

అమరావతిలో ఐటీ టవర్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ తెలిపారు. అమరావతిలో వసతి సౌకర్యం కల్పిస్తే, ఐటీ పరిశ్రమల స్థాపించడానికి అమెరికాకు చెందిన ఐటీ పారిశ్రామిక వేత్తలు ముందుకొచ్చారన్నారు. దీన్ని దష్టిలో పెట్టుకుని, సీఎం చంద్రబాబు 10 లక్షల చదరవు అడుగుల నిర్మాణంలో రెండు భవనాలు నిర్మించాలని నిర్ణయించారన్నారు. దీనిపై సమగ్రమైన వివరాలు అందించాలని సీఎం చంద్రబాబు , సీఆర్డీఏ అధికారులను ఆదేశించారని మంత్రి తెలిపారు.

ఎన్టీఆర్ భారీ విగ్రహ డిజైన్లు రెడీ...

నీరుకొండపై ఏర్పాటు చేయదలిచిన మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ భారీ విగ్రహం ఏర్పాటుకు అవసరమైన డిజైన్లు రెడి అయినట్లు మంత్రి నారాయణ తెలిపారు. శుక్రవారం జరగనున్న కేబినెట్ భేటీలో ఈ డిజైన్లపై చర్చించి, ప్రజాభిప్రాయం సేకరణకు ఆన్‌లైన్‌లో పెట్టునున్నామన్నారు. మార్చి నుంచి ఎన్టీఆర్ విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్

పట్టణాల్లో ఉన్న ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 110 మున్సిపల్ శివారు ప్రాంతాల్లో ఉన్న కాలనీల్లో రోడ్లు, కాలువల నిర్మాణం కూడా చేపట్టనున్నామన్నారు. కాలువలు, రోడ్లు, మురుగునీటి శుద్ధి కోసం రూ. 11 వేల కోట్లు వ్యయమయ్యే అవకాశముందని, పూర్తి స్థాయి ప్రణాళికలు అందజేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు.

నిరుపేదలకు ఉచితంగా ఇళ్లు

రాష్ట్రంలో నిరుపేదలకు ఉచితంగా ఇళ్ల నిర్మాణలు చేపట్టి అందజేయాలని ప్రభు త్వం భావిస్తోందని మంత్రి నారాయణ తెలిపారు. రైలు పట్టాలు, పట్టణాలకు దూరంగా పూరిపాకల్లో ఉండేవారికి అపార్టుమెంట్లు నిర్మించి ఇవ్వాలని నిర్ణయించామన్నారు. 203 చదరవు అడుగుల్లో రూ.4.60 లక్షలతో ఇళ్లను నిర్మించనున్నామన్నారు. వీటిలో రూ.4 లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించగా, మిగిలిన రూ.60 వేలు బ్యాంకుల నుంచి ఇప్పించనున్నామన్నారు. జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణంపై సీఆర్డీయే సమావేశంలో చర్చించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. శుక్రవారం రాష్ట్ర మంత్రి మండలి సమావేశంలో జర్నలిస్టుల ఇళ్ల నిర్మాణంపై తుది నిర్ణయం తీసుకోనున్నామన్నారు.

మే, జూన్‌లో అన్న క్యాంటీన్ల ప్రారంభం

రాష్ట్రంలోని 65 మున్సిపాల్టీల్లో 200 అన్న క్యాంటీన్లను మే లోగాని, జూన్‌లోగాని ఒకేసారి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సివిల్ సప్లయ్ ఆధ్వర్యంలో ప్రారంభిచనున్న ఈ క్యాంటీన్లను మున్సిపల్ శాఖ పర్యవేక్షించనుందన్నారు. అక్షయ్ ప్త్రా వంటి స్వచ్ఛంద సంస్థలకు అన్న క్యాంటీన్లలో భోజన సదుపాయం అందించే బాధ్యతలు అప్పగించనున్నామన్నారు. కూలీలకు, పట్టణాలకు వచ్చే రైతులకు అన్న క్యాంటీన్ల ద్వారా తక్కువ ధరకు మంచి భోజన సదుపాయం లభ్యమవుతుందన్నారు. అన్న కాంటీన్లతో పాటు మొదటి విడతగా 6 వేలకు పైగా విలేజ్‌మాల్స్‌ను కూడా ఒకేసారి ప్రారంభించనున్నామన్నారు.

రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేసే మిల్లర్లపై కఠిన చర్యలు...

కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్)కు అందజేసే రేషన్ బియ్యాన్ని రీ సైక్లింగ్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లరావు హెచ్చరించారు. రైస్ మిల్లులో రీసైక్లింగ్‌ను అడ్డుకోడానికి విద్యుత్ వాడకాన్ని పరిగణలోకి తీసుకుంటామన్నారు. పీడీఎస్ బియాన్ని రీ సైక్లింగ్ చేసే మిల్లర్లకు పేమెంట్ నిలిపేయడమే కాకుండా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టంచేశారు. పీడీఎస్ బియ్యం రీ సైక్లింగ్ చేయకూడదని పశ్చిమ గోదావరి, కష్ణాజిల్లాల రైస్ మిల్లర్ల సంఘాలు తీర్మాణం చేశాయన్నారు. రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల మిల్లర్లు ఇటువంటి నిర్ణయం తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. థియేటర్ల ఎంఆర్పీ ధరలకంటే అధికంగా విక్రయించే యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లరావు హెచ్చరించారు. అవసరమైతే ఆయా థియేటర్ల లైసెన్లను కూడా రద్దు చేయడగానికి వెనుకాడబోమని స్పష్టం చేశారు. జనవరి 1 నుంచి డబుల్ ఎంఆర్పీ ధరలు ఉండడానికి వీల్లేదన్నారు.

30 లక్షలా 10 వేల టన్నుల ధాన్యం కొనుగోలు...

రాష్ట్రంలో ఇప్పటివరకూ 30 లక్షలా 10 వేల టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లరావు తెలిపారు. ఖరీఫ్‌కు సంబంధించి 43 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. రైతులకు 48 గంటల్లో పేమెంట్ చెల్లిస్తున్నామన్నారు. రైతులకు మద్దతు ధర అందించా లనేది సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు.

భూ-సేవ ద్వారా సమగ్ర భూమి సమాచారం



అమరావతి, సూర్య బ్యూరో : ఒక్క క్లిక్‌తో భూమికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని అందించే భూసేవ పథకాన్ని ప్రవేశపెడు తున్నాం. రాష్ట్రంలోని పట్టాదారుని భూ భాగానికి ఆధార్ తరహాలో భూధార్ విశిష్ట సంఖ్యను అందజేస్తామన్నారు ఉపముఖ్యమంత్రి కే.ఈ క్రిష్ణమూర్తి సచివాలయం వేదికగా భూసేవ, ఆటో మ్యుటేషన్ ప్రక్రియకు సంబంధించి రెవెన్యూ ఉన్నతాధికారులు ఉపముఖ్యమంత్రికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో రెవెన్యూ, ఐటి, ఎన్ఐసి ఉన్నతాధాకారులు పాలొన్నారు. రాష్ట్రంలో భూ వాదాలు అరికట్టడంతోపాటు రాష్ట్రంలోని భూముల సమగ్ర సమాచారం ఒకేచోట లభ్యమయ్యేలా భూసేవ ప్రవేశపెట్టామన్నారు. ప్రాజెక్టులో భాగంగా రాష్ట్రంలోని ప్రతి పట్టాదారుని భూభాగానికి జియో ట్యాగింగ్ చేసి 11 అంకెలతో ఒక సంఖ్య ఇస్తారని, ఈ సంఖ్య ఆధారంగా భూమికి సంబంధించిన సమగ్ర సమాచారాన్ని తెలుసుకోవచ్చన్నారు. జియో ట్యాగింగ్ చేసిన వెంటనే 99 సంఖ్యతో ప్రారంభమయ్యే తాత్కాలిక భూధార్ నెంబర్ ఇస్తామని, భూవివరాలను సమగ్రంగా విశ్లేషించి అవి సక్రమంగా ఉన్నాయని నిర్ధరించుకున్న తరువాత రాష్ట్ర సెన్సస్ కోడ్ 28తో ప్రారంభమయ్యే పర్మినెంట్ భూధార్ నెంబర్ అందిస్తారు. ప్రభుత్వ భూములను సులువుగా గుర్తించే విధంగా విశిష్ట సంఖ్య రెండు సున్నాలతో ప్రారంభం అవుతుందన్నారు. రైతుల సమయం, డబ్బు ఆదాచేయాలనే ఉద్దేశంతోనే ఆటో మ్యుటేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టామని ఉపముఖ్యమంత్రి కే.ఈ క్రిష్ణమూర్తి అన్నారు. రిజిస్ట్రేషన్ జరిగిన తరువాత సంబంధిత భూమి రిజిస్ట్రేషన్‌కి సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చని, అన్ని అభ్యంతరాలు పరిష్కారం అయిన తరువాతే రెవెన్యూ రికార్డుల్లో శాశ్వత ఖాతా ఇస్తామన్నారు. గడచిన మూడు సంవ త్సరాలలో రెవెన్యూ శాఖలో అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగింది. రెవెన్యూ శాఖలో మేము తీసుకొచ్చిన ఈ- పంట, లోన్‌ఛార్జ్ క్రియేషన్ మాడ్యూల్ ఈ పట్టాదారు పాసువుస్తకం, టైటిల్‌డీడ్‌కు జాతీయ స్థాయిలో ఈ గవర్నన్స్ క్యాట గిరీ కింద అవార్డులు వచ్చాయన్నారు.

వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు అవకాశాలు



విజయవాడ, సూర్య బ్యూరో : రాష్ట్రంలో వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేసే పారిశ్రామిక వేత్తలకు పరిశ్రమలు పెట్టడానికి అనుకూలతతోపాటు విస్తారమైన మార్కెట్ అవకాశాలు రాష్ట్రంలో విస్తృతంగా ఉన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం నగరంలో వ్యవసాయ, ఉద్యాన పరిశ్రమల ఏర్పాటుపై పారిశ్రామికవేత్తల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ యంత్ర పరికరాల తయారీకి ముందుకు వచ్చే సంస్థలకు మంచి అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో పాటు తగిన విధంగా సబ్సిడీలు ఇచ్చి ప్రోత్సహించాలని కృషి చేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బిందు సేద్యంలో భారతదేశంలో మొదటి స్థానంలో మరియు సూక్ష్మనీటిసాగు పథకం విస్తీర్ణంలో రెండవ స్థానం లో ఉన్నారు. వివిధ పంటల సాగుకు కావలసిన యంత్ర పరికరాలు మరియు ట్రాక్టర్లు, రోటోవేటర్లు, వరినాట్ల యంత్రాలు, పవర్ టిల్లర్లు, పంట నూర్పిడి యంత్రాలు, పంట కోత యంత్రాలు రైతులకు కస్టంహైరింగ్ సెంటర్ల ద్వారా అందుబాటులో ఉండుటకు వీటిని తయారు చేసే కంపెనీలను కృష్ణపట్నం ఓడరేవు దగ్గరలో వ్యవసాయ యాంత్రీకరణ పార్కును ఏర్పాటు చేయు టకు వివిధ కంపెనీల ప్రతినిధులతో శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమెరికాకు చెందిన ఐయోవా స్టేట్ యూనివర్శిటితో ఎంవోయూ కుదుర్చు కోవడం ద్వారా రూ.680 కోట్లతో 600 ఎకరాలలో మెగావుడ్ పార్కును కర్నూలులో ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశ్రామికవేత్తల శిబిరం కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమీషనర్ హరి జవహర్‌లాల్, సూక్ష్మసాగు నీ పరికరాల తయారీ కంపెనీల ప్రతినిధులు, వ్యవ సాయ యాంత్రీకరణ పరికరాల పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

పేదల కోసం సంక్షేమ పథకాలు అమలుకు కృషి

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్



విజయవాడ, సూర్య బ్యూరో : గతంలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వం పేదవారి కోసం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తు వారి అభివృద్ధికి కృషి చేస్తుందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం నగరంలో పత్రికా సమాచార కార్యాలయం ఆధ్వర్యంలో వార్తాలాప్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కామినేని జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ పత్రికా సమాచార కార్యాలయం ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ విలేకరులకు ఒక రోజు వర్క్‌షాప్ ఏర్పాటు చేయడం వలన వార్తలు రాసేటపడు ప్రభుత్వ పథకాల పట్ల వారికి అవగాహన ఏర్పడుతుందన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలల్లోకి తీసుకుని వెళ్ళేందుకు పత్రికా సమాచార కార్యాలయం ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడమే కాకుండా వాటిని సద్వినియోగం చేసుకునేలాగా పత్రికా సమాచార కార్యాలయం వార్తాలాప్‌ల ద్వారా కృషి చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్ ద్వారా 2019 అక్టో బర్ 2 నాటికి 62,009 కోట్ల రూపాయలతో మరుగుదొడ్ల నిర్మాణం, మంచి నీటి సరఫరా, పరిశుభ్రత, నదులలో కాలుష్య నివారణ మొదలగు పారిశుద్ధ్య కార్యక్రమాలకు ఉద్దేశించి ప్రారంభించడం జరిగిందన్నారు. పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ శ్రమయేవ జయతే పథకం నీరాం చల్, విద్యాంజలి, రాష్ట్రీయ గోకుల్ మీషన్, డిజిటల్ ఇండియా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ప్రధానమంత్రి అవాస్ యోజన, దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామజ్యోతి యోజన, మేకిన్ ఇండియా, ప్రధానమంత్రి కృషి సంచాయ్ యోజన, స్టాండప్ ఇండియా లాంటి తదితరమైన ఎన్నో పథకాలను కేంద్రం పేద ప్రజల సంక్షేమం కోసం తీసుకువచ్చి అమలు చేస్తుందన్నారు.

పత్రికా సమాచార కార్యాలయం ఆడిషనల్ డిజి టి.వి.కె రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల విలేకరులకు ఉపయోగపడే విధంగా 2, 3 నెలలకు ఒకసారి ప్రతి జిల్లాలో వార్తాలాప్‌లు ఏర్పాటు చేయడం జరుగు తుందన్నారు. వార్తాలాప్ కార్యక్రమంలో హైదరాబాద్ పిఐబి డిప్యూటి డైరెక్టర్ పాముల రత్నాకర్, పిఐబి విజయవాడ మీడియా అండ్ కమ్యూనికేషన్ అధికారి టి.హెన్రీరాజ్, పిఐబి అధికారులు శ్రీరామ్, శివచరణ్ రెడ్డిలు, డిప్యూటి డైరెక్టర్ దూరదర్శన్ జి.సురేష్‌కుమార్, ఎ.ఎన్.యూ అసిస్టెంట్ ప్రొఫెసర్ అనీత, గ్రామీణ, పట్టణ జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రైతుల సంక్షేమం, ఉద్యోగుల శ్రేయస్సే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- ఎపి అగ్రికల్చర్ ఎంప్లాయీస్ సర్వీస్ అసోసియేషన్ 27వ కౌన్సిల్ సమావేశాలు
- మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి




విజయవాడ, సూర్యబ్యూరో : రాష్ట్రంలోని రైతుల సంక్షేమంతో పాటు ఉద్యోగుల శ్రేయస్సే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని, వ్యవసాయ శాఖలో ఖాళీలను భర్తీ చేయడంతోపాటు ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. నగరంలో రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఎ.పి.అగ్రికల్చర్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ 27వ కౌన్సిల్ సమావేశాలలో బుధవారం మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఎ.పి.అగ్రికల్చర్ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డీ ఇక్బాల్ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 62 శాతం మంది జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తు న్నారన్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంట పుణ్యమా అని ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని, అటువంటి రైతులకు ఎంత సేవ చేసినా రుణం తీరదన్నారు. రాష్ట్రంలోని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. వ్యవసాయ రంగంలో ఆధునిక, సాంకేతిక పరి జ్ఞానాన్ని రైతులకు అందుబాటుల్లోకి తీసుకురావడం జరిగిందని, అగ్రికల్చర్ మెకనైజేషన్‌కు 500 కోట్ల రూపాయలు మంజూరు చేయడంతో పాటు సూక్ష్మ, బిందు సేద్యానికి 740 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వ వాటాతో కలిపి మొత్తం 1180 కొట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయశాఖ ప్రత్యేక కమీషనర్ డా.హరిజవహర్‌లాల్ మాట్లాడుతూ వరి వంగడాల దిగుబడిలో జాతీయ స్థాయిలో రాష్ట్రం ప్రథమ స్థానాన్ని పొంద డం గర్వకారణమన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలకు కలిపి వివిధ అంశాలలో 39 అవార్డులు పొందగా కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మ్రామే వ్యవసాయ రంగం ప్రథమ స్థానాన్ని పొందిందన్నారు. ఇది వ్యవసాయ శాఖ ఉద్యోగుల సమిష్టి కృషి ఫలితమేనన్నారు. ఎ.పి.ఎన్.జి.వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. అశోక్‌బాబు మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో మినిస్టీరియల్ ఉద్యోగులు కీలకపాత్ర వహిస్తున్నారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దూరదృష్టితో వ్యవసాయం, జల వనరుల శాఖలపై ప్రత్యేక దృష్టి సారించడంతో ఈ ఏడాది అధిక దిగుబడు లతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతుందన్నారు. కౌన్సిల్ సమా వేశా లలో శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ వి. వి. విజయలక్ష్మి, జి. వినయ్‌చంద్, ఎ.పి.ఎన్.జి.వో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ చంద్రశేఖరరెడ్డి, ఎ.పి అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ అమరావతి అధ్యక్షులు డా. కె. కమలాకర శర్మ, కార్యదర్శి డి.ప్రవీణ్, వివిధ శాఖల ఉద్యోగ సంఘాల నేతలు బండి శ్రీనివాసరావు, సి.హెచ్.ఎల్.వి ప్రసాద్, రాష్ట్రానికి చెందిన 13 జిల్లాల వ్యవసాయశాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

గుంటూరు మీదుగా ప్రత్యేక రైళ్లు

గుంటూరు, సూర్య బ్యూరో : ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదుగా మరికొన్ని రైళ్లను నడిపేందుకు దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. ట్రైన్ నెంబర్ 07243 విజయవాడ- రాయ్‌చూరు ప్రత్యేక రైలు ఫిబ్రవరి 1, 8, 15, 22 తేదీల్లో (గురువారం) రాత్రి 11.10 గంటలకు బయలుదేరి గుంటూరుకు అర్ధరాత్రి 12.01కి, నరసరావుపేటకు 12.54కు, దొనకొండ, మార్కాపురం రోడ్, డోన్, మద్దికెర, గుంతకల్లు, ఆధోని, మంత్రాలయం రోడ్ మీదగా మరుసటి రోజు ఉదయం 11.30 గంటలకు రాయ్‌చూర్ చేరుకొంటుంది. నెంబర్ 07244 రాయ్‌చూర్-విజయవాడ ప్రత్యేక రైలు ఫిబ్రవరి 4, 11, 18, 25 తేదీల్లో (ఆదివారం) సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు వేకువజామున 4.05కు గుంటూరు, 5.30 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. నెంబర్ 07246 రాయ్‌చూర్- కాకినాడ టౌన్ ప్ర త్యేక రైలు ఫిబ్రవరి 2, 9, 16, 23 (శుక్రవారం) తేదీ ల్లో సాయంత్రం 5.30 గంటలకు బయలుదేరి మరుసటి రోజు వేకువజామున 3.55కు గుంటూరు, 5 గంటలకు విజయవాడ, ఉదయం 11.25 గంటలకు కాకినాడ టౌన్‌కు చేరుకొంటుంది. నెంబర్ 07245 కాకినాడ టౌన్ -రాయ్‌చూర్ ప్రత్యే క రైలు ఫిబ్ర వరి 3, 10, 17, 24 (శనివారం) తేదీల్లో మధ్యాహ్నం 1.40కి బయలుదేరి బీమవరం మార్గంలో రాత్రి 8 గంటలకు గుంటూరుకు చేరుకొంటుంది.

పెన్‌జాప్ నూతన కార్యవర్గ ఎన్నిక



విజయవాడ, సూర్యబ్యూరో : ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (పెన్‌జాప్) అమరావతి కేపిటల్ రీజియన్ కమిటీని రాష్ట్ర సంఘ కార్యవర్గ సభ్యుల ఎన్నిక నగరంలో జరిగింది. రాష్ట్ర అధ్య క్షులు బడే ప్రభాకర్ ఓ ప్రకటనలో విడుదల చేశారు. అధ్యక్షులుగా తాడి రంగారావు, ప్రధాన కార్యదర్శిగా బి.వి. కె. కుటుంబరావు, కోశాధికారిగా టి. రంగారావు, ఉపాధ్యక్షులుగా పి.కిరణ్ కుమార్, ఎ.దుర్గాప్రసాద్, కోటేశ్వర రావు, నరహరశెట్టి శ్రీహరి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా ఎ.ఎన్.ఐ. శంకర నారాయణ, ఎన్.గంగాధర్, కార్యదర్శులుగా అప్పికట్ల శ్రీనివాస్, వుల్ల మధు, చింతల సురేంద్ర, ఎన్.అశోక్‌కుమార్, మహిళా కార్యదర్శిగా ఎన్. అమృత వర్షిణి, జాయింట్ సెక్రటరీలుగా జి.శ్రీనివాస్, పి. దుర్గాభవాని, జి.రంగబాబు, షేక్ ఫర్హానా, కమిటీ సభ్యులుగా బి. రవీంద్ర కుమార్, ఆర్.శ్రీనివాస్ తదితరులున్నారు. ఈ నూతన కమిటీకి దశాసహస్ర సభ కేసరి పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ తుర్లపాటి కుటుంబరావు అభినందనలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు బడే ప్రభాకర్ మాట్లాడుతూ ప్రతి జర్నలిస్ట్ సంక్షేమానికి కృషి చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా వుంటూ పాత్రికేయుల విలువలు కాపాడుతూ ప్రజా సమస్యల కోసం, ప్రతి జర్నలిస్ట్ హక్కులు, సమస్యల కోసం ఎప్పుడూ పోరాడటానికే సిద్దంగా వుంటామన్నారు.

రైతు బాంధవ్యుడు నరసింహారాజు



చింతలపూడి / లింగ పాలెం, మేజర్‌న్యూస్ : వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి జెట్టిబోయిన నంసింహా రాజు రైతు బాంధవ్యుడు అని వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడిఏ) డా. పి. జి. బుజ్జి బాబు అన్నారు. నరసింహా రాజు వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేస్తూ జనవరి 23న గుండె పోటుతో మృతి చెందారు. బుధవారం లింగపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సంతాప సభను ఏపీఎన్జీవో అసోసియేషన్ మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చింతలపూడి నియోజకవర్గ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు అబ్రార్ హుస్సేన్ అధ్యక్షతన సంతాప సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఎంపీడీవో మోచర్ల కృష్ణకుమారి, వ్యవసాయ శాఖ అధికా రులు ప్రదీప్‌కుమార్, ముత్యాల రావు, సిహెచ్. వెంకటేశ్వరరావు, వ్యవసాయ విస్తారణ అధికారుల సంఘం జిల్లా నాయకులు గంగధార్‌రావు, పశువైధ్యాధికారి డా. జొన్నలగడ్డ లింగయ్య, యంఈవో, ఎంపీపీవోలు, ఎన్జీవో నాయకులు, జిల్లా వైద్య ఉద్యోగుల సంఘ కార్యదర్శి అప్పారావు, సీనియర్ జర్నలిస్టు లంకా దేవిద్ద తదితరులు జెట్టి బోయిన నరసింహారాజు సేవలను కొనియాడారు. నరసింహా రాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు.

అటవీ నర్సరీలను అటవీ సేవా కేంద్రాలుగా అభివృద్ధి

- నర్సరీలు 'వనమిత్ర'గా నామకరణం
- అటవీ ఉత్పత్తులు, విక్రయాలు అధికంగా పెరగాలి
- రాష్ట్రంలోని అటవీ శాఖ గెస్ట్‌హౌస్‌లను ఆధునీకీకరించాలి
- అధికారుల సమీక్షలో రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు



అమరావతి, సూర్యప్రతినిధి : అటవీ నర్సరీలను అటవీ సేవా కేంద్రాలుగా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర పర్యావరణం, అడువులు, శాస్త్ర, సాంకేతిక శాఖా మంత్రి శిద్ధా రాఘవ రావు తెలిపారు. వీటికి 'వనమిత్ర' అని నామకరణం చేసినట్లు వెల్లడించారు. వనమిత్రా కార్యక్రమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులకు సమీపంలో గల 20 అటవీ శాఖ నర్సరీలను ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. వనమిత్రలను ప్రజల వినియోగార్థం ఈ ఏడాది నాటికి అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. అటవీ శాఖ ఉన్నతాధికారులతో మంగళవారం ఉదయం సచివాలయంలోని తన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలోని రావివలస, తామరాపల్లి, విజయనగరం జిల్లాలోని బొండపల్లి, కంకటాపల్లి, విశాఖపట్నం జిల్లాలోని యెండాడ, పశ్చిమ గోదావరి జిల్లాలోని అన్నవరం, తలుపులమ్మ లోవా, పశ్చిమ గోదావరి జిల్లాలోని తడికలపూడి, వెంకటరామన్న గూడెం, కృష్ణా జిల్లాలోని బత్తులవారి గూడెం, ప్రకాశం జిల్లాలోని మేదరమెట్ల, పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మంగమూరు, వెంకటాపురం, కర్నూలు జిల్లాలోని ఏనుగుమర్రి, బనవాసి, అనంతపురం జిల్లాలోని మ్నాలిలను అటవీ సేవా కేంద్రాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. వీటిని అటవీ నర్సరీలుగా కొనసాగిస్తూ పర్యావరణ ఉద్యానవనం, థీమ్ పార్క్, విత్తన కేంద్రాలు (విత్తనాల సేకరణ, ప్రాజెసింగ్) లుగా అభివృద్ధి చేయడంతో పాటుగా అటవీ ఉత్పత్తులను కూడా విక్రయించనున్నారు. పర్యాటకుల సౌకర్యార్థం రెస్టారెంట్ (వనరుచి) టాయిలెట్స్ సౌకర్యాలు కల్పించనున్నారు. గిద్దలూరు ఫారెస్ట్ డివిజన్ కార్యాలయాలన్ని, రాష్ట్రంలోని అటవీ శాఖ గెస్ట్ హౌస్‌లను ఆధునీకరించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో పీసీసీఎఫ్ పి. మల్లిఖార్జునరావు, సీసీఎఫ్ ఏకె జర్హా తదితరులు పాల్గొన్నారు.




కాకతీయ శిల్పకళకు 'కొత్త సొబగులు'

ఓరుగల్లు కోట చరిత్ర 8వ శతాబ్ధం నుండి 13వ శతాబ్దం వరకు కొనసాగింది. ఈ కోట 15 మంది కాకతీయ చక్రవర్తుల పాలనలో క్రమ క్రమంగా దుర్భేద్యమైన కోటగా అద్భుత నిర్మాణాలతో నిర్మించబడి కొన్ని వందల ఏళ్ళపాటు ఎంతో వైభవంగా కొనసాగింది. చివరికి ప్రతాపరుద్రుడు (1289-1323)తో ఈ కోట చరిత్ర అంతం అయింది. ఓరుగల్లు కోట వరంగల్ రైల్వే స్టేషన్‌కు 2 కి.మీ. దూరంలోనూ, హన్మకొండ నుండి 12 కి.మీ. దూరం లో ఉంది. ప్రస్తుతం నాటి ఘన చరిత్రకు ఆనవాళ్లుగా మిగిలిన కొన్ని అవశేషాలు మాత్రమే కానవస్తాయి. ఎంతో ప్రసిద్ధిగాంచిన ఈ వరంగల్ కోట కీర్తి తోరణం ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిహ్నంగా వాడుకలో ఉంది. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక రాజధానిగా విలసిల్లుతున్న వరంగల్ మరిన్ని కొత్త సొబగులు అద్దుకోనున్నది.

ఇలా వెళ్లాలి

విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్లు రైలు మార్గంలో వరంగల్ చేరుకోవచ్చు. అలాగే హైదరాబాద్ నుంచి నాగపూర్, ఢిల్లీ వెళ్లే రైళ్లులో ఖాజీపేట స్టేషన్‌లో దిగి వెళ్లవచ్చు. వరంగల్ రైల్వే స్టేషన్‌కు 2 కి.మీ. దూరంలోనూ, హన్మకొండ నుండి 12 కి.మీ. దూరంలోనూ ఉంది. ఇక్కడి ప్రయివేటు వాహనాలతో పాటు రవాణ శాఖకు చెందిన బస్సుసౌకర్యం కూడా ఉంది. ఈ సారి సెలవుకి వరంగల్ ట్రిప్ ఖరారు చేసుకోండి. హాల్ట్ చేయాలనుకునేవారికి వరంగల్ పట్టణంలో మంచి వసతి గృహాలు, లాడ్జిలు ఉన్నాయి. మన చరిత్రని భావితరాలకు అందించాలంటే మన పిల్లలకి ఇలాంటి చారిత్రిక ప్రాంతాలను చూపించడం అవశ్యం. అత్యవసరం కూడా.

క్రీ.శ. 750 నుండి 1323 వరకు అంటే 573 సంవత్సరాల పాటు తెలుగు జాతిని ఏకం చేయటంతో పాటు గొప్ప వైభవాన్ని చవిచూసిన వరంగల్ కోటకు తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంది. ఈ కోటను పరిరక్షించడానికి తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే ప్రయత్నాలు ప్రారంభించింది.



పూర్వవైభవానికి కృషి

అయితే ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల కారణంగా కు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు, నాటి రాజసం మళ్లీ ఉట్టిపడేలా చూసేలా ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. ప్రపంచ శిల్పకళా విశ్వవిద్యాలయంగా కీర్తిపొందిన కాకతీయ శిల్ప కళాసంపదకు మరింత గుర్తింపు తెచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

హృదయ్ కింద గుర్తింపు కోసం దేశంలోని అనేక చారిత్రక ప్రాంతాలు పోటీపడినప్పటికీ వరంగల్ కోట వాటిని అధిగమించి ఫలితం దక్కించుకుని నిధులు అందుకోవటం, కేంద్ర పురావస్తు శాఖ అనుమతులివ్వడంతో పనులు చక చకా ప్రారంభమై పూర్తి కావచ్చాయి. ఖిల్లా వరంగల్‌కు పూర్వవైభవం తీసుకురావడంతో పాటు భద్రకాళి షోర్బండ్ నిర్మాణం, కాజీపేట దర్గా, వేయి స్తంభాల గుడి ప్రాంతాలను మరింత ఉన్నతంగా తీర్చిదిద్ది ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చుకోవటం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చన్న రాష్ట్రప్రభుత్వ అంచనాలకు తగ్గట్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించినప్పటి నుంచి దేశ, విదేశీ పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతూ వస్తోంది. భవిష్యత్తులో హృదయ్ కింద చేపట్టే పనులు పూర్తయితే తెలంగాణ పర్యాటక రంగంలో వరంగల్ ముఖద్వారంగా ఉండటం వల్ల ప్రపంచ పర్యాటకులను రాష్ట్రానికి మరింతగా ఆకర్షించాలన్న లక్ష్యంతో ప్రణాళికలు రూపొందుతున్నాయి. మరోవైపు తెలంగాణ సర్కారు.. మ్యూజియం నిర్మాణానికి నిధులు కేటాయించడమే కాకుండా, పనుల్లో జాప్యాన్ని నివారించడంతో ప్రభుత్వ వేగవంతమైన చర్యలతో కేంద్రం కూడా హృదయ్ పథకం కింద వరంగల్ ఖిల్లాని మరింత అభివృద్ధి పరిచేందుకు అంగీకరించింది. కేంద్రం హృదయ్ పథకం కింద వెచ్చించే నిధులతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించే నిధులు కలిపి ఒక్క వరంగల్ ఖిల్లాలోనే రూ. 20.5కోట్లను ఖర్చు చేసేందుకు ముందుకు రావటంతో గత వైభవం సంతరించుకుంటుందనటంలో సందేహం లేదు. ఈ క్రమంలోనే విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా గుండు చెరువు దగ్గర 30 ఎకరాల స్థలంలో అత్యాధునిక సౌకర్యాలతో పర్యాటకులను విశేషంగా ఆకర్షించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ఇక్కడ కాటేజీలు నిర్మించి, పర్యాటకులు రాత్రి పూట బస చేసే కేంద్రంగా మార్చాలని యంత్రాంగం నిర్ణయించింది.

రాజులు రాజవంశాలు అంతరించినా, వారందించిన శిల్పకళా వైభవం,కోటలు, చెరువులు ప్రజలకు వారసత్వంగా అందాయి. వాటిలో తెలంగాణలోని వరంగల్ కోట ఒకటి. 15 మంది కాకతీయ చక్రవర్తుల పాలనలో దుర్భేద్యమైన కోటగా అద్భుత నిర్మాణాలతో నిర్మించబడి కొన్ని వందల ఏళ్ళపాటు ఎంతో వైభవంగా కొనసాగిన ఓరుగల్లు కోట నిర్మాణాన్ని కాకతీయ గణపతిదేవ చక్రవర్తి ప్రారంభించాడు. 1199వ సంవత్సరంలో ఆయన కోట నిర్మాణాన్ని ప్రారంభించగా ఆయన కుమార్తె రాణీ రుదమ్రదేవి అప్రతిహతంగా కోట నిర్మాణాన్ని పూర్తి చేశారు. ప్రతాపరుద్రుడు (1289-1323)తో కోట చరిత్ర అంతం అయింది. కాకతీయుల కాలంలో ఈ కోట దాదావు 19 చదరవు కి.మీ. విస్తీర్ణంలో సువిశాల తోటలతో అనేక రాజభవనాలతో అద్భుత కళాకాంతులతో శోభిల్లు తుండేది. కాకతీయులు జైన మతం స్వీకరించాక అనేక జైన దేవాలయాలు కట్టించారు. వాటిఆనవాళ్ళు ఇప్పటికీ హన్మకొండ, గట్టురాళ్ళ గుట్టపైన కనిపిస్తా యి. ఇక్కడ జైన తీర్థంకరుల విగ్రహాలు అనేక జైన విగ్రహాలు విరిగిన శకలాలుగా మనకు దర్శనమిస్తాయి. అనంతర కాలంలో కాకతీయ రాజులు శైవమతాన్ని స్వీకరించి, హన్మకొండలో అద్భుత వేయి స్తంభాల దేవాలయాన్ని నిర్మించారు.రాజులు మారినా రాజ్యాలు చెక్కు చెదరొద్దు యుగాలు పోయినా తమ పేరు ప్రజలు మరువొద్దన్న ఓరుగల్లు రాజుల ఆకాంక్షకి తగ్గట్టుగానే ఓరుగల్లు కోట అందాలు నేటితరం వారిని కూడా అబ్బురపరుస్తుంటాయి. కానీ, కాలం మారిన కొద్దీ వారు అపురూపంగా పెంచి పోషించిన కళాసంపద క్రమంగా కనుమరుగవుతున్నాయి

అద్భుత శిల్పకళా సంపద..

కాకతీయుల రాజధాని ఓరుగల్లు కోటలో నాలుగు కాకతీయ తోరణాలు సమాన దూరాలలో ఠీవీగా నేటికీ నిలిచి వున్నాయి. ఈ తోరణాల మధ్య అనేక శిల్ప కళా ఖండాలు ఖండితమై మనకు దర్శనమిస్తాయి. ప్రతి శిల్పం ఒక గొప్ప కళాఖండంగా కనిపిస్తుంది. నున్నటి నల్లటిరాతిపై ఎంతో సున్నితంగా చెక్కిన ఎన్నెన్నో అద్భుత శిల్పాలు నాటి శిల్పుల అద్భుత ప్రతిభకు తార్కాణంగా నేటికీ నిలిచి ఉన్నాయి. ఆ శిల్పాలను స్పర్శించి ఆ శిల్పుల ప్రతిభను స్మరించుకొని అద్భుత అనుభూతికి లోన వుతాం. ఓరుగల్లు కోటలోని మహత్తర కట్టడాలలో స్వయంభూ శివాలయం ఒకటి. క్రీస్తు శకం 1162లో గణపతి దేవచక్రవర్తి ఈ ఆలయాన్ని నిర్మించారు. భూభాగం నుండి చూస్తే పుష్పాకారంలోని పైకప్పు నక్షత్రాకారంలో పోలినట్లు నల్లటి రాతితో నిర్మింపబడింది ఈ ఆలయం. గర్భగుడిలోని శివలింగం ఇతర దేవాలయాల్లోని శివలింగంకన్నా భిన్నంగా వుంటుంది కాకతీయ ప్రభువులు కళాపోషకులు, వారి పాలనలో గొప్ప గొప్ప సాహితీ వేత్తలు, సంగీత, నృత్య, శిల్ప కళాకారుల అద్భుత ప్రదర్శనలు ఈ కుష్‌మహల్‌లోనే కొనసాగేవట. కాకతీయ తోరణాలకు దగ్గరలోనే ఐదు ఎకరాల సువిశాల స్థలంలో విస్తరించిన కుష్ మహల్ కట్టడం పొడవు సుమారు 90 అడుగులు, 45 అడుగుల వెడల్పు 30 అడుగుల ఎత్తుతో ఈ రాతి కట్టడం చూడగానే ఆకట్టుకుంటుంది. దర్బారు పైకప్పును కొనదేలిన ఆర్చీలు మోస్తున్నట్లుగా ఉండి, ఆర్చీల మధ్యన కర్ర దూలాలు నిర్మించబడ్డాయి. నిజానికి పైకప్పును మోస్తున్నది ఈ రాతి దూలాలే. పెద్ద ప్రమాణంలో కనిపించే ఈ ఆర్చీలు మందిర అందాన్ని పెంచుతున్నాయి. ఆర్చీలముందు దర్వాజా లాంటి ఆర్చీ, దానిపైన అందమైన అల్లికలతో కూడిన కిటికీలు దర్బార్ శోభను మరింత పెంచాయి. దర్బారులోకి ప్రవేశించగానే ప్రాంగణం మరింత అందంగా కనిపిస్తుంది. నిజానికి ఈ మహల్ నిర్మాణం రెండంతస్తుల్లో రెండు వరుసల్లో ఉన్న స్తంభాలు మూడు పొడవాటి హాల్‌లను ఏర్పరుస్తున్నాయి. కింద, పైనున్న గదులు రాచ కుటుంబీకులకు చల్లని, స్వచ్ఛమైన గాలిని ఆస్వాదించేందుకు వీలుగా నిర్మించబడ్డాయి. ఈ మహల్ గోడలు చాలా వెడల్పుగా ఉండి బలిష్టంగా నిర్మించబడ్డాయి. అవి సుమారు 77 డిగ్రీలవాలుతో ఉండి కిందికి వేలాడుతున్నట్లుగా కన్పిస్తాయి. ఎత్తయిన ఈ భవనం పై భాగానికి ఎక్కడానికి మెట్లు కూడా ఉన్నాయి. కీర్తి తోరణాల మధ్య దొరికిన స్వయంభూ దేవాలయ శిథిల శిల్పాలను సైతం ప్రస్తుతం ఈ ఖుష్ మహల్‌లోనే భద్రపరిచారు. దర్బారు మధ్యలో అందమైన నీటి కుండం ఉంది. ఆనాడు రాచవర్గ ప్రజలకు ఎంతో ఆనందాన్ని, ఆహ్లాదాన్ని ఇచ్చేది కాబట్టే, ఈ మహల్‌కు ఖుష్ మహల్ అని పేరొచ్చింది. ఓరుగల్లు రాజుల నిర్మాణాలలో ప్రముఖంగా చెప్పుకోవాల్సినవి ఏకశిల గుట్ట గురించి. ఈ గుట్ట ఒక పెద్ద బండరాయి వలె వుంటుంది. అందుకే దీనికి ఆ పేరు వచ్చింది. దీన్ని ఒంటికొండ అని కూడా పిలుస్తారు. ఇది ఓరుగల్లు కోటలోని ఏకశిలా పార్కు పక్కన వుండే ఎత్తయిన కొండ. మెట్ల ద్వారా ఈ గుట్టమీదికి సులభంగా ఎక్కవచ్చు. ఈ గుట్టమీద శత్రువుల రాకను పసిగట్టడానికి నిర్మించిన పహారా భవనం ఉంది. లోపల నుండి ఉన్న మెట్ల ద్వారా ఈ భవనం పై భాగానికి వెళ్ళ వచ్చు. గుట్టకింద పార్కు పక్కన అందమైన చెరువు దాన్ని గుండు చెరువు అని పిలుస్తారు. ఇంత పెద్ద కొండ కోటలో ఉండటం వల్ల ఏకశిలా నగరంగా కూడా పిలిచేవారు.





శృంగార బావి

కాకతీయుల చరిత్ర అంటే కేవలం గుళ్ళు గోపురాలు, అపురూపమైన శిల్ప సంపద మాత్రమే కాదు. అబ్బురపరిచే ఇంజనీరింగ్ నైపుణ్యాలు కూడా కాకతీయుల సొంతం. బాహ్యప్రపంచానికి తెలియని ఈ అంతస్థుల బావి రహస్యమేమిటో తెలుసుకుందాం. వరంగల్ జిల్లాలో వెలుగుచూడని కాకతీయుల కాలం నాటి ఎన్నో కట్టడాలు అడుగడుగునా కనిపిస్తున్నాయి. ఇందులో బాహ్యప్రపంచానికి తెలియని రహస్యాలు ఎన్నో దాగున్నాయి. నేటి తరానికి తెలియకుండా క్రమంగా కనుమరుగయిపోతున్నాయి.

ఇందులో ప్రముఖంగా చెప్పుకోవలసిన ఇంజనీరింగ్ నైపుణ్యమే శృంగార బావి. కాకతీయులు 360 బావులు నిర్మించారని ప్రతీతి. అందులో ఈ అంతస్థుల బావి ఒకటి. ఈ బావిని 3అంతస్థులుగా నిర్మించారు. ఈ మూడు అంతస్తుల్లో 20 గదులు వుంటాయి. మొదటి అంతస్తులో 9 పిల్లర్లు, రెండవ అంతస్తులో 4 పిల్లర్లు, మూడవ అంతస్తులో 2 పిల్లర్ల తో నిర్మించబడినది.

శృంగార బావి లోనికి దిగి చూస్తే టైం మిషన్ లో వెళుతున్న ఫీలింగ్ కలుగుతుంది. రాణి రుదమ్రదేవితో సహా ఎందరో రాజులు, రాణులు ఇక్కడ స్నానమాచరించేవారు. ఈ బావి నుండి నేరుగా వేయిస్థంభాల గుడికి సొరంగ మార్గం కూడా వుండేది. అయితే వేయిస్థంభాల గుడిలో వున్న నీరు స్నానమాచరించుటకు నిషిద్ధం. ఈ నీరు కేవలం శివునికి అభిషేకం చేయటానికి మాత్రమే వాడాలి అందువలన ఇక్కడ స్నానం చేసి సొరంగ మార్గం ద్వారా వేయిస్థంభాల గుడికి వెళ్లి అక్కడ అర్చన చేసుకుని వచ్చేవారని చెప్తారు.

ఈ బావి యొక్క ప్రత్యేకత ఏమిటంటే ఇందులో రాచరికపు స్త్రీలు స్నానం చేస్తున్నప్పుడు ఎవరైనా వేరే వ్యక్తులు వచ్చినప్పుడు పైన రాగానే వాళ్ళ యొక్క నీడ క్రింద నీళ్ళల్లో వారి ప్రతిబింబం కనపడేది. అలా వారు ఏ అంతస్తులో వున్నా కూడా వారి ప్రతిబింబం నీటిలో కనపడేది. శృంగార బావి నిర్మాణం చాలా అద్భుతంగా కనిపిస్తుంది. ఇక్కడి శిల్పకళా శైలి, నాట్యభంగిమలు అందర్నీ ఆకట్టుకుంటాయి. మూడంతస్థులుగా నిర్మించి ఉండటం వల్ల ఈ బావిలోకి శత్రువులు ప్రవేశిస్తే క్రింది అంతస్తులో వున్నవారు వెంటనే పసిగట్టవచ్చును. శత్రువుల జాడ వెంటనే తెలుస్తుంది.

ఈ కట్టడం భౌతికశాస్త్రానికి సంబంధించిన అద్భుత కట్టడం. ఈ బావి ఎంత ఎండాకాలమైనా కూడా ఏ రోజూ ఎండిపోలేదు. వర్షాభావ పరిస్థితులు కరువురోజుల్లో కూడా శృాఎంగార బావిలో నీరు ఎండిపోకుండా, ఇంకిపోకుండా వుండటం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.

అల్లుడుగారి అరంగేట్ర చిత్ర ఆరంభం



మెగాస్టార్ చిరంజీవి అల్లుడు కళ్యాణ్ దేవ్ వెండితెర అరంగేట్రం ప్రముఖ నిర్మాణ సంస్థ వారాహి చలనచిత్రం ద్వారా చేస్తున్నారు. ఈ చిత్రం ప్రారంభోత్సవం సంస్థ కార్యాలయంలో లాంఛనంగా జరిగింది. రాకేష్ శశి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రంలో కళ్యాణ్ దేవ్‌కు జోడీగా "ఎవడే సుబ్రమణ్యం" ఫేమ్ మాళవిక నాయర్ నటించనుంది. పూజా కార్యక్రమాలు బుధవారం తెల్లవారుజామున వారాహి చలనచిత్రం ఆఫీసులో జరిగాయి. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి, ప్రముఖ దర్శకులు రాజమౌళి, ఎం.ఎం.కీరవాణి, ఎన్వీ ప్రసాద్, గుణ్ణం గంగరాజు, కళ్యాణ్ కోడూరి, అవసరాల శ్రీనివాస్ పాల్గొన్నారు. దేవుని పటాలపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి మెగాస్టార్ చిరంజీవి క్లాప్ కొట్టగా.. ఇండియాస్ టాప్ డైరెక్టర్ రాజమౌళి గౌరవ దర్శకత్వం వహించారు. ఎం.ఎం.కీరవాణి కెమెరా స్విచ్చాన్ చేశారు.

ఛలో సాధించబోయే విజయం అమ్మకు అంకితం

నాగశౌర్య



నేటి నవతరం హీరోల్లో టాప్ హీరో కావడానికి కావాల్సిన అర్హతలన్నీ కలిగిన కథానాయకుడు నాగశౌర్య. 'ఊహలు గుసగుసలాడే'తో హీరోగా మంచి ఎంట్రీ ఇచ్చిన శౌర్య ప్రతి సినిమాతో హీరోగా తన రేంజ్ పెంచుకుంటూ వస్తున్నాడు. అంతేకాదు.. తన కెరీర్ ని తను కోరుకునే విధంగా డిజైన్ చేసుకోవడానికి వీలుగా సొంత నిర్మాణ సంస్థ అవసరమని భావించి.. 'ఐరా క్రియేషన్స్' పేరుతో ఓ బ్యానర్ స్టార్ట్ చేసిన నాగశౌర్య.. ఆ బ్యానర్ నుంచి ప్రొడక్షన్ నంబర్ ఒన్‌గా వస్తున్న 'ఛలో' చిత్రంతో ప్రేక్షకులను పలకరించేందుకు వస్తున్నాడు. ఈ చిత్రం రేపు విడుదల కానున్న సందర్భంగా మీడియాతో ముచ్చటించారు. ఈ సినిమా కోసం తన మదర్ ఎంతో శ్రమించారని.. ఈ సినిమాతో తనకు తొలి బ్లాక్ బస్టర్ ఇస్తున్నారని.. అందుకే ఈ చిత్రాన్ని అమ్మకే అంకితం ఇస్తున్నామని తెలిపారు. ఈ యువ కథానాయకుడు ఇంకా ఏమన్నాడంటే..

వెంకీ నాకు మంచి స్నేహితుడు. జాదుగాడు సినిమా నుండి నాకు తెలుసు. అతనిపై నాకు నమ్మకం ఉంది. అతను చెప్పిన కథ నచ్చడంతో నమ్మకంగా చేసేశాను. నాతో సినిమా చేయాలని అతని మనసులో ఉన్నా బాగోదని నన్ను అడగలేదు. నేనే వేరే వాళ్ళ ద్వారా తెలుసుకుని మంచి కథ తీసుకురా చేద్దాం అన్నాను. ఇంతకు ముందు సినిమాల్లో దర్శకులు ఏం చెబితే అదే చేసేవాడిని. పెద్దగా ఇన్వాల్వ్ అయ్యేవాడ్ని కాదు. వాటి ఫలితంగా ఎదురుదెబ్బలు కూడా తిన్నాను. అందుకే కొంచెం ఎక్కువ బాధ్యత తీసుకుని ఈ కథ కోసం వెంకీతో కలిసి 8 నెలల పాటు కష్టపడ్డాను నాకు ఏదైనా నచ్చకపోతే వెంకీకి చెప్పి మార్పించుకునేవాడిని. నిజ జీవితంలో నేను ఎలా అయితే రఫ్‌గా, ఫన్నీగా ఉంటానో సినిమాలో కూడా అలానే ఉంటాను. డైరెక్టర్ వెంకీ కావాలనే నా పాత్రను అలా డిజైన్ చేశాడు. ఒక ఊరు కొన్ని కారణాల వలన తెలుగు, తమిళం అని రెండుగా విడిపోతుంది. రెండు ఊళ్లకు మధ్యన కంచె ఉంటుంది. ఎవరైన కంచె దాటితే సంప్రదాయం ప్రకారం చంపేస్తారు. అలాంటి ఊళ్లో నాకు పనేంటి అనేదే సినిమా. నిర్మాణ బాధ్యతలన్నీ అమ్మే దగ్గరుండి చూసుకుంది. మొదటి సినిమా కాబట్టి మొదట్లో ఏవీ తెలీక కొంత ఇబ్బందిపడినా తర్వాత తర్వాత తెలుసుకుని చేసుకున్నాం. షూటింగ్ మొదటి మూడు సీన్లు గుంటూరులో చేశాం. అవి చూశాక అమ్మకి ఫోన్ చేసి ప్రొడక్షన్ వాల్యూస్ చాలా తక్కువ స్థాయిలో ఉన్నాయని అన్నాను. అప్పటి నుండి అమ్మ అన్నింటినీ స్వయంగా దగ్గరుండి చూసుకుని సినిమా బ్రహ్మాండంగా వచ్చేలా చేశారు. ముందు ఎలాంటి టైటిల్ పెట్టాలో అస్సలు తోచలేదు. మా నాన్నేమో తొందరపెట్టేవారు. అలా ఒకరోజు కారులో వెళుతూ రామ్ చరణ్ బ్రూస్ లీ సినిమాలోని లే ఛలో పాట వింటున్నప్పుడు 'ఛలో' అయితే బాగుంటుందనిపించింది. 'కణం' రిలీజ్ ఎప్పుడనేది కచ్చితంగా తెలియదు. సాయి శ్రీరామ్‌తో సినిమాను ఫిబ్రవరి నెలాఖరులో స్టార్ట్ చేస్తున్నాం. అదొక లవ్ స్టోరీ. రెండున్నర ఏళ్ల క్రితమే ఆ సినిమా చేయాల్సింది. కానీ ఇప్పటికి కుదిరింది. దాని తర్వాత శ్రీనివాస్ అనే కొత్త దర్శకుడితో నర్తనశాల సినిమాను చేస్తాను. ఇవి కాకుండా మళ్ళీ మా బ్యానర్‌లో మరో సినిమా చేస్తున్నాం

అస్మైక యోగ తస్మైక భోగ రస్మైక రాగ హిందోళం!!



ఒక లైలా కోసం చిత్రంతో తెలుగు తెరంగేట్రం చేసిన పూజ హెగ్డే.. 'దువ్వాడ జగన్నాథం' చిత్రంతో దుమ్ము దులిపేసింది. ఆ చిత్రం తర్వాత ఎందుకో ఆశ్చర్యంగా పెద్ద హీరోల సరసన నటించే అవకాశాలు పూజకి రాలేదు. అయితే అందాకా గోళ్లు గిల్లుకుంటూ ఉండడం ఎందుకని బెల్లంకొండ శ్రీనివాస్ తో 'సాక్ష్యం' చేస్తుండడంతోపాటు.. మొహమాటానికి పోకుండా 'రంగస్థలం' చిత్రంలో రామ్ చరణ్‌తో ఐటెం సాంగ్ చేయడం పూజకి కలిసొచ్చింది. ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబుతో జత కట్టే సూపర్ ఛాన్స్ పూజా సొంతమయ్యింది. మహేష్ బాబుతో వంశీ పైడిపల్లి దర్శకత్వంలో అశ్వినీదత్‌తో కలిసి దిల్ రాజు నిర్మించే చిత్రంలో హీరోయిన్‌గా పూజ ఎంపికయ్యింది. ఈ చిత్రానికి గల మరో ప్రత్యేకత ఏమిటంటే.. ఇది మహేష్ బాబు 25వ చిత్రం కావడం.

ఎంటర్‌టైన్‌మెంట్‌తో ఇంటిలిజెంట్‌గా హిట్ కొట్టబోతున్నాం: సి.కళ్యాణ్



చాలా చిన్న స్థాయి నుంచి అంచెలంచలుగా అగ్ర నిర్మాత స్థాయికి ఎదిగిన వ్యక్తి సి.కళ్యాణ్. నందమూరి బాలకృష్ణతో కె.ఎస్.రవికుమార్ దర్శకత్వంలో 'జై సింహా' చిత్రాన్ని నిర్మించి నిర్మాతగా తన కెరీర్‌లోనే బెస్ట్ సక్సెస్ సాధించిన కళ్యాణ్.. నెల రోజుల వ్యవధిలో మరో భారీ బడ్జెట్ చిత్రాన్ని విడుదల చేస్తూ తన సత్తాను చెప్పకనే చెప్పుకుంటున్నారు. 'జై సింహా' జనవరి 12న విడుదలైతే.. వి.వి.వినాయక్ దర్శకత్వంలో సాయి ధరమ్ తేజ్ హీరోగా సి.కళ్యాణ్ నిర్మించిన 'ఇంటెలిజెంట్' ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ నేపథ్యంలో సి.కళ్యాణ్ మీడియాతో ప్రత్యేకంగా ముచ్చటించారు.

ఇంటిలిజెంట్ సినిమా ప్రారంభం రోజునే ఫిబ్రవరి 9న రిలీజ్ అని చెప్పటం జరిగింది. అనుకున్నట్లుగానే ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 9న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నాం. బాలయ్యబాబు టీజర్‌ని రిలీజ్ చేశారు. టీజర్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అలాగే యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ పాటల్ని లాంచ్ చేశారు. అన్ని పాటలకి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. మా చిత్రం టీజర్‌ని, సాంగ్స్‌ని ఆదరిస్తున్న బాలయ్యబాబు అభిమానులకు, ప్రభాస్ అభిమానులకు, సాయిధరమ్ తేజ్ అభిమానులకు ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు. 'ఇంటిలిజెంట్' చిత్రం ప్రీ రిలీజ్ ఫంక్షన్‌ని ఫిబ్రవరి 4న రాజమండ్రి ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్స్ వై జంక్షన్‌లో భారీ ఎత్తున జరుపుతున్నాం. ఈ ఫంక్షన్‌కి అందరి అభిమానులు విచ్చేసి సక్సెస్ చెయ్యాలని కోరుకుంటున్నాను. 'ఛలో' ప్రీ రిలీజ్ వేడుకలో మెగాస్టార్ చిరంజీవి 'ఇంటిలిజెంట్' టైటిల్ చాలా బాగుంది అని వున్నంత సేపు మా సినిమా గురించే మాట్లాడారు ఆయన. 'ఖైది నంబర్ 150' చిత్రం తర్వాత సాయిధరమ్ తేజ్‌తో సినిమా చేద్దాం అని వినయ్ నాతో చెప్పగానే ఓకే అని చెప్పాను. డబ్బుల కోసం ఏది పడితే అది చేసి క్యాష్ చేసుకునే అలవాటు వినాయక్‌కి లేదు. ఏ సినిమా చేసినా ఇష్టంతో, ప్రేమతో చేస్తాడు. కథ విషయంలో తను ఫుల్ శాటిస్ఫై అయ్యాకే సినిమా స్టార్ట్ చేస్తాడు. చాలా ఇంటిలిజెంట్‌గా ఈ చిత్రాన్ని తీశాడు. అభిమానుల అంచనాలకు మించి వుంటుంది. అలాగే సాయిధరమ్ తేజ్ కెరీర్ గ్రాఫ్‌లో గొప్పగా చెప్పుకునే విధంగా ఈ చిత్రం నిలుస్తుంది. పాటలు, ఫైట్స్ విజువల్‌గా అద్భుతంగా వుంటాయి. సినిమా ఎప్పుడు స్టార్ట్ అయ్యిందో ఎప్పుడు ఎండ్ అయ్యిందో కూడా తెలీకుండా మైమరచిపోయే విధంగా ఈ చిత్రం వుంటుంది. 'ఇంటిలిజెంట్'గా సినిమా తీశారని ప్రేక్షకులు ఫీలయ్యే విధంగా వుంటుంది. తేజ్ డ్యాన్స్‌లు ఇరగదీశాడు. అంతకు ముందు తేజ్ చిత్రాల్లో అన్నింటికంటే ఈ చిత్రంలో డ్యాన్స్ మూవ్‌మెంట్స్ బాగా చేశాడు. చిరంజీవిగారు బిగినింగ్‌లో ఎలా చేశారో తేజు అలా చేశాడని అన్పించింది. చాలా కష్టపడి కసితో చేశాడు. థమన్ చాలా మంచి పాటలు ఇచ్చాడు. మొత్తం నాలుగు పాటలున్నాయి. వినాయక్ చాలా బాగా చిత్రీకరించారు. మహోన్నతమైన వ్యక్తి ఇళయరాజాగారు, సీతారామ శాస్త్రిగారి చేతుల మీదుగా 'చమక్ చమక్' వీడియో సాంగ్‌ని భారీగా లాంచ్ చేస్తున్నాం. అది ఎప్పుడు అనేది చెప్తాను. వినాయక్ డైరెక్షన్‌లో ఫస్ట్‌టైమ్ సినిమా తీశాను. మేమిద్దరం డైరెక్టర్, ప్రొడ్యూసర్‌లా కాకుండా అన్నదమ్ముల్లా కలిసి మెలిసి వుంటాం. మా ఇద్దరి గొప్ప జర్నీ ఈ సినిమా. నిర్మాతగా ఎప్పుడూ టెన్షన్ పడకుండా డైరెక్టర్‌కి కావాల్సింది ఇస్తూ ఆడుతూ పాడుతూ షూటింగ్ చేశాం.

ప్రతి ఫైట్, ప్రతి సాంగ్‌ని చాలా రిచ్‌గా తీశాం. ఈ సినిమా యాక్షన్ సీన్స్ కోసం సెట్స్ కూడా వేశాం. అన్నీ చాలా గ్రాండియర్‌గా వుంటాయి. నాకు సాయిధరమ్ తేజ్ కంటే వరుణ్‌తో అటాచ్‌మెంట్ ఎక్కువ. అందుకే 'లోఫర్' చిత్రాన్ని చాలా కలర్‌ఫుల్‌గా, భారీగా తీశాం. 'ఇంటిలిజెంట్' సినిమాకి వరుణ్ 'తొలిప్రేమ'కి ఎలాంటి పోటీకాదు. అలాగే అన్నయ్య మోహన్‌బాబుగారు చాలా కష్టపడి 'గాయత్రి' సినిమా చేశారు. ఆ చిత్రం కూడా బాగా ఆడి డబ్బులు రావాలని కోరుకుంటున్నా. వాళ్ళ ఫ్యామిలీ నుండే నేను ఇండస్ట్రీకి వచ్చాను.'గాయత్రి' చాలా పవర్‌ఫుల్ టైటిల్. ఆ గాయత్రి దేవి ఆశీస్సులతో సినిమా మంచి సక్సెస్ అవ్వాలి. అన్ని సినిమాలు బాగా ఆడాలి. అప్పుడే ఇండస్ట్రీ బాగుంటుంది. థియేటర్స్‌కి ఆడియన్స్ మరింత మంది వస్తారు. అసిస్టెంట్ డైరెక్టర్‌గా నా కెరీర్ స్టార్ట్ అయ్యింది. మా గురువుగారు దాసరి దయవల్ల నేను ఇంతవాణ్ణి అయ్యాను. నా డైరెక్షన్‌లో సుమన్, జయసుధ, సుహాసిని కాంబినేషన్‌లో ప్లాన్ చేశాం. అనుకోని సంఘటనల వల్ల ఆ సినిమా క్యాన్సిల్ అయ్యింది. దాంతో నిర్మాతగా మారాను. అప్పట్నుంచీ ఇప్పటిదాకా 69 సినిమాలు చేశాను. 'ఇంటిలిజెంట్' 70వ సినిమా. అందర్నీ ఆలోచింపజేసే విధంగా ఓ కొత్త డైరెక్టర్‌తో 'భారతి' అనే సినిమా ప్లాన్ చేస్తున్నాను. అలాగే రానా హీరోగా శివ డైరెక్షన్‌లో నిర్మిస్తున్న '1945' సినిమా ఆల్‌మోస్ట్ షూటింగ్ కంప్లీట్ అయ్యింది. పది రోజుల వర్క్ మాత్రమే బేలెన్స్ వుంది. ఇది పీరియాడికల్ మూవీ. బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ. రానా చాలా గొప్పగా చేశాడు. త్వరలో ఆ సినిమా రిలీజ్ చేస్తాం. నెక్స్ట్ ఇమీడియెట్‌గా వినాయక్‌గారితో సినిమా వుంటుంది.

నిర్మాతగా నాకు రామానాయుడుగారు స్ఫూర్తి ఆయన ఇన్‌స్పిరేషన్‌తో ఇప్పటివరకు 70 సినిమాలు చేశాను. ఇదే ఎనర్జీతో ఓపికతో వంద సినిమాలు కంప్లీట్ చేస్తాను.

మహిళా బాహుబలి భాగమతి



అనుష్క టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'భాగమతి'. యు.వి.క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ ఈ చిత్రాన్ని నిర్మించారు. అశోక్ దర్శకుడు. ఈ సినిమా జనవరి 26న విడుదలై విజయ దుందుభి మ్రోగిస్తోంది. తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో అసాధారణ విజయం సాధిస్తున్న ఈ చిత్రం అమెరికాలోనూ వన్ మిలియన్ డాలర్స్ క్లబ్‌లో చేరేందుకు సమాయత్తమవుతోంది. ఈ చిత్రం సాధిస్తున్న విజయాన్ని చూసి.. 'భాగమతి'ని మహిళా బాహుబలి'గా అభివర్ణిస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ జరిగింది. ఈ కార్యక్రమంలో అనుష్క, దిల్‌రాజు, అశోక్, రవీందర్, తమన్, వంశీ, ప్రమోద్, విక్కీ, జాషువా, ప్రభాస్ శ్రీను, ధన్‌రాజ్, రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు. అనుష్క మాట్లాడుతూ 'భాగమతి' విడుదలైన రోజు నుండి నేటి వరకు పాజిటివ్ టాక్‌తో రన్ అవుతుంది. చాలా మంది లేడీ ఓరియెంటెడ్ సినిమాలు బాగా చేస్తున్నావని అంటుంటారు. ఒక మంచి బ్యానర్, టీం కుదిరినప్పుడే అది కుదురుతుంది. మరోసారి భాగమతితో అది సాధ్యమైంది. సినిమాలో పనిచేసిన ఆర్టిస్టులు, టెక్నీషియన్స్‌కు థాంక్స్' అన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ – 'సోమవారం కూడా ఈ చిత్రం ఒక కోటి ఎనభై లక్షల రూపాయలు షేర్ సాధించింది. ఈ వీకెండ్‌కంతా మరో మూడు నాలుగు కోట్లు సాధిస్తుందని నమ్మకంగా ఉన్నాం' అన్నారు. దర్శకుడు అశోక్ మాట్లాడుతూ – 'ఇది సక్సెస్‌మీట్ కాదు... సక్సెస్‌ఫుల్ ప్రయాణం. 2012లో స్టార్ట్ చేసిన జర్నీ ఇది. అప్పుడు తీసుకున్న నిర్ణయం సరైనదని ఈరోజు రుజువు అయ్యింది. నాతో పాటు ఆర్టిస్టులు, టెక్నీషియన్స్ అందరూ కూడా నమ్మకంగా ట్రావెల్ చేశారు. ముఖ్యంగా అనుష్క నా కథను నమ్మి, ఈ సక్సెస్ వరకు ట్రావెల్ చేసింది. అందుకు స్వీటీకి థాంక్స్. ఈ సక్సెస్ క్రెడిట్ అంతా అనుష్క, నిర్మాతలకు చెందుతుంది' అన్నారు.

సక్సెస్‌కి బ్రిడ్జిగా నిలిచే ఆడియో





శ్రీ వడ్డేపల్లి సత్యనారాయణ ఆశీర్వచనాలతో... ఈ ఎమ్ వి ఈ స్టూడియోస్ ప్రై.లిమిటెడ్ బ్యానర్‌పై రాహుల్ రవీంద్రన్, చాందినీ చౌదరీ, మనాలీ రాథోడ్ హీరో హీరోయిన్లుగా రేవన్ యాదు దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'హౌరా బ్రిడ్జ్'. శేఖర్ చంద్ర సంగీతం అందించిన ఈ సినిమా పాటలను మంగళవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నారా రోహిత్, రాహుల్ రవీంద్రన్, నిఖిల్, సాయికార్తీక్, శేఖర్ చంద్ర, ప్రతాని రామకృష్ణ గౌడ్, చాందిని చౌదరి, జె.ఎన్.రాజు, నవీన్ చంద్ర, రాజా రవీంద్ర, అశ్విన్‌కుమార్ సహదేవ్ తదితరులు పాల్గొన్నారు. ఆడియో సీడీలను నారా రోహిత్ విడుదల చేసి మినిష్టర్ పత్తిపాటి పుల్లారావుకి అందించారు. మినిష్టర్ పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ – "రాహుల్ రవీంద్రన్, చాందిని చౌదరి, నిర్మాతలు చరణ్, రేవన్ యాదు మంచి సినిమాను తీశారు. మంచి కథతో మన ముందుకు రాబోతున్న ఈ సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాను" అన్నారు. నారా రోహిత్ మాట్లాడుతూ – "ఫిబ్రవరి 3న విడుదలవుతున్న ఈ సినిమా మంచి సక్సెస్‌ను సాధించాలి. శేఖర్ చంద్ర మ్యూజిక్ బావుంది. చరణ్‌గారికి నిర్మాతగా తొలి చిత్రమిది. సినిమా పెద్ద సక్సెస్‌ను అందుకోవాలి. ఎంటైర్ యూనిట్‌కి అభినందనలు" అన్నారు. దర్శకుడు రేవన్ యాదు మాట్లాడుతూ – "దర్శకుడిగా ఇది నాకు రెండో చిత్రం సినిమాను ఇన్నోవేటివ్‌గా తీశాం. నిర్మాతలు ఖర్చుకు వెనుకాడలేదు. సినిమా ఇంత బాగా రావడానికి నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎంతగానో సహకారం అందించారు. శేఖర్ చంద్ర మంచి సంగీతం అందించారు. చల్లా భాగ్యలక్ష్మి, శ్రీమణి మంచి సాహిత్యాన్ని అందించారు. మంచి నేపథ్య సంగీతం కుదిరింది. రాహుల్, చాందిని చక్కగా నటించారు" అన్నారు. హీరో రాహుల్ రవీంద్రన్ మాట్లాడుతూ – "సినిమా బాగా వచ్చింది. ప్రమోషన్స్ విషయంలో కూడా చాలా ఎగ్రెసివ్‌గా ఉన్నారు. రేవన్ యాదు మంచి డిగ్నిటి ఉన్న క్యారెక్టర్‌ను డిజైన్ చేసి నాకు ఇచ్చారు. ఆయనకు థాంక్స్. విజయ్ మిశ్రా విజులవ్‌గా సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. ఇదొక లవ్‌లీ జర్నీ" అన్నారు.

నీలి మేఘమా.. జాలి చూపుమా..



రాజరథం టీం మరో పాటని విడుదల చేసింది. ఏ ఆర్ రెహమాన్, హారిస్ జైరాజ్, మిక్కీ జే మేయర్‌ల సారథ్యంలో పలు పాటలు పాడిన అభయ్ జోద్పుర్కర్ ఈ పాటకి స్వరాన్ని అందించారు. హీరో నిఖిల్ విడుదల చేసిన ఈ పాట మాల్షేజ్ ఘాట్, మహాబలేశ్వర్ వంటి అద్భుత ప్రదేశాల్లో చిత్రీకరణ జరుపుకుంది. ఈ పాట భూమి, ఆకాశం, సూర్యుడిని ఉద్దేశించినట్లు కనిపించినా అంతర్లీనంగా సినిమాలో మూడు ముఖ్య పాత్రలకి అన్వయించుకునేలా ఉంటుంది. ఈ పాటని దర్శకుడు అనూప్ భండారి స్వరపరచగా రామజోగయ్యశాస్త్రి సాహిత్యాన్ని అందించారు రాజ్ పొద్దార్ ప్రొడక్షన్ డిజైన్, విలియం డేవిడ్ కలర్ ఫుల్ ఫోటోగ్రఫీతో ఈ పాట చాలా అందంగా కనిపిస్తుంది. నిరూప్ భండారి, అవంతిక శెట్టి, ఆర్య, రవిశంకర్ ప్రధాన పాత్రల్లో టైటిల్ పాత్రలో కనిపించే రానా దగ్గుబాటితో రొమాంటిక్ కామెడీగా రూపొందించబడిన ఈ 'రాజరథం' ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 16న విడుదలకి సిద్ధమవుతోంది. అనూప్ భండారి దర్శకత్వంలో జాలి హిట్స్ ప్రొడక్షన్స్ బేనర్‌లో అజయ్ రెడ్డి, అంజు వల్లభనేని, విషూ దకప్పగారి, సతీష్ శాస్త్రి ఈ చిత్రాన్ని నిర్మించారు.

దెయ్యాలు హ్యాకింగ్ చేస్తాయా?

లాగిన్ మీడియా పతాకంపై మేఘన, సంతోషి, సల్మాన్ ప్రధాన పాత్రల్లో కృష్ణ కార్తీక్ దర్శకత్వంలో ఉదయ్‌భాస్కర్. వై నిర్మించిన హర్రర్ అండ్ థ్రిల్లర్ మూవీ 'హ్యాక్‌డ్ బై డెవిల్' (హెచ్‌బిడి). ఈ చిత్రం ఫిబ్రవరి 2 తేదీన విడుదల కాబోతుంది. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా చిత్ర యూనిట్ మంగళవారం ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆర్. పి. పట్నాయక్, రాజ్ కందుకూరి, సెంట్రల్ ఎక్స్ మినిస్టర్ సర్వే సత్యనారాయణ, ఉప్పల్ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, ఎంఐఎం జూబ్లీహిల్స్ కంటెస్ట్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ, సాయి వెంకట్, రామ సత్యనారాయణ తదితరులతో పాటు చిత్ర యూనిట్ పాల్గొంది. ఈ సందర్భంగా చిత్ర టీజర్‌ని నవీన్ యాదవ్, ట్రైలర్‌ని సర్వే సత్యనారాయణ విడుదల చేశారు. పాటలను ఆర్. పి. పట్నాయక్, రాజ్ కందుకూరి, రామ సత్యనారాయణ, సాయి వెంకట్‌లు విడుదల చేశారు.

ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు కృష్ణ కార్తీక్ మాట్లాడుతూ.. 'చాలా ఉద్వేగంతో వున్నాను. నా మొదటి సినిమా ఇది. పరీక్ష రాసి రిజల్ట్ కోసం ఎదురు చూస్తున్న విద్యార్థిలా వేచి చూస్తున్నాను. నా ఈ తొలి అడుగుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను' అన్నారు. చిత్ర నిర్మాత ఉదయ్‌భాస్కర్. వై మాట్లాడుతూ.. 'దర్శకుడు కృష్ణ కార్తీక్ ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాడు' అన్నారు. అతిథులుగా హాజరైన అందరూ ఈ సినిమా ఘన విజయం సాధించి, ఈ టీమ్‌కి మంచి పేరు తీసుకురావాలని అభిలషించారు.



విమానంలోకి ఇంత పెద్ద నెమలా?



న్యూయార్క్ : కుక్క, పిల్లి తదితర పెంపుడు జంతువులను యజమానులు తమతో పాటు ఊర్లకు తీసుకువెళ్లడం మన అందరం చూశాం. నెమలిని పెంచుకుంటున్న ఓ మహిళ దానిని కూడా ఊరికి తీసుకువెళదామని ఎంచక్కా ఎయిర్‌పోర్ట్‌కు తీసుకువచ్చేసింది. ఇందు కోసం నెమలికి సైతం ప్రత్యేకంగా టిక్కెట్‌ను కూడా తీసింది. ఈ ఘటన నెవార్క్ లిబర్టీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో చోటు చేసుకుంది. అయితే, నెమలి విమానంలో ప్రయాణించేందుకు ఎయిర్‌లైన్స్ సంస్థ ఒప్పుకోలేదు. గత నెలలో అమెరికాకు చెందిన విమానయాన సంస్థలు పెట్స్‌ను క్యారీ చేయడంపై కఠిన నిబంధనలు తీసుకువచ్చాయి. దీనితో నెమలికి కూడా ప్రత్యేకంగా టిక్కెట్ తీసుకున్నానని, దయచేసి దాన్ని కూడా ప్రయాణించనివ్వాలన్న మహిళ అభ్యర్థనను ఎయిర్‌లైన్స్ ఉద్యోగులు తోసిపుచ్చారు. దీనితో ఎమోషనల్ సపోర్ట్ ఏనిమల్ నిబంధనల ప్రకారం తన పక్షిని విమానంలో తీసుకువెళ్లే హక్కు ఉందని మహిళ ఎయిర్‌లైన్స్ ఉద్యోగులతో వాదనకు దిగారు. ఈ సంఘటన మొత్తాన్ని చిత్రీకరించిన ఓ వ్యక్తి సదరు మహిళ, నెమలి ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. దీనితో ఆ ఫోటోలు వైరల్ అయ్యాయి. ఎమోషనల్ సపోర్ట్ ఏనిమల్ షరతులతో నెమలి ప్రయాణించడం సాధ్యం కాదని ఎయిర్‌లైన్స్ అధికారులు తెలిపారు. నెమలి ఆకారంలో, బరువులో నిబంధనలకు మించి ఉందని వెల్లడించారు. ఇది ఇలా ఉండగా, అంతపెద్ద సైజు ఉన్న నెమలి విమాన సీట్లో ఎలా పడుతుందని?, టిక్కెట్‌లో నెమలి పేరును ఏమి రాశారని?, ఎమోషనల్ సపోర్ట్ పికాక్ ఎక్కడ దొరుకుతుంది? అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

సంప్రదాయానికి మరోమారు జైట్లీ బ్రేక్

- నేడు చివరి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనున్న కేంద్ర ఆర్థిక మంత్రి
- తొలిసారిగా హిందీలో బడ్జెట్ ప్రసంగం
- జిఎస్టీ అమలులోకి వచ్చాక తొలి బడ్జెట్ ఇదే
- ఉపశమనాల కోసం అన్ని రంగాలు ఆశల చూపులు
- నార్త్ బ్లాక్‌ని చేరుకుంటున్న బడ్జెట్ పత్రాలు



న్యూఢిల్లీ : కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ సార్వత్రిక ఎన్నికలకు ముందు తమ ప్రభుత్వ చివరి పూర్తి స్థాయి బడ్జెట్‌ను గురువారం (ఫిబ్రవరి 1న) ప్రవేశపెట్టనున్నారు. అయితే, ఎప్పుడూ ఆంగ్లంలో బడ్జెట్‌ను ప్రవేశపెట్టే ఆర్థిక శాఖ మంత్రి తొలిసారి గురువారం హిందీలో బడ్జెట్ ప్రసంగం చేయనున్నారు. గ్రామీణ ప్రజలకు చేరువయ్యేలా ఈ నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. పాత సంప్రదాయానికి గుడ్‌బై చెబుతూ గురువారం బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి హిందీలో చదవనున్నారు. ముఖ్యంగా ఈ బడ్జెట్‌లో మొత్తం వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వస్తున్న సందర్భంగా గ్రామీణ ప్రజలకు, రైతులకు అర్థమయ్యే రీతిలో ఈసారి హిందీలో ప్రసంగించాలని అరుణ్ జైట్లీ ఈ నిర్ణయం తీసుకున్నారట. దీనితో హిందీలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న తొలి ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీనే కావడం విశేషం. ఇప్పటికే ప్రభుత్వం బడ్జెట్‌కు కావాల్సిన సన్నాహాలు పూర్తి చేసింది. జీఎస్‌టీ అమలులోకి వచ్చిన తరువాత ప్రవేశపెట్టనున్న తొలి బడ్జెట్ కావడం మరో విశేషం.

యూనియన్ బడ్జెట్ అంటే.. అదో బిగ్ డే. ఏటా కేంద్ర బడ్జెట్ వస్తోందని అనగానే సామాన్యుడి నుంచి ఎనలిస్టుల వరకు ... కార్పొరేట్ సెక్టార్ సహా దాదాపు అన్ని రంగాలు అలర్ట్ అయిపోతాయి. రాయితీలు, ఊరటలు, ఉపశమనాలు అంటూ ప్రతి రంగం ఎదురు చూస్తుంటుంది. తమకు కావల్సిన సౌకర్యాలు, దక్కాల్సిన ఊరటలపై అనేక అంచనాలు... కోరికలను వెల్లడించడం ఆనవాయితీ. ఒక వైపు, ఆర్థిక రంగాన్ని ఇటు దేశ ప్రగతిని, మరొక వైపు రాజకీయ ప్రయోజనాలను, ఇంకొక వైపు ప్రజల సంక్షేమానికి సమ తూకం పాటిస్తూ బడ్జెట్ రూపకల్పన చేసేందుకు అధికార కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఇందులో తీపి కబుర్లు, షాక్‌లు తగలడం కామన్. ఈ నేపథ్యంలో బడ్జెట్ రూపకల్పన కత్తి మీద సామే. అందులోనూ వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు రానుండడంతో బీజేపీ ఆధ్వర్యంలో ఎన్‌డిఐ సర్కార్‌కు మరింత కీలకం. ఈ అంచనాల మధ్య కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ 2018–2019 ఆర్థిక సంవత్సరానికి గానూ పార్లమెంట్‌లో ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు.

ఈ సందర్భంగా బడ్జెట్ గురించి ఇతర కొన్ని ఆసక్తికర విషయాలు

సంప్రదాయానికి విరుద్ధంగా బడ్జెట్‌ను నెల రోజుల ముందే ప్రవేశపెట్టడం 2017 నుంచి ప్రారంభించారు. 2018 ఫిబ్రవరి 1న బడ్జెట్‌లో కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. అలాగే రైల్వే బడ్జెట్‌తో కలిపి యూనియన్ బడ్జెట్‌ను ప్రకటించడం ఇది రెండవ సారి. ఈ సంప్రదాయం గత ఏడాదే మొదలైంది. 2017లో రైల్వే బడ్జెట్‌ను కూడా సాధారణ బడ్జెట్‌లో చేర్చారు. 92 ఏళ్లుగా వస్తున్న పార్లమెంట్ సంప్రదాయానికి వీడ్కోలు పలికారు. బడ్జెట్‌ను సాధారణంగా ఫిబ్రవరి నెల చివరి రోజున (పార్లమెంట్ పని దినాల్లో) సాయంత్రం 5 గంటలకు ప్రవేశపెట్టేవారు. కానీ వాజ్‌పేయి హయాంలో ఉదయం 11 గంటల నుండి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ప్రారంభించారు. బడ్జెట్ ప్రవేశపెట్టబోయే ఒక రోజు ముందు హల్వా వేడుక జరుగుతుంది. ఈ వేడుకల్లో ఆర్థిక శాఖ మంత్రి స్వయంగా పాల్గొంటారు.

బడ్జెట్ రూపకర్తలకు, సిబ్బందికి హల్వా పంచుతారు. బడ్జెట్ ప్రవేశపెట్టబోయే ఒక రోజు ముందు నోరు తీపి చేసుకోవడం సంప్రదాయం. బడ్జెట్ పత్రాలను బడ్జెట్‌కు వారం రోజుల ముందే ముద్రిస్తారు. ఢిల్లీలోని నార్త్ బ్లాక్, సెంట్రల్ సెక్రటేరియట్‌లో వీటిని ముద్రిస్తారు. హల్వా వేడుక తరువాత బడ్జెట్ ప్రింటింగ్‌తో సంబంధం ఉన్న ప్రతి అధికారి ఆ ప్రాంగణం వదలి బయటికి రావడానికి లేదు. కనీసం వారి కుటుంబ సభ్యులు, సన్నిహితులకు కూడా దూరంగా ఉండాలి. బడ్జెట్ సమర్పణ పూర్తయ్యేవరకు ఇది కొనసాగుతుంది. అయితే మాజీ కేబినెట్ కార్యదర్శి, ప్రణాళికా సంఘ సభ్యుడు బి.కె. చతుర్వేది చెప్పినట్టుగా, ప్రభుత్వం ప్రతిదీ భిన్నంగా చేస్తోంది. ఈసారి లెదర్ బ్యాగ నుంచి హల్వా వరకు ప్రతిదీ అత్యంత రహస్యంగా చక్కబెడుతోంది. ఇంకో ముఖ్యమైన అంశం ఏమిటంటే, 1969లో ప్రధాని ఇందిరా గాంధీ ఆర్థిక శాఖ మంత్రి హోదాలో తొలి సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. దీనితో మహిళ ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఘనత ఆమెకే దక్కుతున్నది. ఇప్పటి వరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా ఇందిరా గాంధీ తరువాత మరి ఎవరూ ఈ పదవిని చేపట్టలేదు. బడ్జెట్‌ను ప్రవేశపెట్టలేదు.

విదేశాల్లో మార్మోగుతున్న 'పద్మావత్' పాట

ఎన్బీఏ మ్యాచ్‌లో 'ఘూమర్' పాటకు డ్యాన్స్, వీడియో

ఈ పాటపై డ్యాన్స్ చేయడాన్ని నిషేధించిన కొన్ని రాష్ట్రాలు



న్యూఢిల్లీ : 'పద్మావత్' సినిమాపైనే కాదు. ఆ చిత్రంలోని 'ఘూమర్' పాటపై కూడా తీవ్ర విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. రాజస్థానీ నృత్య కళను చక్కగా కొరియోగ్రఫీ చేసిన ఈ పాటకు డ్యాన్స్ చేయడానికి అమ్మాయిలు ఆసక్తి చూపిస్తున్నారు. కానీ కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పాటకు డ్యాన్స్ చేయడాన్ని తమ తమ రాష్ట్రాలలో నిషేధించాయి. అయితే, విదేశాల్లో మాత్రం ఈ పాట మార్మోగిపోతోంది. అవును. అమెరికాలో నేషనల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ (ఎన్బీఏ) నిర్వహించిన పోటీల ప్రారంభ కార్యక్రమంలో ఈ పాటకు విదేశీ చీర్‌లీడర్లు నృత్యం చేసి అందరినీ ఆకట్టుకున్నారు. షార్లెట్ హార్నెట్స్, మయామీ హీట్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభానికి ముందు ఈ నృత్యాన్ని ప్రదర్శించారు. ఈ వీడియోను ఎన్బీఏ తమ అధికారిక ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గ మారింది.

అణు దేశాన్ని మేము అణచివేస్తాం..

గత ప్రభుత్వాలు ఏమీ చేయలేదు

అమెరికా కాంగ్రెస్‌లో ప్రసంగించిన ట్రంప్



వాషింగ్టన్ : వరుసగా క్షిపణి ప్రయోగాలు చేస్తూ తమ దేశాన్ని భయపెడుతున్న ఉత్తర కొరియా తీరుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి మండిపడ్డారు. అణు దేశాన్ని అణచివేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ట్రంప్ తొలిసారిగా అమెరికా కాంగ్రెస్‌లో ప్రసంగిస్తూ, తమ గత ప్రభుత్వాలు ఉత్తర కొరియా విషయాన్ని సరిగ్గా పట్టించుకోలేదని, భద్రతను ప్రమాదంలోకి నెట్టాయని చెప్పారు. కానీ, తాను మాత్రం ఆ తప్పు మళ్లీ జరగనివ్వనని తేల్చి చెప్పారు. ఉత్తర కొరియా అణు కార్యక్రమాల వల్ల భవిష్యత్తులో అమెరికాలోని చాలా నగరాలు ముప్పును ఎదుర్కొంటాయని తెలిపారు. ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ వల్ల గత డాది ఆ దేశంలో చనిపోయిన అమెరికన్ విద్యార్థి గురించి మాట్లాడుతూ ఆ విద్యార్థి తన యాత్ర ముగించుకుని వస్తుండగా ఉత్తర కొరియా అధికారులు అతడిని అరెస్ట్ చేసి తప్పుడు కేసులు పెటారని, 15 ఏళ్లు కఠిన కారాగార శిక్ష విధించారని చెప్పారు. అతడిని అమెరికాకు తీసుకురావడానికి ముందు తీవ్రమైన గాయాలతో బాధపడ్డాడని, అమెరికాకు వచ్చిన కొన్ని రోజులకే మృతి చెందాడని ట్రంప్ వివరించారు.

సీబీఐ హామీతో దీక్ష విరమించిన శ్రీజిత్

సోదరుడి మరణం గురించి 783 రోజుల దీక్ష

పోలీసుల కస్టడీలో మరణించిన శ్రీజిత్ సోదరుడు శ్రీజీవ్



తిరువనంతపురం : పోలీసుల కస్టడీలో మరణించిన తన సోదరుడు శ్రీజీవ్‌కు న్యాయం చేయాలని కోరుతూ కేరళ సెక్రటేరియట్ ముందు 783 రోజులుగా చేస్తున్న దీక్షను శ్రీజిత్ విరమించుకున్నాడు. సీబీఐ చొరవ తీసుకోవడం, విచారణ పురోగతి సాధిస్తున్న కారణంగా తాను నిరశన దీక్ష విరమిస్తున్నట్లు శ్రీజిత్ తెలియజేశాడు. తిరువనంతపురం సీబీఐ కార్యాలయానికి తన తల్లి రేమణితో కలసి వెళ్లి దీక్ష విరమిస్తున్నట్లు శ్రీజిత్ ప్రకటించాడు. గత కొన్ని రోజులుగా శ్రీజిత్ నిరశన దీక్షకు కేరళ వ్యాప్తంగా విపరీత మద్దతు లభించింది. తన వంతు సాయంగా సంగీత దర్శకుడు గోపీ సుందర్ ఓ ప్రత్యేక గీతాన్ని కూడా విడుదల చేశారు. సోషల్ మీడియాలో కూడా నెటిజన్లు శ్రీజిత్ అంశాన్ని ట్రెండింగ్ చేశారు. దీనితో అతనికి సాయం చేసేందుకు సీబీఐ జనవరి 19న అంగీకరించింది. అయితే, విచారణ మీద స్పష్టత వచ్చిన తరువాత దీక్ష విరమిస్తానని శ్రీజిత్ చెప్పాడు. అన్నట్లుగానే విచారణలో పురోగతి ఉండడంతో శ్రీజిత్ దీక్ష విరమించుకున్నాడు. 2014 మేలో దొంగతనం నేరం కింద శ్రీజిత్ సోదరుడు శ్రీజీవ్‌ను పారసాల పోలీసులు అరెస్టు చేశారు. వారి కస్టడలో ఉండగా శ్రీజీవ్ మరణించాడు. విషం తీసుకుని శ్రీజీవ్ ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు చెప్పారు. కానీ అందులో నిజం లేదని, పోలీసుల టార్చర్ వల్లే మరణించాడని ఆరోపణలు వచ్చాయి.

'జీఎస్టీ'తో వర్మకు లాభాల పంట

ఖర్చు రూ. 70 లక్షలు, రూ. 11 కోట్ల వసూళ్లు

ఇందులో మియా మాల్కోవాకు ఇచ్చిందే ఎక్కువ



ముంబయి : ఎన్నో నిరసనల మధ్య రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన లఘు చిత్రం 'గాడ్, సెక్స్ అండ్ ట్రూత్' ప్రేక్షకుల ముందుకు వచ్చింది. 19 నిమిషాల నిడివి గల ఈ చిత్రం విడుదలకు ముందే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించింది. దీనితో, నెట్‌లో ఇది విడుదల కాగానే, చూడడానికి జనాలు ఎగబడ్డారు. లక్షల మంది ఒక్కసారిగా సైట్‌లోకి ఎంటర్ కావడంతో అది క్రాష్ అయింది కూడా. ఈ చిత్ర నిర్మాణానికి దాదాపు రూ. 70 లక్షలు ఖర్చు అయిందట. ఇందులో ఎక్కువ భాగం మియా మాల్కోవాకే పోయిందట. ఇంకొంచెం మ్యూజిక్ అందించిన కీరవాణికి ఇచ్చారు. మరో వైపు, ఇప్పటి వరకు ఈ చిత్రం ఎంత కలెక్ట్ చేసిందో తెలిస్తే కళ్లు తేలేస్తారు. ఏకంగా రూ. 11 కోట్లను ఇది కొల్లగొట్టింది.

చెత్త మూటకు బదులు డబ్బు మూటను పడేశాడు

ఒక చేతిలోచెత్త మూట, మరో చేతిలో డబ్బు మూట

బ్యాంక్‌కు వెళ్లిన తరువాత గుర్తించిన చైనా వ్యక్తి వాంగ్

డబ్బు తిరిగి దొరకడంతో ఆనందం

బీజింగ్ : కొన్ని సార్లు అనుకోకుండా జరిగిన పనులు చాలా ఇబ్బందికి గురిచేస్తాయి. రెండు చేతుల్లో ఒకే విధంగా కనిపించే వస్తువులు ఉన్నప్పుడు గందరగోళానికి గురి కావడం సహజం. అలాంటి గందరగోళమే చైనాలోని లియోనింగ్ ప్రాంతానికి చెందిన వాంగ్‌ను ముప్పుతిప్పలు పెట్టింది. వివరాల్లోకి వెళితే, నెల రోజుల క్రితం బ్యాంక్‌లో 124,000 యువాన్లు (అంటే దాదాపు రూ. 12 లక్షలు) డిపాజిట్ చేసేందుకు వాంగ్ వెళ్లాడు. ఎటూ బయటికి వెళుతున్నా కదా అని ఇంటిలో ఉన్న చెత్త కవర్‌ను బయటపడేయాలనుకున్నాడు. అలా ఒక చేతిలో డబ్బు కవర్, మరో చేతిలో చెత్త మూట పట్టుకుని వెళ్లాడు. ఏదో ఆలోచనలో పడి పొరపాటున చెత్త మూటకు బదులు డబ్బు కట్టలు ఉన్న కవర్ పడేశాడు. బ్యాంక్‌కు వెళ్లిన తరువాత గానీ విషయం బయటపడలేదు. దీనితో లబోదిబోమంటూ వెంటనే డబ్బు పడేసిన చోటికి వెళ్లి వెతికాడు. కానీ అప్పటికే ఆ మూట ఓ యువతి కంట పడింది. డబ్బు మూట తీసుకున్న యువతి దానిని స్థానిక పోలీస్ స్టేషన్‌లో అప్పగించింది.

స్టేట్ ఆఫ్ యూనియన్ ప్రసంగానికి సునయనకు

ట్రంప్ ప్రత్యేక ఆహ్వానం

- కేన్సాస్‌లో హత్యకు గురైన కూచిభొట్ల శ్రీనివాస్
- ఆ సంఘటనలో గాయపడిన మరి ఇద్దరు



వాషింగ్టన్ : గత ఏడాది అమెరికాలోని కేన్సాస్‌లో జాతి వివక్ష హత్యకు బలైన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కూచిభొట్ల శ్రీనివాస్ భార్య సునయన దుమ్మలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇచ్చే 'స్టేట్ ఆఫ్ యూనియన్' ప్రసంగానికి ఆహ్వానించినట్లు రిపబ్లికన్ కెవిన్ యోడర్ తెలిపారు. 'అధ్యక్షుడి స్టేట్ ఆఫ్ యూనియన్ ప్రసంగానికి ఏడాదికి ఒకరికి ప్రత్యేక ఆహ్వానం పంపిస్తాం. ఈ ఏడాదికి గాను గత ఏడాది ఒలాథేలో వివక్ష హత్యకు గురైన కూచిభొట్ల శ్రీనివాస్ భార్య సునయన దుమ్మలను ఆహ్వానించాం' అని యోడర్ ట్వీట్ చేశారు. ఓ హోటల్‌లో స్నేహితులు అలోక్ మాదసాని, ఇయాన్ గ్రిలాట్‌లతో కలసి కూర్చున్న శ్రీనివాస్‌పై 'మా దేశం నుంచి వెళ్లు' అంటూ ఓ వ్యక్తి కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో శ్రీనివాస్ మృతి చెందగా అలోక్, ఇయాన్ తీవ్రంగా గాయపడ్డారు. పరదేశీ అయినప్పటికీ స్నేహం కోసం శ్రీనివాస్‌ను కాపాడే ప్రయత్నంలో ఇయాన్ తీవ్ర గాయాల పాలయ్యాడు. దేశ వాణిజ్య సంబంధాలు, వలసల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడానికి అమెరికా అధ్యక్షుడి స్టేట్ ఆఫ్ యూనియన్ ప్రసంగాన్ని ఏర్పాటు చేస్తారు.

అసెంబ్లీ సీట్ల పెంపుపై

బీజేపీలో కదలిక

- ఏపీ, టీఎస్ బీజేపీ నేతలకు ఢిల్లీ నుంచి పిలుపు
- నేడు అమిత్ షా నివాసంలో భేటీ
- కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం
- విశాఖ రైల్వే జోన్, హైకోర్టులపై కూడా నిర్ణయం?

న్యూఢిల్లీ : ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నియోజకవర్గాల పెంపు విషయంలో బీజేపీలో కదలిక వచ్చింది. ఈ నేపథ్యంలో, వెంటనే ఢిల్లీకి బయలుదేరి రావాలని ఏపీ, తెలంగాణ రాష్ట్రాల బీజేపీ కీలక నేతలకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా నుంచి పిలుపు వచ్చింది. గురువారం ఢిల్లీలో అమిత్ షా నివాసంలో కీలక సమావేశం జరగబోతోంది. ఈ భేటీకి ఏపీ నుంచి హరిబాబు, విష్ణుకుమార్ రాజు, తెలంగాణ నుంచి లక్ష్మణ్, కిషన్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ హాజరవుతున్నారు. ఈ భేటీలో సీట్ల పెంపుపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఇదే సమయంలో విశాఖ రైల్వే జోన్, ఏపీ హైకోర్టుకు సంబంధించి కూడా నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. సీట్ల పెంపునకు సంబంధించి టీడీపీ, టీఆర్‌ఎస్ నేతలతో కూడా అమిత్ షా చర్చించబోతున్నారు.

జస్టిస్ శుక్లాపై వేటు వేయండి

- రాష్ట్రపతికి లేఖ రాసిన సుప్రీం చీఫ్ జస్టిస్
- మెడికల్ స్కామ్‌లో జస్టిస్ శుక్లా పాత్ర
- విచారణ జరిపిన ముగ్గురు జడ్జిల ప్యానెల్



న్యూఢిల్లీ : మెడికల్ అడ్మిషన్ల స్కామ్‌కు తెర తీసిన అలహాబాద్ హైకోర్టు జడ్జి ఎస్ఎన్ శుక్లాపై వేటు వేయాలని కోరుతూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా లేఖ రాశారు. వివరాల్లోకి వెళితే, ఉత్తర ప్రదేశ్‌లోని మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లకు సంబంధించి భారీ స్కామ్ చోటు చేసుకుంది. కొన్ని మెడికల్ కాలేజీలపై బ్యాన్ ఉన్న సమయంలో కూడా విద్యార్థులను చేర్చుకోవడానికి శుక్లా అవకాశం కల్పించారు. ఈ నేపథ్యంలో, జస్టిస్ ఎస్ఎన్ శుక్లా అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. దీరితో, ముగ్గురు జడ్జిలతో కూడా ఓ కమిటీ శుక్లాపై విచారణ జరిపింది. ఈ సందర్భంగా శుక్లా ముడుపులు తీసుకున్నట్టు తేలింది. ఈ నేపథ్యంలో శుక్లాను తొలగించాలని జడ్జిల ప్యానెల్ సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌కు రికమెండ్ చేసింది. దీనితో, శుక్లాపై వేటు వేయాలనే అభ్యర్థనతో సిజెఐ రాష్ట్రపతికి లేఖ రాశారు. హైకోర్టు జడ్జిలను తొలగించాలంటే పార్లమెంటులో ఇంపీచ్‌మెంట్ ప్రక్రియ నిర్వహించాల్సి ఉంటుంది.

ఆ 20 మంది ఆప్ ఎమ్మెల్యేల అనర్హతకు

ప్రాతిపదిక ఏమిటో?

- ఆప్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌ను స్వీకరించిన ఢిల్లీ హైకోర్టు
- లిఖితపూర్వక నివేదిక ఇవ్వాలని ఇసికి హైకోర్టు ఆదేశం

న్యూఢిల్లీ : తమపై వేసిన అనర్హత వేటుపై 8 మంది ఆప్ ఎమ్మెల్యేలు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. దీనితో ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం ఈ కేసు తేలేంత వరకు ఎటువంటి ఉప ఎన్నికల నోటిఫికేషన్‌నూ విడుదల చేయవద్దని ఈసీని ఆదేశించింది. అనంతరం ఆ 20 మంది ఆప్ ఎమ్మెల్యేలను ఏ ప్రాతిపదికన అనర్హులుగా ప్రకటించారో చెప్పాలని ఢిల్లీ హైకోర్టు ఈసీని అడిగింది. దానికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను లిఖితపూర్వకంగా సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 7కు వాయిదా వేసింది. కాగా, లాభదాయక పదవుల్లో ఉన్నందుకు గాను ఆప్‌కు చెందిన 20 మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాల్సిందిగా ఈసీ చేసిన ప్రతిపాదనకు రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ జనవరి 20న ఆమోదం తెలిపిన విషయం విదితమే.

ఢిల్లీలో భూ ప్రకంపనలు

ఇళ్లు, కార్యాలయాల నుంచి పరుగులు పెట్టిన జనం

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీని భూ ప్రకంపనలు వణికించాయి. భయకంపితులైన ప్రజలు ఇళ్లు, కార్యాలయాలు, షాపుల నుంచి బయటకు పరుగులు పెట్టారు. ఆఫ్ఘనిస్తాన్‌లోని హిందూకుష్ ప్రాంతంలో 190 కిలో మీటర్ల లోతున భూకంపం కేంద్రం ఉందని యుఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.1గా ఉంది. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. జమ్ము కాశ్మీర్‌లో కూడా ప్రకంపనల తీవ్రత భారీగానే ఉంది. శ్రీనగర్‌లో ప్రకంపనల కారణంగా పిల్లర్లపై నుంచి నిర్మాణంలో ఉన్న ఫ్లై ఓవర్ పక్కకు ఒరిగిపోయింది.

'జమిలి' ఎన్నికలను ప్రతిపక్షాలు

ఎందుకు వ్యతిరేకిస్తున్నాయి?

- మోడీ మరింత గట్టిగా ప్రచారం చేయగలరు
- విడిగా ఎన్నికలు జరిగితేనే ఎదుర్కోగలం
- కాంగ్రెస్, ఇతర పక్షాల్లో ఏక కాల ఎన్నికల పట్ల వ్యతిరేకత



న్యూఢిల్లీ : చీటికీ మాటికీ దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరిగే వాతావరణం ఉండరాదని, దాని వల్ల అధిక నిధుల వ్యయాలు, విలువైన సమయం వృథా అవుతాయని పేర్కొంటూ కేంద్రంలోని మోడీ సర్కార్ ఓ ప్రతిపాదన తెరపైకి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఏక కాలంలో దేశవ్యాప్తంగా ఒకేసారి లోక్ సభతో పాటు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహిచేస్తే ఇక ఐదేళ్ల వరకు ప్రజా పాలనపైనే ప్రభుత్వాలు దృష్టి పెట్టే అవకాశం ఉంటుందన్నది మోడీ సర్కార్ ఆలోచన. కానీ, ప్రతిపక్షాలు ఇందుకు ఇప్పటికైతే సుముఖంగా లేనిపరిస్థితి స్పష్టంగా కనిపిస్తోందంటున్నారు పరిశీలకులు. ఎందుకంటే, మోడీ ప్రతిపాదన ఆయనకే లాభిస్తుందని ప్రతిపక్షాలు ఆందోళన చెందుతున్నాయి. ప్రధానంగా ఈ ప్రతిపాదనకు ఓకే అంటే మరో ఏడాదిలోపే జరిగే ఎన్నికలు మోడీకే లాభిస్తాయన్నది కాంగ్రెస్ యోచన. ఏక కాలంలో ఎన్నికలు నిర్వహిస్తే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పాలనకు పొడిగింపు లభిస్తుందని (రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఈ ఏడాది చివర్లో ఎన్నికలు), దీనితో మోడీ వీటన్నింటిలో ఏక కాలంలో సమగ్రమైన ప్రచార వ్యూహం అమలు చేసే వీలు లభిస్తుందని ప్రతిపక్ష కాంగ్రెస్ భావిస్తోంది. దీనితో మరింత గట్టిగా ప్రతిపక్షాలపై పైచేయి సాధించడానికి అవకాశంగా మారుతుందనే ఆందోళన ఉంది. అలా కాకుండా విడిగా ఆయా రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహిస్తే, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్ స్థానిక అంశాలు ప్రస్ఫుటమవుతాయని, గుజరాత్‌లో మాదిరిగా గట్టి పోటీ ఇవ్వవచ్చని కాంగ్రెస్ భావిస్తోంది.

జియాఖాన్ కేసులో సిబిఐ ఏమి చెప్పిందంటే!

- 2013 జూన్ 3న ఆత్మహత్యకు పాల్పడిన జియా ఖాన్
- సూరజ్ పంచోలీతో సహ జీవనం.. అబార్షన్
- జియా ఖాన్ సూసైడ్ కేసులో పలు కీలక విషయాలతో న్యాయస్థానానికి సిబిఐ నివేదిక



ముంబయి : రామ్‌గోపాల్ వర్మ 'నిశ్శబ్ద్' సినిమాతో బాలీవుడ్‌కు పరిచయమైన జియా ఖాన్ 'గజిని', 'హౌస్‌ఫుల్' సినిమాలతో బాలీవుడ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ క్రమంలో నటుడు ఆదిత్యా పంచోలీ కుమారుడు సూరజ్ పంచోలీతో ప్రేమలో పడింది. అనంతరం 2013 జూన్ 3న ముంబయిలో జుహూలోని తన ఫ్లాట్‌లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే, తన కుమార్తెది ఆత్మహత్య కాదు, సూరజ్ పాంచోలీ ప్రేరేపించి చేసిన హత్య అని ఆరోపిస్తూ జియా తల్లి రుబియా ఖాన్ పోరాటం ఆరంభించారు. ఆమె ఆరోపణలపై విచారణ చేసిన ముంబయి పోలీసులు సూరజ్‌ను ప్రశ్నించి, ఆమెది ఆత్మహత్యేనని, సూరజ్ ప్రమేయం లేదని నిర్ధారించి చార్జిషీట్ దాఖలు చేశారు. వారి దర్యాప్తుపై పలు అనుమానాలు వ్యక్తం చేసిన రుబియా బొంబాయి హైకోర్టును ఆశ్రయించారు. దీనితో కేసును హైకోర్టు సిబిఐకి బదలీ చేసింది. అనంతరం దర్యాప్తు చేపట్టిన సిబిఐ పలు కీలక విషయాలు వెలుగులోకి తీసి, నివేదికను కోర్టుకు అందజేసింది. ఈ నివేదికలో జియాది ఆత్మహత్యేనన్న సిబిఐ ఈ ఆత్మహత్యకు ఆమెను ప్రేరేపించింది మాత్రం ఆమె బాయ్ ఫ్రెండ్ సూరజ్ పాంచోలీయేనని స్పష్టం చేసింది. దీనికి సంబంధించిన ఆధారాలను కూడా జిబిఐ కోర్టుకు నివేదించింది. అందులో సూరజ్‌తో సహ జీవనం చేసిన జియా పూర్తి స్థాయి గృహిణి బాధ్యతలు నిర్వర్తించిందని తెలిపింది. అతని దుస్తులు ఉతకడం నుంచి వాటిని ఇస్త్రీ చేయడం, అతనికి వంట చేసి పెట్టడం, ఇల్లు తుడవడం, ఇలా అతనికి, ఇంటికి సంబంధించిన అన్ని పనులు చేసేదని సిబిఐ తెలిపింది. అంతే కాకుండా సహ జీవనం క్రమంలో జియా గర్భం దాల్చిందని పేర్కొంది. దానిని సూరజ్ బలవంతంగా తొలగించేలా చేశాడని, దీనితో ఆ అబార్షన్ వికటించిందని తెలిపారు. దీనికి ఆధారంగా వారి ఫ్యామిలీ డాక్టర్ ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను సాక్ష్యంగా చేర్చింది. ఒక రోజు సూరజ్ పాంచోలీ డాక్టర్‌కు ఫోన్ చేసి, జియా పిల్స్ వేసుకుందని చెప్పాడు. అయితే, అబార్షన్ పూర్తిగా జరగలేదు, సగం స్టఫ్ (పిండం) ఆమె కడుపులోనే ఉండిపోయిందని చెప్పాడని నివేదికలో పేర్కొన్నారు. అనంతరం ఆమెను ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స జరిపించాడు. దీనిని నిర్ధారిస్తూ జియా సూసైడ్ నోట్‌లో 'నన్ను నీకు పూర్తిగా సమర్పించుకున్నాను. కానీ నువ్వు అనుక్షణం నన్ను బాధపెట్టావు, నా అణువణువు నాశనం చేశావు. నాలో పెరుగుతున్న నీ బిడ్డను చంపుకోవాల్సి వచ్చినప్పుడు ఎంత క్షోభ పడ్డానో నీకు అర్థం కాదు' అని ఆవేదన వ్యక్తం చేసింది. దీనితో ఈ కేసులో కీలక పరిణామం ఏమిటంటే, సూరజ్ పాంచోలీ ముమ్మాటికీ నిందితుడేనని ముంబయి సెషన్స్ కోర్టు స్పష్టం చేసింది. అబెట్‌మెంట్ ఆఫ్ సూసైడ్ (ఆత్మహత్యకు ప్రేరేపించడం) కింద సూరజ్‌ను విచారించనుంది. నేరం నిరూపణ అయితే అతనికి గరిష్ఠంగా 10 ఏళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఫిబ్రవరి 14 నుంచి ఈ కేసులో సూరజ్‌పై విచారణ జరగనున్నది.

సూర్య స్పోర్ట్స్

వినోద్ కాంబ్లికి పితృ వియోగం



న్యూఢిల్లీ : భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లి తండ్రి గణపత్ మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచారు. ఈ విషయాన్ని కాంబ్లి తన ట్విటర్ ద్వారా ప్రకటించారు. ఇన్నాళ్లు నా వెనుక నిల్చుని, నన్ను పోత్సహించిన, నేను క్రికెట్ ఆడేందుకు స్ఫూర్తినిచ్చిన నా తండ్రి గణపత్ ఇక లేరు. ఈ రోజు ఉదయం ఆయన మృతి చెందారు. మిస్ యూ. థాంక్యూ నాన్న. లవ్ యూ. మీ కుమారుడు వినోద్. అంటూ కాంబ్లి తన తండ్రి పట్ల ఉన్న ప్రేమను చాటాడు. అంతేకాదు గణపత్‌కు సంబంధించిన కొన్ని ఫొటోలను ఈ సందర్భంగా కాంబ్లి అభిమానులతో పంచుకున్నాడు. కాంబ్లి తండ్రి మరణవార్త తెలుసుకున్న పలువురు అభిమానులు నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. 1991 అక్టోబరులో అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టిన వినోద్ కాంబ్లి 17 టెస్టులు, 104 వన్డేలు ఆడాడు.

కోట్లు 'కొట్టేసిన' కుర్రాళ్లు

ఐపీఎల్ రూపంలో కలిసొచ్చిన అదృష్టం



న్యూఢిల్లీ : ప్రతి ఆటగాడు ఐపీఎల్‌లో ఆడాలని తహతహలాడుతుంటాడు. ఒక్కసారి వేలంలో అమ్ముడైతే చాలు కోట్లలో జాక్‌పాట్ కొట్టేయొచ్చు మరి. అప్పటికప్పుడే కోటీశ్వరులు కావొచ్చు. ప్రపంచస్థాయి గుర్తింపు సైతం వస్తుంది. అందుకే ప్రతీ క్రికెటర్ ఐపీఎల్‌కే ప్రాధాన్యతనిస్తుంటాడు. ఇదిలా ఉండగా సరిగ్గా అండర్-19 ప్రపంచకప్ సాగుతున్న తరుణంలో ఐపీఎల్ వేలం మొదలైంది. దీంతో కొందరు ఆటగాళ్లు ఈ సీజన్‌లో తమ ధర ఎంతో అని ఆలోచనలోపడ్డారు. ఇంకొందరేమో అసలు ఐపీఎల్‌కు ఎంపికైతే చాలు అనుకున్నారు. ఈ క్రమంలో ధాటిగా ఆడుతూ తమ ప్రతిభతో ఫ్రాంఛైజీలను ఆకట్టుకున్నారు. వేలంలో ఒక్కసారిగా కోటీశ్వరులుగా మారిపోయారు. అలా కోటీశ్వరులుగా మారిన ఆ ఐదుగురు ఆటగాళ్లు ఎవరో ఇప్పుడు చూద్దాం.

1. ముజీబ్ జాద్రాన్ : అఫ్గానిస్థాన్ నుంచి రషీద్ ఖాన్ లాగే మరో యువ స్పిన్నర్ ఈసారి ఐపీఎల్‌లో చోటు దక్కించుకున్నాడు. అతనే 16ఏళ్ల ముజీబ్ జాద్రాన్. తన బౌలింగ్ మాయతో ఒక్కసారిగా సాధారణ ధర రూ.50లక్షల నుంచి కనీస ధర రూ.2కోట్లకు చేరుకున్నాడు. ఈ క్రమంలో పంజాబ్, దిల్లీ ఫ్రాంఛైజీ జాద్రాన్‌ను కొనుగోలు చేసేందుకు పోటీపడ్డాయి. చివరికి రూ.4 కోట్లతో పంజాబ్ ఎగరేసుకుపోయింది. అఫ్గానిస్థాన్ నుంచి ఎంపికైన మూడో ఆటగాడు జాద్రాన్. ఐసీసీ అండర్-19 వరల్డ్ కప్‌లో అఫ్గానిస్థాన్ తరఫున బరిలోకి దిగిన జట్టులో జాద్రాన్ కూడా సభ్యుడే. 2001, మార్చి 28న జన్మించిన జాద్రాన్ అండర్-19 ఆసియా కప్‌లో పాక్‌పై గెలుపులో కీలకపాత్ర వహించాడు. కౌలాలంపూర్ వేదికగా జరిగిన ఈ టోర్నీలో ఏకంగా 20వికెట్లు తీశాడు.

2. కమలేశ్ నాగర్‌కోటి : 150కి.మీ. వేగంతో రివ్వున దూసుకొచ్చే బౌలింగ్, మరోవైపు ది వాల్ రాహుల్ ద్రవిడ్ శిక్షణలో భారత అండర్-19 ప్రపంచకప్ జట్టులో కీలక ఆటగాడిగా గుర్తింపు. వెరసి కనీస ధర రూ.20 లక్షలుగా ఉన్న అతను ఏకంగా రూ.3.2కోట్లు పలికాడు. నిలకడ బౌలింగ్‌కు చిరునామాగా మారిన నాగర్‌కోటిని కోల్‌కతా సొంతం చేసుకుంది. డిసెంబర్ 28, 1999 రాజస్థాన్‌లో జన్మించిన నాగర్‌కోటి 2017లో జరిగిన విజయ్ హజారే ట్రోఫీతో వెలుగులోకి వచ్చాడు. ఇతని తండ్రి భారత్ ఆర్మీలో సుబేదార్‌గా పనిచేశారు.





3. శివమ్ మావి : న్యూజిలాండ్‌లో జరుగుతున్న భారత్ అండర్-19 జట్టులో పదునైన బౌలింగ్‌తో బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బంది పెడుతున్న మావి కోసం నైట్‌రైడర్స్ రూ.3.2కోట్లు వెచ్చించింది. మావి అటు బ్యాట్‌తోనూ.. ఇటు బౌలింగ్‌లోనూ రాణించగల సత్తా ఉన్న ఆటగాడు. నవంబర్ 26, 1998 ఉత్తర్రప్రదేశ్‌లో జన్మించిన మావి అండర్-19 ప్రపంచకప్ టోర్నీలో భాగంగా ఆస్ట్రేలియాపై 150కిమీ వేగంతో బంతులు విసిరి అందర్నీ ఆశ్చర్యానికి గురి చేశాడు.

4. శుభ్‌మన్ గిల్: భారత్ అండర్-19 జట్టుకు వైస్‌కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన గిల్ ఓపెనర్‌గా రాణిస్తూ జట్టుకు కీలక బ్యాట్స్‌మెన్‌గా పరుగులు సాధిస్తున్నాడు. ఈ సీజన్‌లో గిల్‌ను కోల్‌కతా రూ.1.8 కోట్లతో దక్కించుకంది. సెప్టెంబర్ 8, 1999 పంజాబ్‌లో జన్మించిన గిల్ జూనియర్ స్థాయిలో విశేషంగా రాణిస్తున్నాడు.

5. పృథ్వీ షా : న్యూజిలాండ్‌లో జరుగుతున్న భారత్ అండర్-19 జట్టు కెప్టెన్‌గా పృథ్వీ షా కీలక బ్యాట్స్‌మెన్‌గా రాణిస్తున్నాడు. నవంబర్ 9, 1999 మహారాష్ట్రలో జన్మించిన షా ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో అద్భుతంగా రాణించాడు. షాను దిల్లీ డేర్‌డెవిల్స్ రూ.1.2కోట్లతో దక్కించుకుంది.

రాయుడిపై రెండు మ్యాచ్‌ల నిషేధం



ముంబయి : హైదరాబాద్ క్రికెటర్ అంబటి రాయుడుపై బీసీసీఐ రెండు మ్యాచ్‌ల నిషేధాన్ని విధించింది. దీంతో అతడు త్వరలో ప్రారంభంకానున్న విజయ్ హజారే ట్రోఫీలో మొదటి రెండు మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. ఈ టోర్నీలో రాయుడు హైదరాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. అసలేం జరిగిందంటే.. ఈ నెల 11న సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 క్రికెట్ టోర్నీలో భాగంగా విశాఖలో హైదరాబాద్-కర్ణాటక మధ్య మ్యాచ్ నిర్వహించారు. కర్ణాటక ఇన్నింగ్స్ రెండో ఓవర్లో హైదరాబాద్ ఫీల్డర్ మెహదీ హసన్ బౌండరీ దగ్గర బంతిని ఆపినప్పుడు అతని కాలు బౌండరీ లైన్‌ను తాకినట్లు రీప్లేలో తేలింది. ఆ సమయంలో అంపైర్లు రీప్లే కోరలేదు. దీంతో బ్యాట్స్‌మెన్ తీసిన 2 పరుగుల్ని మాత్రమే పరిగణనలోకి తీసుకున్నారు. 204 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్ 203తో స్కోరును సమం చేసింది. అప్పుడు మాత్రం అంపైర్లు మ్యాచ్ అయిపోయిందని, హైదరాబాద్ ఓడి పోయిందని ప్రకటించారు. దీంతో హైదరాబాద్ ఆటగాళ్లు మైదానంలో తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కారణంగా ఆంధ్ర-కేరళ మధ్య మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. ఆ మ్యాచ్‌ను 13 ఓవర్లకే కుదించారు. దీనిపై విచారణ జరిపిన బీసీసీఐ తాజాగా హైదరాబాద్ సారథి అంబటి రాయుడు నిబంధనలు ఉల్లంఘించినట్లు తేల్చి రెండు మ్యాచ్‌ల నిషేధాన్ని విధిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఫిబ్రవరి 5నుంచి ప్రారంభంకానున్న విజయ్ హజారే ట్రోఫీలో మొదటి రెండు మ్యాచ్‌లకు దూరం కానున్నాడు.

అజ్మన్ ఆల్ స్టార్స్ లీగ్‌పై ఐసీసీ విచారణ

International Cricket Council

దుబాయ్ : ఇటీవల యూఏఈలో ముగిసిన అజ్మ న్ ఆల్ స్టార్స్ లీగ్‌పై ఐసీసీ ఇన్వెస్టిగేషన్ మొద లు పెట్టింది. ఎందుకనే కదా మీ సందేహం. ఈ కింది వీడియోను చూస్తే మీకే అర్థమౌతోంది. గెలవాలన్న తపనతో ఆడని బ్యాట్స్‌మన్లు, నమ్మశక్యం కాని రనౌట్లే ఇందుకు ప్రధాన కారణం. టీ20 మ్యాచ్‌లో ఎనిమిది మంది రనౌట్ అయ్యారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ నెల 23 నుంచి 25 మధ్య యూఏఈలో అజ్మన్ ఓవల్ మైదానంలో అజ్మన్ ఆల్ స్టార్స్ టీ20 లీగ్ నిర్వహించారు. లీగ్‌లో భాగం గా దుబాయ్ స్టార్స్-షార్జా వారియర్స్ మధ్య మ్యాచ్‌కు సంబంధించిన ఓ వీడియో నెట్టింట్లో హల్‌చల్ చేస్తోంది. అంతేకాదు అందర్నీ ఒకింత ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఈ లీగ్ నిర్వహణకు ఐసీసీ, యూఏఈ క్రికెట్ బోర్డుకు ఏమాత్రం సంబంధం లేదు. కానీ, దుబాయ్-షార్జా మధ్య మ్యాచ్‌కు సంబంధించిన వీడియోపై నెట్టింట్లో పెద్ద చర్చే జరుగుతోంది. దీంతో ఐసీసీ స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. లీగ్ నిర్వహకులతో పాటు ఆటగాళ్లనూ ప్రశ్నించనుంది. సాధారణంగా ఓ మ్యాచ్‌లో బ్యాట్స్‌మెన్ వికెట్ కాపాడుకునేందుకు విశ్వప్రయత్నం చేస్తుంటాడు. కానీ, ఈ మ్యాచులో ఆటగాళ్లు కావాలనే రనౌట్ అయినట్లు కనిపిస్తోంది. తొలుత బ్యాటింగ్ చేసిన దుబాయ్ స్టార్స్ 136 పరుగులు చేసింది. 137 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన వారియర్స్ 46కే కుప్పకూలింది. వారియర్స్ ఆటగాళ్ల ప్రదర్శనపై గత కొద్ది రోజులుగా సామాజిక మాధ్యమాల్లో చర్చ జరుగుతోంది. దీనిపై ఆరా తీసిన ఐసీసీ తాజాగా యూఏఈలో నిర్వహించిన అజ్మన్ ఆల్ స్టార్స్ లీగ్‌పై ఐసీసీ అవినీతి నిరోధక యూనిట్ ఇన్వెస్టిగేషన్ చేయనుంది. అని ఐసీసీ ప్రతినిధి అలెక్స్ మార్షల్ వెల్లడించారు.

పాకిస్తాన్‌కు ఓ ద్రవిడ్ కావాల్సిందే.!

పాక్ మాజీ క్రికెటర్ రమీజ్‌రాజా ప్రశంసలు



కరాచీ : టీమిండియా క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్ కోచింగ్‌లో యువ భారత్ తమ జోరు కొనసాగిస్తుండటంతో ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. భారత క్రికెటర్లు, మాజీ దిగ్గజాలతో పాటు పాకిస్తాన్ క్రికెటర్లు సైతం ద్రవిడ్ నైపుణ్యాన్ని, ఆటపట్ల అతడి అంకితభావాన్ని కొనియాడుతున్నారు. ప్రస్తుతం జరుగుతున్న అండర్-19 క్రికెట్ ప్రపంచ కప్‌లో తమ ప్రతి ప్రత్యర్థి జట్టును చిత్తుచేసిన యువ టీమిండియా ఫైనల్‌కు చేరిన విషయం తెలిసిందే. పాకిస్తాన్ మాజీ క్రికెటర్ రమీజ్ రాజా సైతం యువ భారత్ విజయాలపై స్పందిస్తూ ద్రవిడ్ లాంటి వ్యక్తి వారి దేశానికి కావాలని అభిప్రాయపడ్డారు. పాకిస్తాన్ మాజీ క్రికెటర్ రమీజ్ రాజా. అండర్ 19 క్రికెట్ జట్టు రాహల్ ద్రవిడ్ అద్భుతమైన కోచింగ్ ఇస్తున్నారు. పాకిస్తాన్‌కు ద్రవిడ్ లాంటి వ్యక్తే కావాలి. అతడి కోచింగ్‌లో శుబ్‌మాన్ గిల్, మరికొందరు యువ సంచలనాలు తయారయ్యారు. ఒత్తిడిని ఎదుర్కొని ఎలా ఆడాలో జట్టును బాగా సిద్ధం చేశాడు ద్రవిడ్. భారత యువ క్రికెటర్లు ద్రవిడ్ నుంచి ఎంతో నేర్చుకుంటున్నారు. ఆటతో పాటు అంకితభావాన్ని, నిబద్ధతను కూడా వారు అలవాటు చేసుకుని వరుస విజయాలతో దూసుకెళ్తున్నారు. సెమిస్‌లో పాక్ బ్యాటింగ్ చాలా దారుణంగా ఉంది. ద్రవిడ్ కోచింగ్ ఇచ్చిన జట్టు చేతిలో యువ పాక్ జట్టు 203 పరుగుల తేడాతో దారుణ ఓటమి చవిచూసిందంటేనే ఆ కోచ్ ఆటగాళ్లలో ఎంత ఉత్సాహాన్ని నింపుతారో అర్థమవుతోంది. అందుకే పాకిస్తాన్‌కు ఓ ద్రవిడ్ అవసరం ఎంతైనా ఉందని మాజీ క్రికెటర్ రమీజ్ రాజా పేర్కొన్నారు.

'కుర్రాళ్ల'కు బీసీసీఐ నజరానా

న్యూఢిల్లీ : ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ సెమీఫైనల్లో చిరకాల ప్రత్యర్థి పాక్‌ను చిత్తు చేసి ఫైనల్‌కు చేరుకుని యావత్తు దేశాన్ని తన వైపు తిప్పుకుంది పృథ్వీ షా నేతృత్వంలోని భారత జట్టు. టోర్నీలో భాగంగా మంగళవారం జరిగిన సెమీఫైనల్-2లో పాక్‌పై భారత్ 203 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్లో ఆస్ట్రేలియాతో అమీతుమీకి సిద్ధమైంది. ఈ నేపథ్యంలో ప్రపంచకప్ ఫైనల్‌కు చేరిన భారత జట్టుకు బీసీసీఐ భారీ నజరానా ప్రకటించింది. పాక్‌తో మ్యాచ్ అనంతరం బీసీసీఐ ప్రతినిధులు మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మక ఐసీసీ అండర్-19 ప్రపంచకప్ టోర్నీలో ఫైనల్ చేరిన భారత జట్టుకు శుభాకాంక్షలు. అలాగే కోచ్ రాహుల్ ద్రవిడ్‌కు కూడా. ద్రవిడ్ నేతృత్వంలోని యువ ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన చేస్తున్నారు. భవిష్యత్తులో వీరు మరింత మంచి ప్రదర్శన చేయాలని కోరుకుంటున్నాము. ఫైనల్ చేరిన జట్టుకు నగదు ప్రోత్సాహం అందజేస్తాం. అంతేకాదు వారు భారత్ చేరుకున్న అనంతరం ప్రత్యేక సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. ఐతే, బీసీసీఐ ఆటగాళ్లకు ఎంత నజరానా ప్రకటించిందన్నది తెలియరాలేదు. ప్రపంచంలోనే ధనిక బోర్డైన బీసీసీఐ యువజట్టుకు భారీగానే ముట్టచెబుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఫిబ్రవరి 3న భారత్-ఆస్ట్రేలియా మధ్య ఫైనల్ జరగనుంది.



ప్రముఖుల ప్రశంసల వెల్లువ

అండర్-19 ప్రంపచకప్ సెమీఫైనల్‌లో అదరగొట్టిన యువభారత్ చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌ను 203 పరుగులతో చిత్తుచేసింది. ఈ టోర్నీలో అప్రతిహత విజయాలతో దూసుకెళ్తున్న భారత జట్టును సోషల్‌మీడియా వేదికగా పలువురు ప్రముఖులు ప్రశంసించారు. అద్భుతం చేశారంటూ పొగడ్తలతో ముంచెత్తారు. శనివారం ఆస్ట్రేలియాతో జరగబోయే తుదిపోరుకు గుడ్‌లక్ చెప్పారు.

- ★ అన్ని విభాగాల్లో ఆధిపత్యాన్ని చూపించి నాణ్యమైన ప్రదర్శన ఇచ్చారు. అద్భుతమైన మ్యాచ్. ఫైనల్‌కు ఆల్ ది బెస్ట్ – సచిన్ టెండూల్కర్
- ★ పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో మన అబ్బాయిలు గొప్ప విజయం సాధించారు. బెస్ట్ విషెస్ ఫర్ ఫైనల్స్ – వీరేంద్ర సెహ్వాగ్
- ★ అండర్ –19 అబ్బాయిలు ఎంత మంచి ప్రదర్శన ఇచ్చారు. పాకిస్థాన్‌కు ఒక్క ఛాన్స్ కూడా ఇవ్వకుండా తమ ఫీల్డింగ్‌లో అందరినీ ఆకట్టుకున్నారు. ఫైనల్‌కు గుడ్‌లక్ – వీవీఎస్ లక్ష్మణ్
- ★ శుభ్‌మన్ గిల్‌ది గొప్ప సెంచరీ. భారత క్రికెట్ భవిష్యత్ భద్రంగా ఉంది– మహ్మద్ కైఫ్
- ★ టోర్నమెంట్ మొత్తంలో సూపర్ ప్రదర్శన ఇది. కంగ్రాట్స్ టీమిండియా. అరుదైన మైలురాయికి అడుగు దూరంలో నిలిచారు. ప్రపంచకప్ ఫైనల్‌లో ఆడే అవకాశం ప్రతిరోజు రాదు. ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి – సురేశ్ రైనా
- ★ నిజమైన ఛాంపియన్లలా ఆడారు. కంగ్రాట్స్ అండర్ –19 టీమిండియా. ఫైనల్‌ను కూడా గెలిచేయండి – యూసఫ్ పఠాన్
- ★ పాకిస్థాన్‌ను ఎలా ఎదుర్కొంటే భారతీయులు ఇష్టపడుతారో ఈ సెమీఫైనల్ మ్యాచ్‌లో అండర్ –19 కోచ్ రాహుల్ ద్రవిడ్ చూపించారు – ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్
- ★ అదరగొట్టారు. టీం అంతా మంచి ఎఫర్ట్ పెట్టింది. ఇక ప్రపంచకప్‌కు అడుగు దూరం మాత్రమే – బీసీసీఐ







జనసంద్రంగా మారిన మేడారం జాతరలో భాగంగా బుధవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, తదితరులు సమ్మక్క, సారలమ్మలను దర్శించుకున్న దృశ్యాలు

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044